ఆంధ్ర సచిత్ర వారపత్రిక


26-1-79
75 పైసలు



(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]


శ్రీ సారథీ స్టూడియోస్
ఇద్దరూ అసాధ్యులే
నిర్మాతలు
జి.డి. ప్రసాదరావు, పి. శశిభూషణ్
దర్శకత్వం కె.యస్.ఆర్.దాస్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 26-1-'79
కాళయుక్తినామ సం. పుష్య బ. త్రయోదశి
సంపుటము 72 : సంచిక 20
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


*

పోస్టలో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక


కళ్ళకు కాటుక రేఖ, ముఖాన మెరిసే కుంకుమ బొట్టు, సిగలో ముద్దబంతి పూలు,
ఒళ్ళంతా వయ్యారి విమల్ పరికిణి, ఓణి.
విమల్ వారి ప్రత్యేక కానుక
పరికిణి
కో ఆర్డినేట్స్
ప్రతి పరికిణీ కో-ఆర్డినేట్
తోనూ పరికిణి, జాకెట్, ఓణి
ఈ మూడూ ఒకే పేకెట్‌లో
లభిస్తాయి—మీకు నచ్చే
తీరులో. అవీ 20
ఉర్రూతలూపే డిజైన్లలో,
రంగుల్లో.
VIMAL
A RELIANCE PRODUCT
పరికిణి
కో ఆర్డినేట్స్
కంటికి ఇంపు, ఒంటికి సొంపు

* లోకం పోకడ — జోమెక్ *





కథలు

12—1—78 పత్రిక ముఖచిత్రం జయా—చంద్రల ముఖచిత్రం మనోహరంగా ఉంది.

ఈ వారం కథల్లో "పాపం మూర్తి" "బ్యాడ్‌లక్" ఒకేలా ఉన్నాయి.

"వారణాసి విద్యాలయాలు" ఫోటోలు మరియు వ్యాఖ్యానం బాగున్నాయి.

డబ్బీరు ఉదయకుమార్, అశోక్‌కిశోర్, శ్రీను, మహేష్, కె. ప్రమీలా, డి. భవాని, కుద్వారోడ్— [ఒరిస్సా.]

* * *

మా అభిమాన నటి వాణిశ్రీగారి ముఖచిత్రంతో వెలువడిన 5—1—79 తేది సంచిక చాలా ముచ్చటగా ఉన్నది. కథలలో "ఆ ఇద్దరి కథ" "సంఘర్షణ" చక్కగా ఉన్నాయి. ఇంత మంచికథలు ప్రచురిస్తున్న మీకు మా కృతజ్ఞతలు.

కె. రవికాంత్ [వేపంగి]

అభినందనము


ప్రముఖ నటుడు, నా అత్యంత అభిమాన నటుడు అయిన శ్రీ శోభన్‌బాబుగారి జన్మదిన సందర్భంగా అతని సినిమాలతో కథ రాశాను. అసలుగా ఒక పూరిలో "భార్యాభర్తలు" కలరు. వారి "కలిసిన మనసులు" "ప్రేమబంధం"గా "బాబు" పుట్టెను. వాడిని "రాజా"లా ఆ "తల్లిదండ్రులు" పెంచుకొను చుండిరి. వాడు చిన్నతనములో "గడుసుపిల్లోడు" అయ్యి "మైనరుబాబు"గా పెరిగి "డాక్టరుబాబు" అయినాడు. ఆ పూరి వారందరూ అతడు మంచి "గుణవంతుడు" అనుకొనె, తన ఇంటి "ఆడపడుచు" అయిన "చెల్లెలి కాపురము" కోసం తన "జీవితం" ధారపోసినాడు "ఇద్దరు ప్రియురాళ్లు"తో [illegible]. తన "చిన్ననాటి స్నేహితులు" చెప్పిన "పుట్టినిల్లుమెట్టినిల్లు" అయిన "గంగ—మంగ" అను కావలి "పుణ్యవతి" అయిన "అమ్మమాట" కోసం "తాసిల్దారుగారి అమ్మాయి" "శారద" ను "దేవుడు చేసిన పెళ్లి"గా తలంచి "మల్లెపూవు"ల తోరణాలతో "కళ్యాణ మంటపము" నందు "మొగుడు పెళ్ళాలు"గా ఆ "సోగ్గాడు" తన "జీవనజ్యోతి" గా చేసుకొని, తన "మనుషులు మారాలి" నిరూపించి, "మంచి మనిషి" అనిపించుకున్న "ఈ తరం మనిషి" కథ.

కె. సుందర్ కుమార్ [ఉండి]

ధర్మపథం

ఈవారం ధర్మపథం "మూడు రకాల వ్యక్తులు" చాలా బాగుంది. వారం వారం ఆణిముత్యాల్లాంటి సత్యాలను మా ముందుంచుతున్న "బాలుడు" గారికి మా ధన్యవాదములు.

టి. నాగరాజు, [జమ్మలమడుగు.]



కనకాభిషేకాలు

ఓగేటి ఇందిరాదేవి

"అమ్మగారూ! తెల్లారి పోనాది. లెగండమ్మా." అంటూ తలుపు కొట్టింది తాయమ్మ.

బద్ధకంగా లేచి, కళ్ళు నులుము కుంటూనే వెళ్ళి తలుపు తీసింది విజయ. అలవాటుగా మంగళసూత్రాలు బయటికి తీసి పదిలంగా కళ్ళకద్దుకొని పమిట లోపల వేసికొని తర్వాత తాయమ్మ మొహం చూసి ఆ తర్వాత గోడకి తగిలించి ఉన్న దేవుడి కాలెండరుకి దణ్ణం పెట్టుకుని నిత్యకృత్యాల్లోకి జొరబడింది.

అమ్మగారు శతమానాలు కళ్ళకద్దుకున్న కాసేపూ రోజూలాగే మంత్రముగ్ధురాలికి మల్లే చూసింది.

"ఆహా ఎంత బావుంటై ఆ శతమానాలు. రూపాయి కాసంత వెడల్పు నుంటై ఒక్కొక్కటి. చుట్టూ సన్నటి చుక్కల్లాంటి చెక్కడం. మధ్యన వి[illegible]లాయి. అమ్మగారి తెల్లని ఒంటిమీద అయ్యి ఇంకా మెరిసి పోతయ్యి". అనుకుంటూ మురిసి పోతుంటుంది తాయమ్మ.

"రోజంతా ఉత్సాహంగా గిరిక్కాయిలా పనిచేస్తావు కదా— పొద్దున్నే వస్తూనే అలా కలలు కంటున్నట్టు నిలబడి పోతావేం? ఇవాళ శ్రావణ శుక్రవారం కూడాను. తొందరగా వీధి వాకిలి పని చేసుకుని రా— నీకు కాఫీ పోసి నేను మడ కట్టుకోవాలి. చూడూ: ఇవాళ్టికి మాయికు కాస్త అసింటా వుండు. ఎట్లాగో ఈ వరలక్ష్మి పూజ అయిందనిపించానంటే... ఇహ ఆ తర్వాత ఫరవాలేదు"— అని ఓ దండకం చదివింది విజయ.

"అలాగేనమ్మా:" అంటూ వాకిలి ఊడవడం మొదలు పెట్టింది. శతమానాలే మనసులో మెదులు తున్నై. ఇంతలో పక్కింటి వనజాక్షి గోడవతలనించి ఇవతలికి మొహం పెట్టి "ఏమండోయ్ విజయలక్ష్మి గారూ! మా అమ్మాయిని పంపిస్తాను మీ దొడ్లో పూసిన మందారాలు రెండు ఇస్తారూ?" అని కేకేసింది.

"ఆఁ అలాగే— అమ్మాయిచేత మీదొడ్లో పూసిన చామంతులు నాలుగు పంపెడు రూ!" అని సగాధంగా ఇంకో కేకేసింది విజయ.

"అలాగే— కానీ ఇవాళ ఏం కొత్త నగ పెట్టి పూజ చేసుకుంటున్నారు అమ్మ వారికి?" అని అడిగింది వనజాక్షి.

"చిన్న రవ్వపేసి ముక్కుపుడక చేయించు కున్నానండీ— చిన్నప్పట్నుంచా ముచ్చటే ఇప్పటికి తీరిందనుకున్నారు? లోపల కాఫీ మరిగి పోతున్నట్టుంది. ఇవాళ అసలే ఆలస్యంగా లేచాను. మీ పాపని పంపండి." అంటూ హడావిడిగా వెళ్ళిపోయింది విజయ.

కాసేపటికి తన ఇత్తడి గ్లాసులో అమ్మ గారు పోసిన కాఫీతాగుతూ "అమ్మా నేనొక మాట అడగనా?" అంది తాయమ్మ.

"ఏమిటే తొందరగా అడుగు. ఇవాళ పొద్దున్నే ఆ వనజాక్షితో బాతాఖానీ ఒకటి అది చాలక నువ్వూ. ఊఁ కానీ..."

"ఇయ్యాల అంతా కొత్త సొమ్ములు చేయించుకుంటారేంటమ్మా 'ఔనే— ఏ కులా మైనాసరే— కలిగినంతలో కొత్త వస్తువు బంగారంది చేయించుకుని అమ్మవారికి పెట్టి

కనకాభిషేకాలు

పూజ చేసుకుని ఆ తర్వాత మనం పెట్టు కుంటే లక్ష్మి ప్రదంట. సకలసౌభాగ్యాలూ కలుగుతాయంట. ఆ సంవత్సరం అంతా ఇంట్లో కనకాభిషేకాలే.'' అనేవారు మా అత్తగారు. సరేకాని లీలమ్మ లేచిందేమో చూసి దానికి కాస్త తలంటి పొయ్యి కొత్త బట్టలు సిద్ధంగా పెట్టుకోమను పూజ వేళకి ఆలస్యం కాకుండాను. ఇహ నన్ను పలకరించకు మడి కట్టుకుంటున్నా.'' అంటూ స్నానానికి వెళ్ళింది విజయ.

లీలకు తలంటుతూ ''అమ్మాయిగోరూ! ''కనకాభిషేకాలంటే ఏంది?''అని అడిగింది తాయమ్మ.

''ఏమిటో పెద్ద పెద్ద మాటలు నేర్చు కుంటున్నావే తాయమ్మా, ప్రయోజన పాఠ శాలలో చేరావా ఏమిటి? రోజూ ఇలాగే నా దగ్గర కొత్త మాటలు నేర్చుకో కనకాబి షేకాలు కాదు ముందు కనకాభిషేకాలు అను'' అంటూ భర్త ఫైలు చదువుతున్న లీల గురువు గారై పోయింది అమాంతం.

''దాని అర్థం ఏంటమ్మా?''

''అర్థం కాదు అర్థం.''

''పోనీ ఏదోటి సెప్పండమ్మా''

''బంగారు వర్షమనుకుంటాను'' అంది డాబుగా లీల. ''బంగారు వొర్షమే'' గుండెమీద చెయ్యేసుకుంది తాయమ్మ

''ఇదిగో సరిగా మాట్లాడు రాకపోతే నా దగ్గరకొచ్చి నేర్చుకో.'' అని కోప్పడింది లీల. ఆ తర్వాత రెండుసార్లు అవస్థపడి 'కనకభిషేకాలు' అనటం నేర్చుకుంది తాయమ్మ.

ఆ సాయంత్రం—

''రా తాయమ్మా! అమ్మవార్ని చూడు. బావుందా? ఆ గుమ్మంలో నిలబడి చూడొచ్చులే ఇంకా పేరంటాళ్ళెవరూ రాలేదుగా. ఇంట్లో అలవాటుగా వస్తోందని పండగలప్పుడు మడి కట్టుకుంటా గాని మనుషులందరం సమానమేనే'' అంటూ ప్రేమగా మాట్లాడిన అమ్మగారికీ, అలంకృతమై పూజా పీఠాన అధివసించి వున్న అమ్మవారికీ అభేదం చేసుకుని దణ్ణం పెట్టుకుంది తాయమ్మ.

ప్రిఅటి వెంకటగిరి జరీ చీర కట్టుకుని తెల్ల జాకెట్ వేసుకుంది విజయ. ముడిలో కొద్దిగా చేమంతులు, పల్చని చీరలోంచి తుళ్ళింత లాడుతూ కన్పించే మంగళ సూత్రాలూ, నల్లపూసలూ, చెవులకి తెల్ల రాళ్ళ దుద్దులతోపాటు కొత్తగా పెట్టు కున్న రవ్వ ముక్కుపుడకా— ఆఫీసరు భార్య నన్న కించిత్తు అహంభావమూ— మిడిసి పడుతోంది విజయ.

''అమ్మాయ్ లీలా! అమ్మవారికి దీపం వెలిగించానుగానీ ఒక పాట పాడవే—'' అంది విజయ.

'శ్రీ వరలక్ష్మీ నమస్తుభ్యం' అన్నపాట పాడింది లీల. అంతసేపూ అమ్మవార్ని చూస్తూనే ఉంది తాయమ్మ. ఆమెముందు దీపారాధన— అగరొత్తుల ఘుమ ఘుమ— రకరకాల పూల వాసనలు. మెరిసే వెండి కలశంలో కొబ్బరికాయ పెట్టి, నున్ని పిండితో ముక్కులు, చెవులు అతికించి వాటికి సొమ్ములు పెట్టి, కళ్ళూ, నోరూ దిద్ది సవరం పెట్టి జడేసి, జడ గంటలు పెట్టి, నీలంరంగు దానికి ఎర్ర అంచు పట్టు పరికిణీ కట్టి బాలాకుమారిలాగా తయారు చేసింది అమ్మవార్ని విజయ—లీలసాయంతో—

రెండు చేతులూ జోడించింది తాయమ్మ. ''అమ్మా వరలచ్చుమ్మ తల్లీ! నా ఒక్క కోరికా తీర్చమ్మా! నా కింకే బోగాలొద్దు తల్లీ ఈ ఒక్క కోరికా...''

''కళ్ళు తెరిచి చెయ్యిపెట్టు తాయమ్మా! వాయినం ఇస్తాను. ఇంటి దగ్గర నీ పిల్లా డేడుస్తున్నాడో ఏమో— వెళ్ళు పాపం—'' అంటూ పాకెట్ తెచ్చింది విజయ.

దోసిలి పట్టి అందుకుని ''అమ్మగోరూ! మరి— ఈ నాలుగు రూపాయలూ తమదగ్గర దాచ్చారండి'' అంటూ నలిగిన నాలుగు ఒక్క రూపాయి నోట్లు ఆమె చేతిలో పెట్టింది తాయమ్మ.

''దానికేం భాగ్యం— నువ్వు దాచుకోవాలే గాని.'' అంటూ ఆ నోట్లు పట్టుకెళ్ళి మిరియాల డబ్బాలో వేసి వంటింట్లో పై అరలో పెట్టింది విజయ. ఎక్కువ సార్లు ఆ డబ్బా తియ్యక్కరలేదు కదా అని ఆమె అభిప్రాయం.

వీలున్నప్పుడల్లా అందరిళ్ళలో కూడా ఎక్కువపని చెయ్యడం మొదలు పెట్టింది తాయమ్మ ఓ.టీలాగా — జీతం కాక పైన ఎంత వచ్చినాసరే పావలాగాని, పది పైసలు గాని విజయకిచ్చి వేసేది.


''నీ డబ్బులతో నా మిరియాల డబ్బా నిండిపోతోంది తాయమ్మా'' అని నవ్వుతూ చిల్లరంతటినీ నోట్లుగా మార్చి వడేస్తుండేది విజయ.

* * *

''అమ్మగోరూ!'' అంటూ జ్వరం పిల్లాణ్ని భుజానేసుకుని వచ్చింది తాయమ్మ.

''ఏమే ఏమైంది? పిల్లాడట్లా అయి పోయినాడేమిటే మరీను. ఓసి మొండిదానా! మొన్ననే చెప్పానుకదే డాక్టరుకి చూపించమని —ఇంత అశ్రద్ధ చేస్తే వాడు దక్కుతాడా'' అని కోప్పడింది విజయ.

''డబ్బులేవమ్మగారూ!'' దీనంగా అంది తాయమ్మ. ఆమె కళ్ళంట నీళ్ళు.



"ఏమిటీ డబ్బులేవీ? నాదగ్గర దాచుకున్న డబ్బు...ఓసే నీకు పిల్లాడికంటె డబ్బే ఎక్కువా? అసలేం చేద్దామని ఆ డబ్బుతో?"

"అమ్మగారూ! అయ్యన్నీ తర్వాత ... ముందు జీతంలోంచి అయిదు రూపాయలు అప్పియ్యండమ్మా" అంది.

"ఏమిటే నీ గోల" అంటూ జాలి పడుతూ అయిదురూపాయలు తెచ్చిచ్చింది విజయ.

ఆ తర్వాత ఇంకో అయిదు కూడా అయిపోయేనేగాని పిల్లాడి జ్వరం తగ్గలేదు.

ఆ నెల ఏభైమిది రూపాయల జీతం వచ్చింది- సగం ఏస్తే అయింది. జీతంలో పది రూపాయలు తగ్గినై మరి-

"ఏమిటో నీ పిచ్చి- సుబ్బరంగా ఆ డబ్బుండగా... సరే... రాత్రి అన్నముంది తిని పని చేసుకో" అంటూ ఏదో యింత పెట్టే విజయమ్మగోరు సాక్షాత్తూ దేవతే తాయమ్మకి.

ఏడు నెలలైనాక

"అమ్మా మొత్తం డబ్బెంతుందమ్మా" అని అడిగిం దొకరోజు.

"ఏమిటి విశేషం" అంటూ నవ్వి వంద రూపాయల పైనే వుంది. ఇంట్లో వుంటే వడ్డీ రాదని అయ్యగారు బాంకిలో వేశారు" అంది విజయ.

"అమ్మో అడ విపుళన్నా ఎత్తుకు పోతారో ఏటో. అమ్మగారి దగ్గరైతే బధ్రం గుండేది గందా" అనుకుంది తాయమ్మ. కానీ ఎత్తుకు పోయేవాళ్ళు వేరే వున్నారని దానికి తెలీలేదు.

* * *

అర్ధరాత్రి

తడిపిపస్పుడైతే ఉలిక్కిపడి మేలుకుంది తాయమ్మ. డొక్కలో చేరి నిద్రపోతున్న కొడుకుని అవతలికి జరిపి లేచి కూర్చుని "ఎవలాలు?" అని అడిగింది- "నేనేలేమే. గట్టిగా అరవమాక"- అంటూ తడికకి కట్టిన తాడు తొలగించి వచ్చేడు సింహాద్రి గుప్పుమన్న సారాకంపుతోపాటు.

"మువ్వా?"

పక్కలో పాముని చూపినట్టు బెదిరింది తాయమ్మ.

"ఏందే ఏందే ఆ బయం కట్టుకు న్నోణ్ణి మాపి వణికి పోతా వేంది? ఎప్పుడూ కొడతానా ఏం?" అంటూ ఆమె పక్క కొచ్చి కూచుని బుజం పట్టుకున్నాడు.

దూరంగా జరిగింది తాయమ్మ.

"ఏందేవ్! పిలగాడి తల్లివైనాక గూడ! పెళ్ళాలకి మొగుడొస్తే సంబరపడవేంది- పిగ్గా? సమత్తాంరమా? సరసమా?" అంటూ ఆమె దగ్గర కొచ్చేడు మళ్ళీ.

"సెయ్యి తియ్యి ముందు. పిలగాడు పుట్టాడని తెలుసన్నమాట- ఆడు నీ బిడ్డే కాదన్నావు. నానా కూతలూ కూసి ఇల్లొగ్గేసి పోనావు. నిండు సూలాల్ని ఏస్తే పోతానో అన్న కనికారం లేకపోయింది నీకు. నువ్వు నాకు మొగుడివా? నీ కొడుకా రుణుడు? ఆ మాట ఇప్పుడు గుర్తుకొచ్చిందా? నువ్వెం కన్న తండ్రివి? ఒక్కసారి కన్ను ఓక్కసారి మాద్దామనైనా అన్పించలేదే నీకు ఇన్నాళ్ళూ? సీత్!" ఆమె గొంతులో బాధ సుళ్ళు తిరిగింది.

"బొట్టిగాణ్ణి సూడనేదంటావా? సూత్తాను, సక్కంగున్నాడే అచ్చం నీలాగ" అంటూ మళ్ళీ ఆమె దగ్గరకి వచ్చాడు తూలుకుంటూ.

"ఛీ ఫీ- నా దగ్గరకి రాపెద్దు" అని గింజుకుందామె. "ఎందుకే అంతకోపం? అప్పుడు నిన్ను బాగా సూడలేను. కొట్టాను, బాదులు పెట్టాను. నిండు సూలాల్ని నిన్ను ఒగ్గేసి పోనాను కోపంలో. తప్పేనే. నువ్వు ఎప్పలాంటి దానివని తెల్సే. కాని తాగుడికి డబ్బు చాలక నా బాదల్లో సెనుండే అట్టా సేశా. ఓసే ఒకసూటినా. మువ్వు నాకు డబ్బులియ్యి. నిన్ను నెత్తిమీద పెట్టుకుని సూడకపోతే అడుగు..." అంటూ అనునయం లాలనగా. "అదట్టుంచు ఇజయమ్మగోరి దగ్గిర డబ్బులు దాసుకున్నావంట గదే- అవి పట్టుకొచ్చి- పొద్దునెల్లి- సునిద్దరం సిలకా గోరింకల్లాగుందాం. కావాలంటె నువ్వో పదిరూపాయలు తీసుకో మిగలావి నాకిచ్చి. నిన్ను రాణీలాగ బొట్టిగాణ్ణి యువరాజులాగ సూసుకుంటా" అన్నాడు సింహాద్రి.

విచిత్రంగా నవ్వింది తాయమ్మ. "డబ్బైనా మావా! డప్పుగా నీకాప్పవలసింది. సరే ఉండు" అంటూ బయటికి పరు గెట్టింది.

"ఓ లప్పలమ్మోవ్! బింకన్న తాతా! జోగులన్నా అచ్చువమ్మదివో రండర్రో - సింహాద్రి తాగొచ్చి గోలసేత్తన్నాడప్ప

1978 లో విడుదలైన తెలుగు డబ్బింగ్ చిత్రాలు

1. స్వామి అయ్యప్ప సి 14.1.78 2. సర్కస్ కిలాడీలు 1.2.78, 3. [illegible] ప్రతిజ్ఞ సి 2.3.78 4. తిరుపతి క్షేత్ర మహిమ సి 4.3.78, 5. [illegible] 17.3.78, 6. ఎత్తుకు పై ఎత్తు 7.4.78, 7. [illegible] కథానాయకుడు సి 29.4.78, 8. [illegible] బట్టిన ఇల్లాలు 12.5.78. 9. [illegible] సి 2.6.78, 10. [illegible] 14.10.78, 11. [illegible] 14.10.78, 12. ప్రేమ సామ్రాజ్యం సి 27.10.78, 13. [illegible] 24.11.78 14. [illegible] అయ్య 8.12.78.

ల్లారో" అని కేకలు పెట్టింది.

ఉనానాలమీద చుట్టుపక్కల గుడిసెల వాళ్ళు పోగైనారు. వాళ్ళల్లో అనేకమంది ఉంచి. మధ్యలరగితిలో లేని ద్రవ్యముంది.

"ఏంరా దాన్ని పెట్టినా ఎవ్వరినీ సొల్లదెంగుతో, మళ్ళీ సేరినావు సీతమ్మోరు లాంటిదిరా తాయమ్మ. నువ్వెగ్గేసినంక కూలిచేసి బతుకుతోందిరా సింహాద్రీ. నా ఇంట్లోంచి చేయిపెట్టావని ఆ బొట్టిగాణ్ణి చంపుకుంటావా ఏం. బో" అంటూ కోప్పడ్డారు అందరూ కి పెట్టనారు సంగతంతా- అప్పుడు చెరిగి ఆడవాళ్ళతో సహా అందరూ అలాగే అన్నారు.

పటపట పళ్ళు కొరికాడు సింహాద్రి. "సరే ఇప్పుడు పోతన్నా- ఇల్లలాగనే సంగంగవుతేటి? సూద్దాంపుగని ఈ సింహాద్రి ఆట తరాఖా. మంచిగా నే చెప్పిన మాటినే డబ్బు అప్పగిస్తే సరే లేదా మంచిని కాజి సింహాద్రి" అంటూ మీసాలు మెలేసి వెళ్ళిపోయాడు.

అందరూ వెళ్ళిపోయాక మెల్లిగా ఆమె దగ్గరకి వచ్చాడు నారాయణ.

అతణ్ణి చూసి "మావా!" అంటూ ఏడ్చేసింది తాయమ్మ.

"ఛ ఏంటే ఇది? నీ దైర్యం ఏమయింది? లోపలికెళ్ళు ముందు పిలగాడు ఒక్కడూ తొంగున్నాడు దడుసుకుంటాడేమో" అంటూ ఆమె కన్నీళ్ళు తుడిచాడు నారాయణ.

"మావా! సింహాద్రి పిలగాడి కన్న తండ్రి. అడికిలేని అపేక్ష పరాయోడికి

కనకాభిషేకాలు

నీకుండదంతే సాలు మావా. నా బిడ్డ నీ పేమకైనా నోచుకున్నాడు. అంతేసాలు" అంటూ ఏడ్చింది తాయమ్మ.

నవ్వాడు నారాయణ.

"నువ్వట్టి పిచ్చిదానివే తాయమ్మా. ఏ బిడ్డలు భూమిమీద వెలిసిన బిగుసుంటున్నో. అళ్ళమీద మమకారం ఎవరికుండదే— పైగా ఆడు నీ కొడుకే... నీ కొడుకు" అతని కంఠం కూడా రుద్ధమైందీసారి.

"లోపలికి రా మావా!" అని పిల్చింది తాయమ్మ.

"రానే. రాకూడదు."

"ఏందుకని?"

"జావే పరాయి ఆడదాని గుడిసెలోకి అర్ధరాత్రి రాకూడదే."

"నేను పరాయిదాన్నా మావా ?"

"కాక? ఇన్నాళ్ళుగా అడుగుతున్నా. ఊరు మనువు కొన్నకోవే. పుస్తెల్ పెట్టి సూసుకుంటానని— . ఇనవు. ఒక్కదానివే బొట్టిత్తోట్టుకు గుడిసెలో తొంగుంటావు. మంచొచ్చినా శబ్బరొచ్చినా మనిషికి మణిసికి తోడుండాలే. అయ్యాల మేమందరం సుట్టుపక్క ఉన్నాం గనక సరిపోయింది. నువ్వొక్కదివి ఎన్ను కాపాడగలవా అంటావేమో. నీకోసం ఏదన్న సెయ్యాలనిపిస్తుందే తాయమ్మా! నా పేను లేనా ఇస్తావే నీ కోసం— పెళ్ళి కొన్నకొంవే నిన్నా బొట్టిత్తి రాణీ యువరాజులా సూడలేనుగాని మణుసులకుమల్లే సూ గలనే. నా రెక్కల కట్టం, నా రిచ్చాపీ రాబడీ అంతా తెచ్చి నీ దోసిట్లో పోత్తా. నీ ఇట్టం ఇంక" ఆవేదనగా అళిగా తాయమ్మ చేతులు పట్టుకున్నాడు నారాయణ.

ఆనర్మ తాయమ్మకి ఆమితానంద సంధాయి అయింది. కడుపున పుట్టిన బిడ్డకంటె, తనంటే ప్రాణం పెట్టే బిడ్డ కంటే ఆడదానికి ఈ ప్రపంచంలో కావల్సిందేముంది మరి.

సిగ్గుపడుతూ "ఇంక నాలుగు నెలలు ఆగు మావా ! సాలు" అంది.

"ఏటే ఏటంటున్నావే నువ్వు మళ్ళీ సెప్పు" ఆమె భుజాలు పట్టుకుని ఊపాడతను.

"నా మగణ్ణి సూసినంక సెపంచకమే సిక్కపోయింది మావా నాకు. మగోళ్ళంతా దరిద్రపోళ్ళే అనుకునేదాన్ని. తర్వాత నువ్వు కన్పించావు. మగాళ్ళల్లో నీలాంటోలు కూడా ఉంటారా అని అచ్చెర్య మేసింది నాకు. మొదటిసారి నువ్వు మనువాడదామా అని అడిగినప్పటినుంచీ...

ఆగిపోయిందామె. సిగ్గుతో నోరు పెగల్లేదు.

"అం అడిగినప్పట్నుంచీ సెప్పవే తాయమ్మా" అతని గొంతులో ఉత్సాహం పరవళ్ళు తొక్కుతోంది.

"డబ్బు కూడ బెడతావున్నా."

"డబ్బా డబ్బెందుకే."

"పెళ్ళికోసం."

"పిచ్చిమొహమా పెళ్ళిదేనున్నా గొప్పోళ్ళ పెళ్ళా ? మనకెంత కావాలి ? ఏ యాభై రూపాయిలైతే ఎక్కువ. దేవుడి గుడికెళ్ళి ఇద్దరం దణ్ణం పెట్టుకోవడం నీ మొహాన నేను కుంకుమ పెట్టడం మెళ్ళో పసుపు కొమ్ము కట్టడం, చెరో జత కొత్త బట్టలు కొనుక్కుంటే సరిపోద్ది."

"సిన్నప్పట్నుంచి గొప్పోళ్ళ పెళ్ళిళ్ళు సూసినా. మావా అళ్ళలా నాకు బంగారు శెతమానాలు కట్టించుకోవాలని వుండేది—సిమ్మాద్రి కూడా పసుపుకొమ్మే కట్టాడు. నాకు శెతమానాలంటే ఎంతిట్టమో మావా బంగారమంటి మణిసివి. నీ పేదనైనా మెళ్ళో బంగారు పుస్తెలు కట్టించుకోని మావా. ... సెల్లని!"

"అలాగేకాని— మనువు కొస్తామన్నట్టు నాకు సెప్పనేలేదు. ఇలా ఎవల నే సిం మనువాడేసి వుంటే?" కొంటెగా అడిగాడు నారాయణ.

"ఆడవని నాకు తెల్సు?"

"తాయమ్మా."

"జాను మావా నే ఎంటే నీ కెంత ఇట్టమో నీ కంటే నాకే బాగా తెలుసు."

"నాకు సెప్పే సేమూ దాచేవోళ్ళిగాదే డబ్బు. నువ్వు దాయట మెందుకే నీమోజు నేను కాదంటానా? బంగారు శతమానాలు కావాలంటే సాలు అవి తెచ్చి నీ మెళ్ళో కట్టే బాధ్యత నాదికదే. నీకెందుకా భారం రిచ్చామీద సంపాదించిందంతా కూడబెట్టు కుండా తగలెట్టాగిదే ఇన్నాళ్ళూ. నువ్వొప్పు కోలేదన్న ఇరక్తితో. సరే యే. ఆ డబ్బు

మవ్వంచేసుకో. పోనీ పిల్లాడికోసం దాయి. గానీ శతమానాలు నే తెత్తాలే రేపే పెళ్లి చేద్దాం'' అన్నాడు నారాయణ.

''నాల్గు నెలలో శ్రావణ మాసం వత్తదంట. అప్పుడు శుక్రవారం నాడు అమ్మోరికి కొత్త బంగారం సొమ్ము పెట్టి అవి మనం పెట్టుకుంటే శాన మంచిదంట. విజయమ్మగోరు సెప్పారు. అప్పటికి డబ్బు కూడుతుంది. కొత్త శతమానాలు కొని పూజ సేసి అయ్య నీచేత...''

''ఎంత తెలివైనదానివే తాయమ్మా.

ఇంత సూందుసూపున్న ఇల్లాలు దొరకటం నా అదురుట్టమే- ఇంతకీ ఎంతుంటై శతమానాలు? వంద రూపాయలు సాలా?''

''కావాల- మూడు వందలన్నా ఉంటాయంట సిన్నవే'' 'అమ్మో' అంటూ గుండె మీద చెయ్యేసుకున్నాడు వెంటనే ''బంగారమంటి మనిషి నన్నావు నేను సాల్లేనా నీకు? బంగారు శతమానాలు గావాలా?'' అని నవ్వుతూ ప్రశ్న కూడ వేశాడు.

''నీ గుణాలకి బంగారం జోడిస్తే ఇల్లంతా బంగారమే అవుతందని.''

''అట్టాగా ఏం సక్కగ సెప్పావే- సరే నీ మాటెందుకు కాదనాల- అట్టాగే కానీ- మా మేస్త్రీగారు దగ్గర నేనూ దాత్తాలే డబ్బు.''

ఆ తర్వాత ముసి ముసి నవ్వులతో గుడిసెలోకి పరుగెత్తింది తాయమ్మ మొగుడు గుండెమ హాత్తుకొని ఆదమరిచి నిద్ర పోయింది.

కానీ

ఈ మాటలన్నీ గుడిసె పక్కన నుంచుని విన్న సీతమ్మ మొగుడు కు వగరొచ్చేకొంది నిద్ర పట్టేట్లులేదు అందుకు పాంచిగా పక్క కొరికాడు ''రాడి భాంచోత్. మాకు మనువాడతావంటె' అని

ఆ తర్వాత ఇంకో రెండు నెలలు జరిగినై.

''సరిగ్గా శ్రావణ మాసానికి గాని మూడొందలయ్యేట్టు లేవే తాయమ్మా. ఎంత తొందరపడ్డా ఈ లోపల నీ పెళ్లయ్యేట్టు లేదు'' అంటూ నవ్వేండోసారి విజయ ఈ పెళ్లి పుదంత మంతా విని. ఆమె భర్త రామారావుక్కూడా ఉత్సాహంగా ఉంది. తను దంపతులిద్దరూ ఏదో శుభకార్యంచేసే తాయమ్మ ముద్దరిస్తున్నట్టు పిలవటం మొదలు పెట్టాడు.

''మనమేం చేశామండీ దాని డబ్బేగా దాదాం'' అంది విజయ ఒకరోజు.

''బ్యాంకిలో వేసి వడ్డీ కూడా ఇప్పిస్తున్నామా లేదా? మారు మనుషుడి మనస్ఫూర్తిగా ప్రోత్సాహమిచ్చి,

''డోక్లా''

కావలసిన వస్తువులు :— శనగపిండి— అరకిలో, పచి మిర్చి—15 ఉప్పు—తగినంత, కొత్తిమీర, కొబ్బరికోరు, పుల్లటి మజ్జిగ. తయారుచేయు విధానము :— మొదట శనగపిండిని పుల్లటి మజ్జిగతో కాస్త గట్టిగా గారెల పిండిలా తడిపెట్టుకోవాలి, తడిపెట్టుకున్నాక రెండు మూడు గంటలు నాననిచ్చి, ఆ తరువాత పచ్చిమిర్చి మెత్తగా రుబ్బి, ఆ పచ్చిమిర్చి ముద్ద, తగినంత ఉప్పూ ఆ పిండిలోవేసి బాగా కలపాలి. తరువాత కొబ్బరికోరు, సన్నగా తరుగుకున్న కొత్తిమీరా రెడీగా ఉంచుకోవాలి. ఆ తరువాత ఇడ్లీ ప్లేటులో కొద్దిగా నెయ్యిరాసి, ఈ పిండిని ఇడ్లీలలా వెయ్యాలి. ఈ పిండిని నాననివ్వటం వలన ఇడ్లీలు పుల్లగాను లావుగా ఉబ్బి చూడటానికి కూడా ఎంతో బావుంటాయి. కొబ్బరికోరు కొత్తిమీరా అద్దాలి. ఈ ''డోక్లాలు'' చాలా రుచిగా తిన్నకొద్దీ యింకా తినాలనిపించేలా ఉంటాయి. యింక దీనికి వేరే చట్నీ అక్కర్లేదు.

— జి. రామలక్ష్మి

పురోహితుణ్ణి మాట్లాడి చిన్నప్పట్నించీ తను కలలుకన్న పద్ధతిలో పెళ్లి ఏర్పాట్లు చేద్దామనుకుంటున్నాంగదా. ఇంకేం చెయ్యాలి? అప్పట్లు పెళ్లి పద్ధతి నువ్వే కాబోలు పాతికో ముప్పయ్యో పెట్టి పీటల మీదకి తాయమ్మకో చీర కొనిస్తే.'' అన్నాడు రామారావు.

''పాతిక్కీ ముప్పైకీ చీరలొచ్చే రోజులు పోయాయండోయ్! నలభయ్యో, యాభయ్యో పెడితే మామూలు చీర వస్తుంది. శ్రావణంలో దొరగారి క్రెడిట్ చూసుకోండి అంది విజయ.

*　*　*

విడుదు చూపిన శ్రావణం చినుకులతో జల్లులతో రానేవచ్చింది. వచ్చి పేరంటాళ్ల కలకలలతో పట్టుచీరెల రెపరెపలతో, నవ వధువుల గుసగుసలతో కన్నెపిల్లల అరమోడ్పు కళ్లల్లో నిండిపోయింది. వాతావరణం వర్షపు తుంపురుల మధ్య ఇంద్రధనస్సులా మెరిసి పోయింది.

విల్లుండే శ్రావణ శుక్రవారం. రోజుకి పెళ్లి ఏర్పాట్లు పూర్తి అయేటట్లు రెడీ చేసింది విజయ. ''సాయంత్రం మీరిద్దరూ నాతో బజారుకి రండి. వచ్చిన మంగళసూత్రాలు, కొనుక్కొని ఇంకా డబ్బు మిగిలితే పెళ్లికి అవసరమైనవి కొనుక్కోవచ్చు. అయ్యగారు బ్యాంకు నుంచి డబ్బు తెచ్చి నాకిచ్చేశారు'' అని చెప్పింది ఆరోజు పొద్దున.

ఆశ మేఘాల మీద తేలిపోతున్నాడు నారాయణ తాయమ్మ పరిస్థితి మరింత ఉక్కిరి బిక్కిరిగా ఉంది. తనకు ఊహ తెలిసినప్పట్నించి కోరుకుంటున్న పసిడి శతమానాలు విల్లుండే తన మెళ్లో కట్టించుకో బోతున్నది తన కెంతో ఇష్టమయిన నారాయణ చేత. విజయ గారింట్లో పని చేస్తూ నేస్తానే నాకిట్లో కొచ్చి చూసి పెట్టింది మాటి మాటికి.

''వస్తాడు లేవే నీ తొందర కూలా. ఏనాడి ఓర్చు కొన్నావు. ఇప్పుడింక ఆగలేవా?'' అని హాస్యమాడుతోంది విజయ.

అక్కడ మేస్త్రీగారు దగ్గర తను దాచుకున్న డబ్బు లెక్క తీసుకుని స్నేహితుడు జోగులుతో కలిసి తాయమ్మ దగ్గరకి బయలుదేరాడు నారాయణ. అంతలో ఎక్కణ్ణించొచ్చాడో గొడ్డలితో వచ్చి మీద పడ్డాడు సీతమ్మ మొగుడు.

గబుక్కున అడ్డం వచ్చాడు జోగులు. మరుక్షణం గొడ్డలి జోగులు అతని తల చీల్చేసింది. పగిలిన పుర్రె, ప్రవహిస్తున్న రక్తం చూసి ''బాబోయ్'' అని అరిచి పారిపోయాడు సీతమ్మ మొగుడు.

(36వ పేజీ చూడండి)

సీరియల్

గవర్నెస్ కరుణ

గంటి వెంకటరమణ

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ. 7 డాక్టర్ భార్గవ, మేనకల ఏకైక పుత్రిక కరుణ, తన తల్లి, మూర్తితో చనువుగా ఉండటాన్ని చూచి సహించలేక పోతుంది. ఊరి నుండి తిరిగి వచ్చిన భార్గవకు, మేనక మూర్తితో లేచిపోయిందని దర్శన్ చెప్తుంది. మేనకా వియోగంతో భార్గవ ఆత్మహత్య చేసుకోగా, అప్పారావు ఆస్తినంతా కాజేయగా, దర్శన్‌తో మేనత్త 'కాళి' యింటికి వెళ్తుంది కరుణ. బొంబాయిలో తల్లిలేని పిల్ల 'డాలీ'ని సంరక్షించే ఉద్యోగంలో కరుణ చేరుతుంది. గణేశ్ ద్వారా డాలీ పుట్టుక గురించి తెలుసుకుంటుంది కరుణ. తన కుటుంబవిషయాలను సుధాకర్ ఎక్కడ బయట పెడతాడోనని కరుణ భయపడుతుంటుంది. సుధాకర్ తనని వెంటాడుతున్నందువల్ల కరుణ, దర్శన్ ప్రోత్సాహంతో ఢిల్లీ వెళ్ళటానికి నిశ్చయించుకొంటుంది.

'నేను రావచ్చునాండీ!'

డూప్లే కళ్ళు రెండూ పైకెత్తాడు. అతని కళ్ళు ఎర్రగా అగ్నిగోళాల మాదిరి వున్నాయి. ఆమెను లోపలికి రమ్మని కళ్ళతోనే సైగ చేశాడు. ఆపైన కుర్చీ చూపించాడు 'కూర్చో'మన్నట్లు.

కరుణ మొదటిరోజు ఇంటర్వ్యూ జరిగినప్పుడు అతని ఎదురుగా కూర్చుంది. తిరిగి ఇన్నాళ్ళకు అతని ఎదురుగా కూర్చునే సమయం వచ్చింది. అతనేమీ మాట్లాడేందుకు విషయాలే లేనట్లు గ్లాసులో వున్న ద్రవాన్ని పైకెత్తి అవతలివైపు 'నుంచి ఏమైనా కనిపిస్తుందా' అన్నట్లు కళ్ళకి దగ్గరగా పెట్టుకుని చూస్తున్నాడు— ఆమె యిప్పుడే అతని వైపు చూసింది.

అతని గిరజాల జుట్టూ, ఎర్రని మొహం, అద్భుతంగా ఆకర్షిస్తున్న కళ్ళూ ఒక్కసారి ఆమెను విచలితను చేశాయి. ఆమె సరుదుకుని కూర్చుంది. కొద్దిసేపు తటపటాయించింది. చేతి వేళ్ళవైపు చూసుకుంది.

ఎలా ప్రారంభించాలో అర్థం కావడం లేదు. డూప్లే మనసు ఎంత సున్నితమో ఆమె గ్రహించింది. అతను దాదాపు పదహారేళ్ళ క్రితం ప్రేమించి పెళ్ళిచేసుకుని ఏడాది కాపురం చేసిన భార్య కోసం పిచ్చివాడిలా అయిపోయాడు. ప్రేమించడం కంటే ప్రేమింపబడటంలో ఎంత అదృష్టం, గొప్పతనం వుంది. ఆమె చనిపోయింది. అయినా బ్రతికివున్న డూప్లే మనసునీ అంతర్యాన్నీ తనతోబాటు తీసుకెళ్ళిపోయింది జీవచ్ఛవంలా బ్రతికే డూప్లే శారీరకంగా మనిషి కానీ అతని ఆత్మ ఆమెలో ఎప్పుడో సంయమనం చెందింది. ఆమె ఎంత అదృష్టవంతురాలు. అనామకంగా పుట్టి, పెరిగి రాలిపోయే తన వంటి వాళ్ళు ఎంతమందో ఈ ప్రపంచంలో. కరుణకి ఎందుకో అప్రయత్నంగా కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. గొంతులోంచి మాట బయటికి రాలేదు క్షణంసేపు.

ఆ తరువాత నెమ్మదిగా కూడదీసుకుంటున్నట్లు అతన్ని అడిగింది. 'సర్ నాకు రావలసిన డబ్బు లెక్కజూసి యిస్తే నేను వెళ్ళిపోతానండి.'

డూప్లేకి మత్తు వదిలిపోయినట్లయింది. అతను కనుబొమ్మలు చిట్లించి గ్లాసు క్రింద పెట్టాడు. 'ఎందుకు? ఎక్కడికి?'

'ఢిల్లీ— మా దర్శన్ వెళ్ళిపోదాం అని పట్టుపడుతోంది. నాకూ వుండాలని లేదు.

'నీ కిక్కడ లోటేం జరిగింది కరుణా?'

డూప్లే మాటలు ఆమెకు వింతగా వినిపిస్తున్నాయి. అతని గొంతులో అంత మార్దవం దాగి వుంటుందని ఆమె ఎప్పుడూ అనుకోలేదు. అసలా అవసరంకూడా రాలేదు.

'నేను వెళ్ళిపోతానండి.'

డూప్లే కళ్ళల్లో నీళ్ళు నిండాయి. అతను శక్తులన్నిటినీ పోగొట్టుకొన్నవాడిలా ఆమె వైపు దీనంగా చూశాడు. కరుణ నిర్ఘాంతపోయింది. 'మీరు...' ఆ పైన ఆమెకు మాటలు దొరకలేదు.

'మమ్మల్ని వదిలి వెళ్ళిపోకు కరుణా. డాలీకి నా దగ్గర చనువు లేదు. ఆ పిల్ల బ్రతుకు ఏమైపోతుందో ఆలోచిస్తూంటే నాకు బెంగగా అనిపిస్తోంది. చివరికి నువ్వు కూడా వెళ్ళిపోతే' అతను ఆమె వైపు చూశాడు.

కరుణ నిర్లక్ష్యంగా అంది: 'మీ సుధాకర్ వుంటున్నాడు కద. అతని భార్య కూడా వస్తే మీ సమస్యకి పరిష్కారం దొరుకుతుంది.'

'వాళ్ళందరూ నీ మాదిరి వుండరు కరుణా.'

కరుణ నవ్వింది: 'లేచిపోయిన మేనకకీ, కూతురిమీద అనుమానంతో ఆత్మహత్య చేసుకున్న భార్గవ డాక్టర్‌కీ నేను కూతుర్ని. నా నీడ మీ పిల్లమీద పడితే ఆ మచ్చ మరి చూసిపోదు సర్.'

'అయితే నువ్వీ మాట విన్నావా' ఇంగారుగా లేచి కూర్చున్నాడు.

కరుణ తాపీగా జవాబు యిచ్చింది: 'మా దర్శన్‌కి తెలుగులో మాట్లాడుతే అర్థం అవుతుంది.'

మాట పూర్తి కాలేదు. దర్శన్ వోడ్‌నెత్తిన లాక్కుని డూప్లేకి 'నమస్తే' అని చెప్పి గాలిదుమ్మారంలా మొదలు పెట్టింది.

'మా పిల్లమీద యిది వరకు రెండు మూడుసార్లు అత్యాచారం చేయాలని చూశాడు. సాగలేదు. ఆ రాత్రి మీ పిల్ల మా పిల్ల పక్కన పడుకుని బాత్‌రూమ్ వైపు వెడుతూంటే తాగిన మైకంలో ఆ పిల్లను పట్టుకోబోయాడు.'

'అదృష్టం బాగుండి చిన్నపిల్ల సర్వ నాశనం కాకుండా కరుణని ఆ సమయానికే పంపాడు.'

డూప్లె అదిరి పడ్డాడు. అతనికి నిడా పెడ చెంపమీద కొడుతున్నట్లుంది. నమ్మలేని వాడిలా దర్శన్ మొహంలోకి చూశాడు.

'మేము పేదివాళ్లం కనుక మేము చెప్పే విషయాలు మీకు నమ్మకం కలిగించవు.'

'వాకీ సంగతి తెలియదే.'

దర్శన్ రెండు చేతులూ తిప్పుతూ: 'మీకాబాటూ తెలిసేది? ఎట్లా తెలుస్తుంది? నేనీ వెధవపని చేశాను కనుక కరుణ నన్ను రైఫిల్‌తో షూట్ చేసిందని చెబుతాడా? మీ యింట్లో నేను కరుణను నాశనం చేయడం కోసమే వున్నానని చెబుతాడా? ఈ విషయాలు మీకెలా తెలుస్తాయి.'



డూప్లె మొహం రంగులు మారసాగింది. 'అంటే కరుణ రైఫిల్‌తో షూట్ చేసిందా వాడిని.'

'గ్రహచారం బాగులేక యిక్కడ ఈ పనికి కుదిరింది మా కరుణ. హై సొసైటీ పేరుతో ఆ పిల్ల తల్లితండ్రులు తాగి తందనాలాడి చివరికి దిక్కులేనిదాన్ని చేశారు. మేము వెళ్లిపోతున్నాం సాబ్.'

'దర్శన్' కరుణ అతను వెళ మన్నట్లుగా సైగ చేసింది. డూప్లె కరుణ వైపు ఓసారి చూశాడు. అతని చూపులో ఎన్నో రకాల అర్థాలు కనిపిస్తున్నాయి. ప్రాధేయ పడుతున్నట్లు స్పష్టంగా చెబుతున్నాయి.

'మీరు వెళిపోక తప్పదా?'

'యిక్కడ మీకు ఏ లోటూ రాకుండా చూస్తాను. మీరు వెళద్దు కరుణా.'

కరుణ మాట్లాడలేదు.

డాలీ పరిగెత్తుకు వచ్చి కరుణ మెడ చుట్టూ చేయి వేసింది. 'మీరు వెళ్లద్దు మిస్. నేనూ వస్తాను మీతో. యిక్కడ నేను ఒక్కదాన్ని ఎలా వుండను?'

డాలీ కళల్లో నీళ్లు అప్పటికప్పుడు సుళ్లు తిరిగి చెంపల్ని తడుపుతున్నాయి. కరుణ లేచి నిలుచుంది. ఆమె యింత సేపూ విగ్రహంగా వుండగలిగింది. కానీ యిప్పుడు సాధ్యం కావడం లేదు ఒకటా రెండా ఏళ్లు గడిచిపోయాయి. ఈ యింటితో ఋణం యింతటితో తీరిపోతుందనుకోవడం కేవలం భ్రమ డాలీని ఎత్తుకున్న ఈ చేతులతో పనీపాటా లేకుండా ముడుచుకుని కూర్చోవడం తనకు సాధ్యమా?

కరుణ వెళిపోయింది. ఆమెకు సమాధానం దొరకలేదు. డాలీ ఆమె వెంటే వుంది. ఆవేళ పర్మిషన్ తీసుకుని స్నేహితులతో పిక్చర్‌కి వెళ్లింది.

* * *

ఆ సంగతి జరిగి చాలా రోజులు గడిచిపోయాయి. దర్శన్‌కి కరుణ పద్ధతే మీ నచ్చడం లేదు. తాడో పేడో తేల్చుకోకుండా యీ యింట్లో చాకిరీ చేసి ఏం సాధించాలని వుంటోందో అంతుచిక్కడం లేదు. ఎప్పుడు

గవర్నెస్ కరుణ

చూసినా పుస్తకాల్ని పారాయణ చేసేయడం ఆమెకు బెంగగా కూడా వుంది. ఆ కుర్చీలో ఆ పుస్తకాల మధ్య ఆ పిల్ల జుట్టంతా పండిపోయి, శరీరం ప్రకృతికి లొంగి వార్ధక్యం మీద పడితే యిలా జీవితం అడవి కాచిన వెన్నెల అయిపోతుందా ఏమి? దర్గస్ ఆలోచనలు అలా సాగిపోతుండేవి.

రెండు మూడు రోజులుగా డాలీ మధ్యాహ్నంపూట యింటికి రావడంలేదు. పోయిన నెలలో యిలాగే వరుసగా రెండు రోజులు రాలేదు. కారణం అడుగుతే నంగి నంగిగా సమాధానం చెప్పింది. కరుణకి అవా వ్యవహారం ఏమీ నచ్చలేదు.

డూప్లే గదిలో పెద్ద పెద్దగా అరుపులు వినిపిస్తున్నాయి.

'షటప్! గెటౌట్' డూప్లే వుద్రేకంతో అరుస్తున్నాడు. సుధాకర్ చెబుతున్నాడు: 'మీకు తెలీదన్నయ్యా'.

'ఐ సే యూ గెటౌట్' డూప్లే అవడం స్పష్టంగా వినిపించింది.

కరుణ కొద్దిగా తల ఎత్తి బయటికి తొంగిచూసింది. ఐదునిమిషాల తరువాత వీధిగేటు శబ్దం అయింది. గేటు తెరుచుకు సుధాకర్ బ్రీఫ్ కేస్‌తో వెళ్ళిపోతున్నాడు.

కరుణ అతని గదిలోకి వెళ్ళి 'నేను కొద్దిగా పనుంది బజారు వెళ్ళి వస్తాను' అంది.

అతను తలెత్తి 'వూఁ' అని తిరిగి చేస్తున్న పనిలో మునిగిపోయాడు. కరుణ ఆ తరువాత వంట యింట్లో వున్న దర్గస్‌తో చెప్పి చీర మార్చుకుని చెప్పులు వేసుకుని జడ అల్లుకుంటూనే బయటికి వచ్చేసింది. టాక్సీలో కూర్చుని 'శాంటాక్రుజ్' అంది.

కరుణకి తెలుసు టామ్, జాన్ యిల్లు. ఒకసారి మాటల్లో డాలీ చెప్పేసింది. శాంటాక్రుజ్ యిండియన్ ఎయిర్‌లైన్సు వాళ్ల కాలనీలో మూడో ఫ్లోర్‌లో వుంటున్నారు యిద్దరూ. రెండు ఫ్లాట్లూ విడి విడిగా వున్నా యిద్దరూ ఒకే యింట్లో వున్నంత అభిమానంగా వుంటారు. టాక్సీ కాలనీ ముందు ఆగింది. టాక్సీకి డబ్బు యిచ్చి పంపేసింది. రెండు క్షణాలు తటపటాయించి చివరికి గబగబా అడుగులు వేస్తూ జాన్ యింటి ముందు ఆగింది.

నెంబరు సరిగానే వుంది. సభ్యత అడ్డువస్తోంది కరుణకి. నిగ్రహంగా తెరిచి వున్న తలుపుల దగ్గర ఆగిపోయింది. లోపల్నించి నవ్వుతూ, మాటలూ వినిపిస్తున్నాయి. అడుగులో అడుగు వేస్తూ ముందు గదిలోకి వచ్చి సర్పదష్టలా ఆగిపోయింది.

మంచంమీద డాలీ జాన్ ఒకే పక్కమీద పడుకుని నవ్వుకుంటున్నారు. కరుణ కికోపం కట్టలు తెంచుకుంది. 'డాలీ' అంది గట్టిగా.

త్రుళ్ళిపడింది డాలీ. గౌను సరిచేసుకుని ఛెంగున మంచం దూకి కరుణ పక్కకివచ్చి నిలబడింది. కరుణ నిమిషం కూడా ఆగలేదు. డాలీ చేయి పట్టుకుని రెండేసి మెట్లు ఒక్కొక్కటిగా దిగుతూ క్రిందికివచ్చేసింది.

కరుణ వెళ్ళి గంట కాలేదు. డబ్బు తీసుకోలేదు. ఎంత దూరం వెళ్ళిందో ఆలోచిస్తున్నాడు డూప్లే. అతని మనసు ఎన్నడూ లేనిది మందు సైందలో గడప బయట కాళు పెట్టిన కరుణమీద పూర్తిగా ఆగ్రహం అయిపోయింది.

వీధిలో టాక్సీ ఆగింది. డాలి వెనుకే కరుణ దిగి టాక్సీకి డబ్బు యిచ్చేసింది. డాలీకి భయంగా వుంది. కరుణ ఏం చెబుతుందో? తండ్రి ఏమంటాడో? తల దించుకుని తన రూమ్‌లోకి వెళ్ళిపోబోతూంటే డాలి చేయి దొరక బుచ్చుకుని డూప్లే గదిలోకి వచ్చేసింది కరుణ.

'ఎస్.'

ఆమె గొంతువిని తల పైకెత్తాడు.

'మీ డాలీ యిదిగో. యిన్నాళ్ళూ నేను చూశాను. యింక చూడవలసిన పని నాకు లేదు.'

డూప్లే మొహం ప్రశాంతంగా మారిపోయింది: 'ఏమైంది కరుణా? యిప్పుడేం జరిగింది?'

చివాల్న తల పైకెత్తింది ఆమె: 'ఆ విషయాలన్నీ నేను మీతో చెబితే మీరు నమ్ముతారో లేదో. ఒకసారి మీరన్నారు 'యు ఆర్ గవర్నెస్ బి ఎ గవర్నెస్' అని కనుక మీకు నేనేమి చెప్పలేను. డాలి బాగోగులు చూడవలసిన బాధ్యత మీది. మీరు ఆమెకు తండ్రిగా న్యాయం చేయండి చాలు'

కరుణ కళ్ళల్లో [illegible] నీళ్ళు జలజలా రాలాయి.


'చెప్పు కరుణా నువ్వు ఒకప్పుడు గవర్నెస్‌గా మా యింటికి వచ్చావు. కాదనను కాని నాకు నిన్ను ఆ విధంగా చూడాలని లేదు. వున్నట్టుండి నీమీద ప్రేమ కలిగి కాదు. కానీ... దీనికి కారణం కృతజ్ఞత అని నాకు తెలుసు. నా బిడ్డకి కేవలం గవర్నెస్‌గా లేవు. [illegible] తల్లిలా, స్నేహితురాలి మాదిరి ఎన్నో విధాల ఆ పిల్లను లాలించి, పెంచి పెద్ద చేశావు.'

'ఐ యామ్ సారీ కరుణా ఐ విల్ విత్‌డ్రా ద వర్డ్ గవర్నెస్. జరిగిందేమిటో నాకు చెప్పు.'

కరుణ అటువైపు చూసింది. డాలి తల దించుకుని గోళ్ళవైపు చూస్తూ వుండి వుండి ఆ చేతి గోళ్లను నోట్లో పెట్టుకొని కొరుకుతోంది.

'నేను చెప్పలేను,' కరుణ అంది.

డూప్లే రెండు అడుగులు ముందుకువేసి



గవర్నెస్ కరుణ

డాలీ గడ్డం ఎత్తి పట్టుకుని ఆ పిల్ల మొహంలోకి చూశాడు. వచ్చని ఆ మొహంలో అసహాయకత్వం స్పష్టంగా కనిపిస్తోంది.

'నువ్వు చెప్పు డాలీ. ఏం జరిగింది?'

డాలీ తండ్రివైపు విచిత్రంగా చూసింది. తండ్రి తనని పేరు పెట్టి పిలవడం కూడా విచిత్రంగానే వుంది.

'చెప్పమ్మా.'

డాలీ మాట్లాడలేదు. నోరు విప్పలేదు.

కరుణ ఆమెవైపు చూస్తూ 'నువ్వువెళ్ళి చదువుకో డాలీ' అంది.

డాలీ పెద్దగా నిట్టూర్చి వెళ్ళిపోయింది.

కరుణకి డూప్లేతో జరిగింది చెప్పాలని పించలేదు. అతను అడగలేదు.

* * *

వర్షం ఉధృతంగా కురుస్తోంది. రాత్రి చాలా పొద్దుపోయింది. చీకటి కన్ను పొడుచుకున్నా కనిపించదు అన్నట్టుగా వుంది. కరుణ పక్కమీద నిద్రరాక అటూ యిటూ దొర్లుతోంది. అప్పటివరకూ పుస్తకం చదువుతూ నిద్రకోసం తాపత్రయ పడింది.

ఆ నిద్ర యింతకీ రావడంలేదు. అకారణంగా నిద్ర పట్టడంలేదు. గాలికి తలుపులు కొట్టుకుంటున్నాయి. ఈ మధ్య తలుపులకు వుండే చిటికెలు పాడైపోయాయి. ఆ సంగతి గాలి వస్తున్నప్పుడు తప్ప మామూలు సమయాల్లో గుర్తు వుండదు. డూప్లేకి చెప్పాలని చిన్నోసార్లు అనుకుని మరిచి పోయింది.

వున్నట్టుండి ఫెళ్ళున పురుములు వినిపిస్తున్నాయి. కిటికీలోంచి చూస్తూంటే మెరుపులకి కళ్ళు కోసినట్లు అవుతున్నాయి.

కరుణ కిటికీలోంచి వెలుగుపడే లైటు స్తంభం వైపు చూసింది. అక్కడ-స్తంభానికి ఆనుకుని ఆరడుగులకి కొద్దిగా తక్కువ వున్న విగ్రహం నిలబడి వుంది. డిటెక్టివ్ నవలల్లో చదివినట్లు ఫెల్ట్ హాట్ రైన్ కోట్ వేసుకున్న ఆ మనిషి నోట్లో ఎర్రని వెలుగు గుప్‌మని వెలిగి ఆరిపోతోంది. కరుణ గుండెలు వేగంగా కొట్టుకోవడం ప్రారంభించాయి. అతను అప్పుడప్పుడు చేయి ఎత్తి లైటు కాంతిలో చూసుకుంటు న్నాడు. అతనివాలకం చూస్తే ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్లు వుంది.

ఈ బొంబాయి మహానగరంలో అప్పుడప్పుడు ఏదైనా టాక్సీ వస్తుందేమో 'లిఫ్ట్' అడుగుదాం అని ఎదురు చూసే వాళ్ళు చాలామందే వుంటారు. అటువంటి వాళ్ళల్లో యితనూ ఒకడేమో?

కరుణకి భయం పోయింది. అత్రుతా, కుతూహలం ఆమెను లేపి మంచం మీద కూర్చోబెట్టాయి. కరుణ దీపంలేని గదిలో దర్జాగా కూర్చుని అతన్నే గమనిస్తోంది.

రెండు టాక్సీలు ఒకదాని వెంట ఒకటి వెళ్ళిపోయాయి. అతను ఆపే ప్రయత్నం చేయలేదు. కరుణకి అంత కంతకు ఆశ్చర్యం వేస్తోంది. ఆమెకి యిప్పుడిప్పుడే ఆవులింతలు వస్తున్నాయి. నిగ్రహంగా కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తోంది.

తలుపు తెరచిన చప్పుడు అయింది. కరుణ ఉలిక్కిపడింది. డాలీ పక్కగదిలోంచి లేచింది. డాలీ లేచిన వెంటనే లైటు వేస్తుంది. యిప్పుడు ఎందుకో వేయలేదు. కరుణ తక్కువ మంచంమీదికి వొరిగి పోయి దుప్పటి మెడ వరకూ లాక్కుంది.

డాలీ బయటకు వచ్చింది. కరుణ తల యిటువైపు తిప్పి డాలీని చూస్తోంది. డాలీ కిటికీ వరకూ వచ్చింది. వెంటనే వెళ్ళి పోయింది. కరుణకి అనుమానం వేస్తోంది. చటుక్కున మంచం దిగి చప్పుడు కాకుండా తలుపు తెరిచింది. అప్పటికే పరుగులాంటి నడకతో డాలీ గేటు తెరుస్తోంది. కరుణ ఏమాత్రం ఆలశ్యం చేయ లేదు.

డూప్లే గది తలుపుమీద రెండు సార్లు 'టక్, టక్'మని శబ్దం చేసింది.

రెండు నిమిషాలకి గానీ తలుపు తెరుచు కోలేదు. ఆమె అసహనంగా చూస్తోంది తలుపు వైపు. డూప్లే తలుపు తెరిచి విశ్రాంతపోయాడు. ఆమె అతని చేయి అందుకుని యించు మించు పరిగెత్తించి తన గదిలోకి తీసుకువచ్చి కిటికీలోంచి అతనికి చూపించింది.

డూప్లేకి అర్థం కాలేదు.

'అక్కడ డాలీ వుంది. వెళ్ళండి' అంది.

డూప్లే నిద్రమత్తూ నిషా ఒక్కసారి దిగిపోయాయి. అతను క్రిందికి రెండు అడుగుల్లో వచ్చేశాడు. డాలీని చేరుకునే సరికి రెండు నిమిషాలు పట్టింది. ఆ పిల్ల చేయి అందుకుని అతను పరుగులాంటి నడకతో యింట్లోకి చేరుకున్నాడు.

వర్షం కురుస్తూనే వుంది.

అతని గదిలో లైటు వెలిగింది. డాలీ రెండు చేతుల మధ్యా మొహాన్ని దాచుకుని ఏడుస్తోంది. తండ్రి కొడతాడన్న భయం కన్నా ప్రియుడు దూరమై పోయాడన్న బాధ వినిపిస్తోంది.

కరుణ తల వొంచుకుంది.

డూప్లే పచార్లు చేస్తున్నాడు. వున్నట్టుండి పచార్లు చేయడం ఆపి 'చివరికి...చివరికి కరుణా నువ్వు నా బిడ్డని లేచిపోయేదానిలా తయారు చేశావన్నమాట' అన్నాడు.

లాగి లెంపకాయ కొట్టినట్లయింది కరుణకి. ఆ పైన అతనికి ఏం మాట్లా డాలో తెలియలేదు. 'గోడకి త్రాచుపాములా



ప్రేల్చాడే బెల్ట్ తీసుకున్నాడు. కరుణ లాక్కోబోయింది అతను విదిలించేశాడు ఆమెను

డాలీ వీపు మీద ఒకే దెబ్బ పడింది. ఆ పిల్లకి మరో దెబ్బ తగలకుండా కరుణ ఆమెను పెనవేసుకుంది. రెండవసారి వేసిన దెబ్బ కరుణకే తగిలింది.

డూప్లే బెల్టు దూరంగా విసిరేశాడు కరుణ డాలీతోబాటు తన గదిలోకి వెళ్ళి పోయింది.

రెండు పగళ్ళా, రెండు రాత్రుళ్ళా గడిచాయి. ఎన్నిసార్లు తలుపుకొట్టినా డూప్లే తలుపు తీయలేదు. కరుణకి తన చిన్నతనం జ్ఞాపకం వచ్చింది. పక్కనే వున్న గాజు తలుపుల మీద బలంగా కొట్టబోయింది. తలుపు తెరుచుకుంది.

రెండు రోజుల్నుంచీ ఆ యింట్లో ఎవరూ అన్నం నీరూ ముట్టడం లేదు. ఇంటి యజమాని కష్టంలో వున్నట్టు మూసుకునివున్న తలుపులు చెబుతూనే వున్నాయి. ఇంట్లో వాళ్ళకేం తిండి పయిస్తుంది?

కరుణ అతన్ని తప్పించుకుని లోపలికి వచ్చింది. అతన్ని క్షమార్పణలు కోరు కుంటూ 'నేను మీ పిల్లను కావాలని అలా పెంచలేదు. నామీదవున్న కళంకానికే నేను రాత్రింబవళ్ళు నిద్రలేక ఏడుస్తున్నాను. నన్ను క్షమించండి. మీరు ఒప్పుకున్నట్లయితే ఈ రాత్రికే ఢిల్లీ వెళ్ళిపోతాము' అంది.

డూప్లే ఆమెవైపు నిదానంగా చూశాడు: 'ఈ తప్పు కేవలం నీదికాదు కరుణా. యిందులో నా బాధ్యత కూడా వుంది. కాదంటావా?'

కరుణ జవాబు చెప్పలేదు.

'ఒకరి బాగుకోరే స్నేహితుడు వాడిలో లోపాలు ఎత్తి చూపించడం చాలా అవసరం. నిజమైన స్నేహితుడు అదేపని చేస్తాడు. యిది నా తప్పే కాదంటావా.'

కరుణ అతని మొహంలోకి చూసింది. అతను చాలా నిజాయితీగా అంటున్నాడు ఆ మాట. అతన్ని చూస్తూంటే ఈ సమయంలో తండ్రి గుర్తుకు వచ్చాడు.

'పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు చీకటి బాటలో టార్చ్‌లైట్ల మాదిరి పని చేయాలండి. ఆకతాయి తనంగా ఆ కాంతి పైకి వెళ్ళినా, పక్కలకు వెళ్ళినా పాడైపోయేది పిల్లలే' కరుణ నెమ్మదిగా అంది.

'ఇప్పుడు నన్నేం చేయమంటావు?'

కరుణ నిమిషం ఆలోచించి 'ఆ రోజు నేను మీకు చెప్పలేక పోయిన సంగతి యిప్పుడు చెబుతున్నాను!' అంది.

'చెప్పు' డూప్లే ఆమెవైపు నిదానించి చూశాడు.

'నాకు అనుమానం వేసి బజారుకు అని చెప్పి జాన్ యింటికి వెళ్ళాను. ఆరోజు డాలీ అతని పక్కనే పడుకుని వుంది'

డూప్లే నిర్ఘాంతపోయాడు. 'మరి నాకు చెప్పలేదేం?'

'నేను గవర్నెస్‌ను కదా'

'సారీ కరుణా ... కొంపమునిగి ఏమీ జరగలేదు కదా'

కరుణ తల అడ్డంగా తిప్పింది.

(ఇంకా వుంది)

వారఫలం

26-1-1979 శుక్రవారం మొదలు 1-2-1979 గురువారం వరకు

మేషం:— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం:— అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు—, వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

మిథునం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. విలాసవస్తువులు కొంటారు.

కర్కాటకం:— రావలసిన డబ్బు అందుతుంది. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వివాదాలు ఏర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

సింహం:— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కల్గుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు.

కన్య:— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి [illegible] సంతోషాలు లభిస్తాయి.

తుల:— మీ కార్యక్రమాలు హడావుడిగా వుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం:— సంతోషకరమైన వార్తలను వింటారు. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ముఖ్యంగా లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. రావలసిన డబ్బు అందదు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో పోటీవారిపోటీ తగ్గుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం:— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.


మీనం:— వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.


— మహేష్

(మీకు ప్రెస్టీజ్ లేక ప్రీక్ ప్రెషర్‌కుక్కర్ ఉన్నట్లయితే ఈ క్రింది ప్రకటనను కత్తిరించి ఉంచుకోండి.)

ప్రకటన


ప్రెస్టిజ్ నేషనల్ సర్వీసు సెంటర్






ప్రెస్టీజ్ వల్ల అమితలాభం పొందండి

ప్రెస్టీజ్ ప్రెషర్‌కుక్కర్ మీకు జీవితాంతం శ్రమ లేకుండా చేయడానికే తయారు చేయబడింది. మీరు ఇరవైఏళ్ళ క్రింద కొన్నప్పటికీ నేటికీ అది మీకు బాగా ఉపయోగపడాలనేదే మా ఆశయం. ఇరవైలక్షలమందికి పైగా ఉన్న మీలాంటి ప్రెస్టీజ్ కొనుగోలుదార్లకు సకాలంలో సమర్థవంతమైన సేవలను అందించాలనే ఒక కొత్తపథకం రూపొందించారు. ఈపథకంలో ఒక భాగంగా బెంగుళూరులోగల కంపెనీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్ ఏర్పడింది.




దేశవ్యాప్తంగా సర్వీసు కేంద్రాలు

ప్రెస్టీజ్ సర్వీసు పథకంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా 350 అథరైజడ్ సర్వీసు కేంద్రాలు ఏర్పడ్డాయి. అందుచేత మీరు ఎక్కువదూరం వెళ్ళక్కరలేదు. అన్ని అథరైజడ్ సర్వీసు కేంద్రాలు అథరైసెషన్ సర్టిఫికెట్టును కలిగివున్నాయి. ప్రెస్టీజ్ సర్వీసు గుర్తుగల ఆసర్టిఫికెట్టుకోసం చూడండి. తక్కువధరలో మంచి స్పేరు పార్టులకు, కంపెనీలో శిక్షణపొందిన టెక్నిషియన్లచే నమ్మకమైన సర్వీసుకు మీకు హామీ ఇస్తున్నాం. ప్రెస్టీజ్ సర్వీసు రేటుకార్డు చూపించమని అడగండి.




మంచి ప్రెస్టీజ్ స్పేర్‌లను పొందండి

కొత్త ఐ. ఎస్. ఐ. గుర్తుగల గాస్కెట్, కొత్తలోహపు సేఫ్టీవాల్వు వంటి మంచి ప్రెస్టీజ్ స్పేర్లను మీరు నిశ్చయంగా పొందండి. జీవితాంతం సమర్థవంతమైన పనితనాన్ని కలిగి ఉండేందుకు వీలుగా అన్ని ప్రెస్టీజ్ స్పేర్‌లను నాణ్యమైన ముడిపరికరాలనుండి తయారు చేయడం జరిగింది. వాటి నాణ్యతనుకూడా సమగ్రంగా పరీక్షించడం జరిగింది. ఉదాహరణకు, ప్రెస్టీజ్ గాస్కెట్ జాగ్రత్తగా వాడినట్లయితే కనీసం రెండేళ్ళు తప్పకుండా ఉపయోగపడుతుంది. దృఢమైన నమ్మకం ఏర్పడాలంటే ప్రెస్టీజ్ అథరైజడ్ సర్వీసు కేంద్రాలకు వెళ్ళడమే ఉత్తమమైన మార్గం.



నేషనల్ సర్వీసు సెంటర్ ఏవిధంగా సహాయపడుతుంది?

350 అథరైజడ్ సర్వీసు కేంద్రాల విధులకు అనుబంధంగా 9 ప్రాంతీయ సర్వీసు కేంద్రాల సహాయంతో, ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్ ఒక సమన్వయ సమాచార శాఖగా పనిచేస్తుంది. మంచి ప్రెస్టీజ్ స్పేరుపార్టులకు, నమ్మకమైన సేవలకు ఎక్కడికి వెళ్ళాలో తెలియకపోతే మాకు వ్రాయండి. మేము మీకు తెలియజేస్తాం.



మాకు వ్రాయండి మీ సేవలకు మేమెల్లప్పుడూ సిద్ధమే

మీకు సమీపంలో ఉన్న సర్వీసు కేంద్రం చిరునామాను తెలియజెయ్యడమేకాక నేషనల్ సర్వీసు సెంటర్ మీకు ఇంకా ఎక్కువ సహాయపడుతుంది. మీ ప్రెస్టీజ్ నుండి అమితమైన లాభం ఎలాపొందాలో తెలుసుకోవాలన్నా, మీ ప్రాంతములోవున్న అథరైజడ్ సర్వీసు కేంద్రాల జాబితా కావాలన్నా ఈ క్రింది కూపనను పూర్తిచేసి పంపించండి. మీకు ఎలాంటి ఇబ్బందులున్నా, లేక మీరు ఎలాంటి సూచనలు చేయాలనుకున్నా, వ్యక్తిగతమైన సేవలను మీకు సంతోషపూర్వకంగా అందిస్తాం.

కన్స్యూమర్ సర్వీసు మేనేజర్,
ప్రెస్టీజ్ నేషనల్ సర్వీసు సెంటర్,
టి టి. (ప్రైవేటు) లిమిటెడ్,
దూరవాణినగర్, బెంగుళూరు-560 016

MCA/TT/53 Tel


పేరు ____________________
చిరునామా ____________________
____
____
____
బ్యాచ్‌నంబరు ____________________
(మూతలోపలిభాగం చూడండి)
కొన్నసంవత్సరం ____________________

ప్రెస్టీజ్ వల్ల అమితలాభం పొందండి
Prestige

ఈ కూపనును పంపండి



ప్రెస్టీజ్
భారతపు ప్రప్రథమ మరియు విరివిగా ఉపయోగింపబడుతున్న ప్రెషర్ కుక్కర్



ఎటు చూసినా దట్టమైన చీకటి. వాన చిక్కగా భూనభోంతరాలను ఏకం చేస్తూ కురుస్తూంది వీటితో పోటీపడ్తూ హోరుమని గాలి వీస్తూంది. అప్పుడు రాత్రి పది గంటలవుతూంది అదొక చిన్న ఊరు. కాని వ్యాపారానికి కూడలి అది. మంది తక్కువైనా డబ్బు బలం, దర్పం ఉన్నవాళ్ళు ఆ ఊరిలో ఉన్నారు బీదవారికన్న మధ్య తరగతి కుటుంబీకులే ఆ ఊరిలో హెచ్చుగా వున్నారు.

ఆ ఊరికి చివర్న ఊరికి తగలకుండ రెండు ఫర్లాంగుల దూరంలో ఓ పెద్ద తోటుంది. ఆ తోటమధ్యన ఓ పెద్ద ఇల్లుంది. ఆ ఇంటి మేడమీద కిటికీలన్నీ మూసి ఉన్నాయి. క్రింది భాగంలోని హాలులో గాజు కిటికీ తలుపులు మూసి ఉన్నాయి. లోపలమాత్రం వెలుగుతున్న ఒక్క ట్యూబులైటు కాంతి హాలంతట్నీ ఆక్రమించ డానికి ప్రయత్నిస్తూంది. ఆ కాంతికి సహాయ పడ్తున్నట్లు అప్పుడప్పుడు కన్నులు మిరుమిట్లు గొల్పేటట్లు మెరుపులు మెరుస్తున్నాయి.

మెరపుల కాంతిలో ఆ తోటంతా మునలి ముష్టిదాని తలలా ఎండిపోయి చిందరవందరగ సంస్కారహీనంగ కనిపిస్తూంది తోటచుట్టు ఉన్న కంచె ఏనాడో పోయింది. పూర్వమెప్పుడో ఉండిన ప్రహారిగోడ చాలచుట్టుగ నేలమట్టమై అక్కడ, అక్కడ ఇప్పుడుస్మృతిచిహ్నంగా మాత్రమే మిగిలిపోయింది. గేటు అంతా పోయి ఇప్పుడు ఇటు అటు రెండు స్తంభాలే మిగిలేయి. ఒక స్తంభంమీద పాలరాతి పలక ఉంది. దానిమీద ముత్యాల్లాంటి అక్షరాలతో 'ఆనందనిలయం' అని చెక్కబడుంది. ఆ భవనం వెనుక భాగం సరైన పోషణలేక క్రిందకు జారిపోయింది. మేడపైన మూడు గదులు మాత్రమే ఇప్పుడు మిగిలున్నాయి వర్షం అలా కుండపోతగా కురుస్తూనేఉంది.

ఆ తోట ముందునుంచే ఊరుకు కలిపే రోడ్డుంది. ఆ గేటుకు నూరు గజాల దూరంలో పరిసర పట్టణాలకు పోయే రహదారి ఉంది. ఆ మధ్య స్థలంలో ఆ ఊరిలోని ఓ ప్రముఖ వర్తకుని మామిడితోటుంది.

ఆ భవనంలోని హాలులో ఓ ప్రక్కగ ఓ పెద్ద డైనింగు టేబిలుంది. ఆ టేబిలుచుట్టు ఆ ఇంటి యజమాని భూషణం, అతడి భార్య విశాలాక్షి, పెద్దకూతురు లావణ్య, పెద్దకొడుకు సుకుమార్, చిన్నకూతురు వనజ, చిన్నకొడుకు గోపీనాథ్ కూర్చునిఉన్నారు. బయట చీకటి ఎంత దట్టంగా వుందో, వాళ్ళ హృదయాలలో అంతకన్న చిక్కగ విరాళ చీకట్లు వ్యాపించి ఉన్నాయి. ప్రతి ఒక్కరి



ముందు ఓ గాజుగ్లాసుండి టేబిలుపై ఓ కెటిల్లో వేడి టీ ఉంది

"విశాలా! మరి ఆలస్యం దేనికి గ్లాసుల్లో ఆ టీ పోసెయ్యి"

విశాలాక్షి యేడుస్తూ "నా చేతకాదండి - ఈ చేతుల్తో పిల్లల్ని ఆడిరచి, పెంచి పెద్ద చేసేను ఈ చేతుల్తోనే వాళ్ళను చంపలేనండి."

తల్లి యేడుపును చూడగానే పిల్లల కంటి వెంట నీరు కారజొచ్చింది

"విశాలా! నువ్వు అధైర్యపడి పిల్లల్ని అధైర్యపరుస్తున్నావు ఇట్లాంటి సమయంలో యెంతో గుండె నిబ్బరం ఉండాలి ఏమాత్రం ధైర్యాన్ని కోల్పోయినా అంతా అస్తవ్యస్తంగా అయిపోతుంది — కళ్ళు తుడుచుకో."

విశాలాక్షి పైటతో కళ్ళు ఒత్తుకుని వస్తున్న దుఃఖాన్ని మింగింది పిల్లలు నలుగురు కళ్ళు తుడుచుకున్నారు.

"సరే — మరి ఆలస్యంచేసి ప్రయోజనం లేదు. నేనే టీ పోస్తా," అని భూషణం లేచి ఆ కెటిల్‌లోని టీని ఆరు గ్లాసుల్లో పోసేదు తరువాత తన స్థానంలోకి వచ్చి కూర్చున్నాడు ఇంతలో ఆకాశం పెద్దగా ఉరిమింది కళ్ళు చెదరిపోయినంత మెరపు మెరసింది. ఆ భీషణ శబ్దానికి, ఆ మెరపు కాంతికి కొడుకు పదేళ్ళ గోపి భయపడిపోయి ప్రక్కన కూర్చున్న తండ్రి చేతిని పట్టుకున్నాడు.

"నాన్నా! భయమేస్తుందండి."

భూషణం విరక్తిగా నవ్వేసేడు.

"నాయనా గోపీ—ఈ సమయంలో భయమా! అన్నిటికి మనం అతీతులం కావాలి."

"ఏమండి—మరి మార్గమే లేదా? నాగురించి కాదండి — నా బాధంతా పిల్లల గురించేనండి."

"మళ్ళీ కథను మొదటికి తేకు. మీ కెవ్వరికి ఇష్టంలేకపోతే చెప్పెయ్యండి — నేనొక్కడినే నా త్రోవ నేను చూసుకుంటాను," అని చేతిలోకి గ్లాసును తీసుకున్నాడు.

"మీరు లేకుండా నేను బ్రతకలేనండి," అని విశాలాక్షి తన ముందున్న గ్లాసును చేతిలోకి తీసుకుంది.

"అమ్మా! నాన్నా! మీరిద్దరు లేకపోతే మాకూ ఈ బ్రతుకు వద్దు. మేమూ మీతోనే చచ్చిపోతాం. ఏ ఆనందం లేని ఈ పాపిష్టి ప్రపంచంలో బ్రతికేకన్న చావడం యెంతో మేలు," అని ఇరవై యేళ్ళ కొడుకు సుకుమార్ తన చెల్లెల్ని, తమ్ముడ్ని చూసి ఉద్వేగంతో అన్నాడు. లావణ్య, మిగతా ఇద్దరు చిన్నపిల్లలు కంటివెంట నీరు కారుస్తు "మేమూ మీతోనే చచ్చిపోతాం," అని అన్నారు. వాళ్ళు తమ ముందున్న గ్లాసులను అందుకున్నారు.

భూషణం అందరి ముఖాలు పరికించి చూసేడు — "అవును ఇట్లాంటి పరిస్థితులలో అందరు మరణించడమే మంచిది. వేరే మార్గం లేదు" అని మరోసారి అన్నాడు

"సరే — ఈ టీలో నేను ఏం కలిపేనో మీకు తెలుసు. మరణం బ్రతుకంత బాధకరంగా ముండదు. ఓ రెండు నిముషాలలో అందరం చనిపోతాం అందరం ఒక్కసారే త్రాగాలి — ఎందుకంటే ఏ ఒక్కరైన మిగతావారి చావు చూసి ధైర్యం పోగొట్టుకోవచ్చు. తను బ్రతికుండి తనవాళ్ళ చావు కళ్ళారా చూసిన తరువాత పడే యాతన చాల దుర్భరంగా ఉండొచ్చు. మీరంతా రడీయేనా?"

"ఏమండి — నాదో చిన్నమాట. చనిపోయే ముందు ఒక్క నిముషం యెదురుగానున్న ఆ వెంకటేశ్వరుని ఒచ్చే జన్మకైన మనకిట్లాంటి బ్రతుకును ప్రసాదించవద్దని ప్రార్థిద్దాం — తరువాత ఈ టీని త్రాగేద్దాం."

భూషణం ఉద్రిక్తుడయేడు — "ఏమిటీ దేముడ్ని ప్రార్థించడమా! నీకేమీ పిచ్చిపట్టలేదు కదా! ఇన్నాళ్ళు నువ్వు చేసిన పూజలన్ని ఏ గంగిలో కలిసేయి? దేముడు వచ్చి ఒక్కసారైన మనల్ని ఆదుకున్నాడా — చెప్పు? లేదు — దేముడు రాయే— అతడి హృదయము పాషణమే! అందుకే ఈ విషాదాన్ని చూడమనే ఆ వెంకటేశ్వరుని పఠాన్ని ఆ గోడనుండి తీయించేయలేదు చూడనీ — చూసి మనసార ఆనందించనీ!"

ఇంతలో కన్నులు పోయేటంత పెద్ద మెరపు మెరిసింది వెనువెంటనే చెవులు చిల్లుల పడేటట్లు మేఘాలు ఉరిమి దూరంగా ఓ పిడుగు పడింది. భయానికి గోపీ, వనజ ప్రక్కన కూర్చున్న తండ్రి, తల్లి చేతులు పట్టుకున్నారు

"చూసేరా, ప్రకృతే మనల్ని తొందర చేస్తూంది ఇట్లాంటి రాత్రి, ఇట్లాంటి అవకాశం మరి రాదు. సరే — నేను ఒకటి, రెండు, మూడు అని పదివరకు లెక్కపెడ్తాను. నేను అంకెలు లెక్కపెడ్తున్నప్పుడు మీరు గ్లాసులను నోటికి చేరువలో ఉంచుకోండి. కళ్ళు మూసుకుని ఉండాలి. నేను పది అనగానే టీని గబగబ ఏమీ మిగల్చకుండా త్రాగేయాలి — అంతే."

"నాన్నా! ఇలాంటి సమయంలో ఆ దేముడే మనింటికి వచ్చి మనల్ని చావనివ్వకుండాచేసి, మనల్ని మళ్ళీ బ్రతకనివ్వడానికి బోలెడన్ని వరాలిస్తే బాగుండును కదూ?" అని చిన్నవాడు గోపీ తన ఆశను వ్యక్తపరిచేడు

భూషణం విషాదంగా నవ్వేడు

"నాయనా గోపీ! దేముడనేవాడు ఉన్నాడా అన్న సందేహం నాకుంది దేముడే ఉంటే మనకీ పరిస్థితులను రానిచ్చేవాడా? అన్నిటికన్నా ఉత్కృష్టమైనది మానవజన్మంటారు — అట్లాంటిది ఇంత నికృష్టమైన బ్రతుకైపోవాలా? లేదు—దేముడు లేనేలేడు, మనల్ని ఆదుకోలేడు. మరి అట్లాంటి ఆశలు పెట్టుకోడం వఠి నిష్ప్రయోజనం. మరి ఆలస్యంచేసి మనస్సును చెదరగొట్టుకోవద్దు."

"నాన్నా — మీరు లెక్కపెట్టండి, మేమంతా సిద్ధమే," ఇరవైరెండేళ్ళ లావణ్య తండ్రిని హెచ్చరించింది.

"అయితే అందరు కళ్ళు మూసుకోండి — టీ ఉన్న గ్లాసుని చేతుల్లోకి తీసుకోండి ఒకటి— రెండు — మూడు — నాలుగు — అయిదు — ఆరు — ఏడు—" ఇంతలో వీధి తలుపును ఎవరో తొందరగా బాదుతున్నారు. ఆ హఠాత్ శబ్దానికి అందరు కండ్లు తెరిచేరు. చేతిలోని గ్లాసును టేబిలుమీద పెట్టేసేరు. అందరి చేతులు కాస్త వణకుతున్నాయి. భూషణం అందరివైపు చూసేడు. అందరూ వీధి ద్వారంవైపు చూస్తున్నారు. భూషణం మరి లెక్కపెట్టలేదు. ఏడుతో ఆపేసేడు.

"కళ్ళు తెరిచేరేం? గ్లాసుల్ని దించేసేరేం?" భూషణం కాస్త చిరాకుతో భార్యను పిల్లల్ని ప్రశ్నించేడు.

గోపీ వేలుతో ద్వారంవైపు చూపెట్టి —

"అదిగో నాన్నా దేముడే వచ్చేడు — తలుపు తట్టుతున్నాడు," అన్నాడు

అందరి కళ్ళు ఆ మాటకు ఆశతో మెరసేయి. మనస్సులో ఏదో కాంక్ష ఉద్భవించింది. భూషణం ధైర్యాన్ని కోల్పోతున్నాడు.

"ఎవరండి ఇంట్లో ఉన్నారు — త్వరగా తలుపు తెరవండి! ఈ గాలివానలో తడిసి

ముద్దయేను - తెరవండి,'' అని ఆ ఆగంతుకుడు తలుపును బాదుతున్నాడు

ఇంతలో భయంకరంగా ఆకాశం మళ్ళీ గర్జించింది భూషణం అందరివైపు ఒకసారి చూసి మెల్లగా లేచివెళ్ళి గడియతీసి వీధి తలుపుల్ని తెరిచేడు. గాలి, వానతోబాటు ఒక్క ఉదుటున లోనకు ప్రవేశించేడు ఓ యువకుడు భూషణం మళ్ళీ తలుపుల్ని వేసేసేడు

జీవిత మాధుర్యం

ఆ యువకుడు ఆ టేబిలుకు ఎదురుగా నిల్చుని, ఆ టేబిలు చుట్టూ కూర్చున్న మనుష్యు లందర్నీ వరుసగ చూసేడు. భూషణం, అతడి కుటుంబ సభ్యులు ఆ యువకుణ్ని ఆశ్చర్యంతో చూస్తున్నారు

''దృశ్యం చాల వింతగానుందే! ఎవరి ముఖాలలోను చిరునవ్వులేదు – ఏదో ప్రశ్న మాత్ర ముంది. ఇంతరాత్రప్పుడు అందరు యిక్కడ ఏం చేస్తున్నట్లు? అందరి ముందర గ్లాసు లున్నాయి. అదేదో వేడి పానీయమే అయ్యుండాలి– గ్లాసుల నుండి ఏదో వేడి ఆవిరి వస్తోంది. ఆ అమ్మాయి ఎంత అందంగానుంది! అబ్బా – ఆ కళ్ళు ఎంత చక్కనివి!'' ఆ యువకుడు మనస్సులో అనుకున్నాడు.

భూషణం ఆ ఆగంతకుణ్ని తేరిపార జూసి –
''ఎవరండి మీరు ? ఇంత రాత్రప్పుడు వచ్చేరేం?''

ఆ యువకుడికి ఇరవైయేడు సంవత్సరాల వయస్సు వుంటుంది చాల చక్కగా వున్నాడు. పొడవుగ, దృఢంగా, లేత గోధుమ ఛాయతో ఆరోగ్యంగ వున్నాడు అందరిమీద నుండి చూపుల్ని మరల్చి ఎదురుగా నిల్చున్న భూషణంని చూసేడు. భూషణం ముఖం యెంతో దైన్యంగా వుంది. జీవితంతో పోరాడి ఓడిపోయిన వ్యక్తిలా వున్నాడు.

''నేనండి? చెప్తాగాని ముందు దయచేసి నన్ను కూర్చోనివ్వండి. బయట చాలసేపు నిలబడి, నిలబడి కాళ్ళు లాగుతున్నాయి,'' అని ఎవ్వరు ఆహ్వానించకుండానే టేబిలు వద్దకు వెళ్ళి చివర వున్న కుర్చీలో కూర్చున్నాడు. భూషణం చేసేదేమీ లేక టేబిలుకు మరో చివరనున్న తన కుర్చీలో కూర్చున్నాడు.

''నా పేరు వినోదమూర్తి, గాని మావాళ్ళంత నన్ను వినోద్ అనే పిలుస్తారు. నాకు తండ్రి లేడు, తల్లి వుంది మాది హైద్రాబాదు నివాసం. నేనేదో పరదాకి నా మోటారుసైకిలు తీసుకుని ఇలా ఆంధ్రప్రదేశ్ అంతా చూద్దామన్న ఉద్దేశంతో బయలుదేరేను. అప్పుడే నేను బయలుదేరి ఇరవైరోజులైందిలెండి. మీ ఊరుకు పదిమైళ్ళ దూరంలో నుండగ ఈ పాడుగాలివాన మొదలైంది. మీ ఇంటికి అరమైలు దూరంలో నా మోటారు సైకిలు మొండికెత్తి ఆగిపోయింది ఓ అరగంట ఈ వానలోనే బాధపడ్డానుగాని అది బాగవలేదు ఆ మోటారుసైకిల్ని మెల్లగా తోసుకుంటు ఇలా ఈ చీకటిరాత్రిలో వస్తుంటే మీ ఇంటిలో వెలుగు అగుపించింది. ఆ మోటారుసైకిలుని రోడ్డు దింపి ఆ మామిడితోటలో వదిలేసి ఇలా మీ ఇంటి వైపుకు మెరపుల కాంతిలో త్రోవ చూసుకుంటూ వచ్చేను మీరు తలుపు తీయబట్టిగాని లేకుంటే ఈ నిశిరాత్రిలో ఏమైపోయుందునో - అంతా ఆ వెంకటేశ్వరుని కటాక్షం,'' అని గోడపైనున్న ఆ తిరుపతిదేముని పఠాన్ని చూస్తూ దండం పెట్టేడు.

''నేను చెప్పేనుకదు నాన్నా, ఆ దేవుడే ఇతణ్ని పంపించేడు,'' అని గోపీ ఆనందంగా వినోద్ వైపు చూసేడు.

''ఉష్ – మాట్లాడకు!'' అని తల్లి గోపీని మందలించింది

''సార్! మీరు మర్లోలాగనుకోకపోతే నాకూ ఓ కప్పు టీ పోస్తారా, చాలా చలిగానుంది,'' అని భూషణాన్నుద్దేశించి వినోద్ అన్నాడు

భూషణం అతనితోపాటు అందరు గతుక్కుమన్నారు ఒకరిముఖాలొకరు చూసుకున్నారు ఏం చెయ్యాలో తోచక

''అదేమిటండి మరి టీ లేదా? పోనీండి ఈ గ్లాసులోనిది ఓ గుక్క త్రాగనీండి,'' అని ప్రక్కనవున్న లావణ్య ముందున్న గ్లాసును అందుకోబోయేడు లావణ్య శరీరంలో గగుర్పాటు కల్గింది వెంటనే చెయ్యిజాచి ఆసరికే వినోద్ అందుకున్న గ్లాసును వంచేసింది. టీ టేబిలుమీద వలకిపోయింది

''అదేమిటండి విలువైన టీని వంపేసేరు?'' వినోద్ ఆశ్చర్యపోయేడు.

''అది – నేను త్రాగి వదిలేసిన టీ – ఎంగిలైపోయింది – అందుకే,'' వణకుతున్న కంఠంతో జవాబిచ్చింది

''అయ్యయ్యో నేను వచ్చి మీరందరు టీ త్రాగకుండ చేసినట్లున్నాను మరి టీ లేకపోతే సరిలేండి – ఇక మీరు మీ టీ పుచ్చుకోండి అనవసరంగ నా తొందరపాటువల్ల మీ టీ వలకిపోయింది.''

భూషణం అప్పటికి మేల్కొన్నాడు. అప్పటికి అతని దుస్స్వప్నం చదరిపోయింది.

''అరెరె – అదేమిలేదులెండి. ఈ గాలివాన వల్ల, ఈ ఉరుములవల్ల నిద్రపట్టక పిల్లలకి భయమంటే ఇక్కడ దీపం వేసుకుని కూర్చున్నాం. ఈ చలికి వేడి టీ త్రాగుతే బాగుంటుందని టీ పెట్టుకున్నాం – ఇంతలో మీరు వచ్చేరు. మీరు మాతో టీ పుచ్చుకుందురుగాని, ఎంతపాటి భాగ్యం గనుక,'' అని తొందరగలేచి అందరి గ్లాసులలోని టీని కెటిల్లో వంపేసి, ఆ కెటిల్‌లోని టీని కిటికీ తెరచి బయటకు వంపేసి తిరిగివచ్చి కెటిల్‌ను భార్య విశాలాక్షికి అందించేడు ఆరు గ్లాసులను చేర్చి లావణ్యకు ఇచ్చేడు.

ప్రేమ

నా కలనైనా నీ తలపే, కన్నులలో నీ రూపే,
కలుగును కదులును అనుదినము;
పారే ఏరులో, పాడే పక్షిలో,
పచ్చని చేలలో, విచ్చిన పూలలో,
ఓ నెచ్చెలీ! నీ సొగసే ఎగిసెను;
మల్లియలోని పరిమళము,
గులాబిలోని తోయగము,
నీవై నీదై నిలిచిపోయెను;
వెన్నెలలా చల్లని నీ మనసు,
తెలుగంత తీయని నీ మాట,
కలతలకు కరిగిపోని నీ మమత,
వలపుతో నిండిన నీ పిలుపు,
నిండు జాబిలిని బోలు నీ మోము,
నా ఆనందానికి ఆదర్శానికి మూలము

– రాము

''ఆ టీ చల్లారిపోయింది. కెటిల్ బాగా కడిగేసి కొత్తగ మళ్ళీ మంచి టీ పెట్టు అబ్బాయికిద్దాం అమ్మా! లావణ్యా ఆ ఎంగిలి గ్లాసులన్ని బాగా కడిగేసెయ్యి మళ్ళీ టీ త్రాగుదాం. వనజమ్మా గుడ్డ తెచ్చి ఆ టేబిలు వత్తు. సుకుమార్ లోనికి వెళ్ళి నా తెల్లపంచ, చొక్కా తెచ్చి ఆ అబ్బాయికివ్వు. తువ్వాలుకూడ తెచ్చియ్యి. వినోద్‌మూర్తిగారు – సారీ! మీకు మావాళ్ళను పరిచయం చెయ్యలేదు ఈమె నా భార్య విశాలాక్షి ఈమె నా పెద్దకూతురు లావణ్య ఇతడు నా పెద్దకొడుకు సుకుమార్. ఈమె నా చిన్నకూతురు వనజ. ఇతడు నా చిన్నకొడుకు గోపీనాథ్.''

''నమస్కారమండి.'' అందర్కి నమస్కారాలు చెప్పేడు.

''మీరు మీ తడిబట్టల్ని మార్చుకోడం మంచిది – లేకుంటే జబ్బుచేస్తుంది.''

''చాల థాంక్సండి.''

అందరు కొత్త ఉత్సాహంతో టేబిలువద్ద నుండి లేచేరు.

సుకుమార్ తెచ్చిచ్చిన తువ్వాలుతో తల ఒళ్ళు తుడుచుకుని, భూషణంగారి పంచను లుంగీలా కట్టుకున్నాడు, అతడి చొక్కాను వేసుకున్నాడు. ఈలోగా విశాలాక్షి మంచి టీని కాచి తెచ్చింది భూషణం ఏదో ఆలోచిస్తు టేబిలువద్దే కూర్చున్నాడు. ''తెగించి చేసిన యత్నం ఈవిధంగా విఫలమైంది. రేపటినుంచి ఎలా? ఈ అనుకోని అతిథి ఎందుకు వచ్చినట్లు? ఏమిటీ విధివైపరీత్యం?'' ఏవేవో ఆలోచనలతో భూషణం వేసారిపోతున్నాడు.

విశాలాక్షి తెచ్చిన టీని భూషణం, అతడి భార్య, పెద్దకొడుకు, వినోద్ మాత్రమే త్రాగేరు. మిగతా పిల్లలు మరి త్రాగాలని లేదన్నారు.

''సార్! దయచేసి నన్నీ రాత్రికి యిక్కడే వుండనిస్తే మీకు నేను చాల కృతజ్ఞతలు చెప్పుకుంటాను. ఈ రాత్రి వర్షం తగ్గేటట్లు లేదు – నన్నేం చెయ్యమన్నారు?''

భూషణం భార్యవైపు చూచేడు విశాలాక్షి వినోద్‌వైపు తిరిగి –

''అలాగే బాబూ – ఈ రాత్రికి యిక్కడే వుండిపో, రేపు వెళ్ళవచ్చులే. ఏమైన తినివచ్చావా లేక వంటచెయ్యమన్నావా – చెప్పు.''

''ఏమి వద్దండి. ఎనిమిదిగంటలకే ప్రక్క ఊరులో భోజనంచేసి బయలుదేరేను. త్రోవలో ఈ గాలివానవల్ల చిక్కిపోయేను. రేపు నా బాగ్‌లోని తడిసిన నా బట్టల్ని ఆరవేసుకున్నాక వెళ్ళిపోతానండి.''

ఆ జవాబుతో విశాలాక్షి ఏదో బరువు దిగినట్లు నిట్టూర్చింది. అప్పుడు భూషణం ద్వారానికి దగ్గరలో గోడవార వినోదమూర్తి పెట్టిన పెద్ద ఎయిర్‌బాగ్‌ను చూచేడు. బాగు నుండి నీరు కారుతుంది.

''అవును బాగు బాగా తడిసిపోయింది. రేపు మీ బట్టల్ని వర్షం తగ్గిపోగానే ఆరవెయ్యొచ్చు విశాలా పన్నెండు కావస్తుంది పోయి పడుకో. పిల్లలూ మీరు మీ గదుల్లోకి పోయి పడుకోండి, రేపు మాట్లాడుకోవచ్చు. నాయనా సుకుమార్! నువ్వెళ్ళి మేడమీదున్న ఆ మూడో గదిని ఇతనికి ఏర్పాటుచెయ్యి. నేను క్రిందనున్న గదిలో పడుకుంటాలే''

విశాలాక్షి హాలుకి ఎడం ప్రక్కనున్న గదిలోనికి వెళ్ళిపోయింది. పిల్లలు మేడమీదకు హాలులోనున్న మెట్లమీదుగ వెళ్ళేరు. వినోద్ వెళ్ళిపోతున్న లావణ్య సోయగాన్ని అలాగే చూస్తుండిపోయేడు. పదినిముషాల తరువాత సుకుమార్ తిరిగి వచ్చేడు భూషణం కుర్చీలోనుండి లేస్తూ –

"వినోదమూర్తిగారు — మీరు వెళ్ళి మేడమీద పడుకోండి, చాలా రాత్రయింది. మీరు ప్రయాణం చేసి అలసివుంటారు. సుకుమార్ అతనికి ఆ గదిని చూపించు."

వినోద్ లేచి తన ఎయిర్‌బాగ్‌ని తీసుకుని — "చాలా థాంక్సండి — గుడ్‌నైట్," అని చెప్పేసి సుకుమార్ వెంట మెట్లెక్కి మేడమీదకు వెళ్ళేడు

భూషణం నిట్టూర్పు విడచి పడుకుందుకు భార్య వెళ్ళిన గదికి, హాలులోని లైటుని ఆర్పేసి వెళ్ళేడు ఆసరికి విశాలాక్షి సన్నగా ఏడుస్తూంది భూషణం ఆమెను చేరి, "పిచ్చిదానా — ఎందుకా ఏడుపు. ఎలా జరుగనున్నదో అలాగే జరుగుతుంది. ఈ రాత్రి మనం చనిపోయేయోగం లేదు — అంతే. రేపు మళ్ళీ అందరం చేరి ఆ విషయం చర్చించుకుని మళ్ళీ ఓ నిర్ణయం తీసుకుందాం. ముందీ అతిథిని వెళ్ళనీయ్. ఏడవకు — నిద్రపో," అని ఆమెను ఓదారుస్తు తను నిద్రపోయేడు. నరాల వత్తిడి సడలిపోగానే కల్గిన రియాక్షను ఆమె ఏడుపు ఆ చీకటిరాత్రిలో పైన వర్షం భోరుమని అలా కురుస్తూనేవుంది.

వినోదమూర్తికి గదిని చూపించి, సుకుమార్ ఎదురుగానున్న తన గదిలోకి పోయేడు మేడమీద మెట్లెక్కగానే ఓ విశాలమైన వరండా వస్తుంది ఆ వరండాకు ఇటు అటు రెండేసి గదులున్నాయి ఒక గదిలో మొగపిల్లలిద్దరు, దాని ప్రక్కనున్న గదిలో ఆడపిల్లలిద్దరు పడుక్కున్నారు. వరండాకు అటువైపున్న గదిని వినోదమూర్తికిచ్చేరు ఆ ఇంటి యజమాని, భార్య ఎప్పుడేనా ఆ గదిలో పడుకున్నా, సాధారణంగా క్రింది భాగంలోని గదిలో పడుక్కుంటారు ఆ గదిని ముఖ్యంగ అతిథులకోసం వాడేవారు. గదులకు ముందుగా వెడల్పుగానున్న మరో వరండా ఉంది ఆ వరండాలో కూర్చుంటే ఇంటిముందున్న తోట, దూరంగ నున్న మామిడితోపు పగటిపూట బాగా కనిపిస్తాయి మునుపెప్పుడో ఆ మేడ వెనుక భాగాన, అంటే మెట్లెక్కగానే వచ్చిన హాలుకు ఎడంవైపుకు, మరో రెండు పెద్ద గదులుండేవి కాని ఇప్పుడా భాగం కూలిపోయి, క్రిందనున్న భాగంతో శిథిలావస్థలో ఏకమైంది

వినోద్ గదిలో ఓ కర్రమంచం, దానిపైన ఎలుచని పరుపు, ఒకటి రెండు చిరుగులతోనున్న ఓ తెల్లని దుప్పటి వేసుంది. గదికి ఓ వారగ కిటికీ దగ్గర ఓ టేబిలు, దానిముందు ఓ కర్రకుర్చీ ఉన్నాయి గోడకు బట్టలు పెట్టుకునేందుకు ఓ చిలకకొయ్యుంది గదికి మరో మూల ఓ చిన్న స్టూలు, దానిపైన ఓ కంచుచెంబు, ఓ గాజుగ్లాసు మంచినీళ్ళు త్రాగేందుకు పెట్టిఉన్నాయి గదిలో ఇతర్రా మరేసామాను లేదు గోడలు వెల్లలేక వెలవెలబోతున్నాయి. నేలమీద గచ్చు అక్కడక్కడ పోయుంది ఆ కర్రకుర్చీకి ఒక చెయ్యి విరిగుంది పైనుంచి వ్రేలాడుతున్న ఎలక్ట్రిక్ దీపం లాంతరు షేడు ఏనాడో విరిగిపోయి స్మృతిచిహ్నంగ ఓ చిన్న ముక్క మాత్రం హోల్డరుని పట్టుకుని మిగిలుంది అంత పెద్ద గదికి వెలుతుర్ను పూర్తిగా ఇవ్వలేని సంభైనాట్ల బల్బు వెలుగుతూంది

జీవిత మాధుర్యం

వినోద్‌కి ఏమిటో అంతా అయోమయంగా వుంది అంత పెద్ద ఇంట్లో ఈ బీదరికమేమిటి ఆ పెద్దమ్మాయి కట్టుకున్న చీర మాసిపోయి, రెండు మూడు చిరుగులతో వుండడం తను చూసేడు తను తొడుక్కున్న భూషణంగారి చొక్కా చాల పాతదే. గట్టిగా లాగుతే చిరిగే టట్లుంది. ఆ తెల్లపంచలోనీ రెండు మూడు చిరుగులున్నాయి. మనుష్యులంతా అందంగా, హుందాగా వున్నారు — గాని ఏదో దైన్యత, భీతి వాళ్ళ ముఖాల్లో ద్యోతకమౌతూంది వినోద్ అదే ఆలోచిస్తున్నాడు.

బాత్‌రూమ్‌లోకి వెళ్దామని వినోద్ గది బయటకు వచ్చేడు. వెళ్తుంటే ఎదురుగానున్న గదిలోంచి సన్నగా ఏడుపు వినవచ్చింది వినోద్ గది తలుపు వద్దకు వెళ్ళి వింటున్నాడు. పెద్దమ్మాయి ఏడుపు వినవచ్చింది. ఇంత రాత్రప్పుడు ఎందుకు ఏడుస్తున్నట్లు? ప్రస్తుతం

త్వరలో

ప్రారంభం!

"కోటిగాడు"

కె. రామలక్ష్మి

సీరియల్

ఆ ప్రశ్నకు జవాబు వెతకడం మంచిదికాదని, వినోద్ బాత్‌రూములోకి వెళ్ళివచ్చి, తన గదిలోని లైటు ఆర్పేసి మంచంమీద పడుకుని సిగిరెట్టు కాల్చుకుంటు ఆలోచిస్తున్నాడు.

ఆ టీ అంతా చల్లారిపోయిందని భూషణంగారు వలకపోసినప్పుడు తను చూసేడు ఆ టీ నుండి ఆవిరి వస్తూంది. వాళ్ళు త్రాగుతున్న టీ వాళ్ళకు ఎంగిలి ఏమిటి? తను గ్లాసును అందుకోగానే ఆ అమ్మాయి లావణ్య అంత భయపడిపోయిందేమి? ఆమె తన చేతిని పట్టుకున్నప్పుడు కనిపెట్టేడు, ఆమె చెయ్యి వణకుతుండం అది భయమా? సిగ్గా? ఎంత మృదువైన చెయ్యి! ఆమె తాకినచోట తన చేతిని వినోద్ చిరునవ్వుతో ముద్దుపెట్టుకున్నాడు అన్నట్లు ఆ చిన్నబ్బాయి గోపీ ఏమిటన్నాడు — "నేను చెప్పేనుకదా నాన్నా — ఆ దేముడే ఇతడ్ని పంపించేడు" ఆ మాటలు ఆ చిన్నకుర్రాడు ఎందుకన్నట్లు దేముడి సహాయం కావల్సిన స్థితిలో వీళ్ళున్నారా? చిన్నపిల్లలు సాధారణంగా అబద్ధాలాడరు వాళ్ళ అమాయకపు మాటల్లో ఎంతో వాస్తవం దాగుంటుంది

సరే నిజమేదో రేపు తెల్సుకోవాలి. ఆ గోపీ ఆశను తను వ్యర్థంచేయకూడదు. ఇందులో తన స్వార్థం లేకపోలేదు అదే లావణ్య! ఆహా ఎంత చక్కని పేరు! ఎంత మృదువైన చెయ్యి.. ఎంత చక్కని కళ్ళు...

వినోదమూర్తి మెల్లగ నిద్రలోకి జారుకున్నాడు.

2

వినోద్ నిద్ర నుండి లేచేసరికి ఏడుగంటలు దాటింది. వాన వెలసిందిగాని మబ్బులు పూర్తిగా చెదరిపోలేదు. వినోద్ ముఖం కడుక్కుని స్నానంచేసి తన బాగులో నుండి బట్టలన్ని తీసి అందులో కాస్త పొడిగానున్న ఒక పంట్లాం, చొక్కా తీసుకుని మిగతా బట్టల్ని ఆ గదిలో ఆరవేసి డబ్బున్న పర్సును జేబులో పెట్టుకుని క్రిందకు దిగేసరికి అందరు కాఫీ త్రాగేసి వినోద్‌కోసం ఎదురుచూస్తున్నారు. అందరి ముఖాల్లో ఏదో వింత కాంతి వెలుగుతూంది. పీడకల అనంతరం తెలివి వచ్చేసరికి కలిగే రిలీఫ్ వాళ్ళ ముఖాల్లో ద్యోతకమవుతూంది.

వినోద్ కాఫీ త్రాగేసి మరోసారి వాళ్ళందర్కి తన కృతజ్ఞతలు తెలిపేడు.

"బాబూ — రాత్రి బాగా నిద్రపట్టిందా?" విశాలాక్షి ప్రేమతో అడిగింది.

"తల్లిలా మీరు ఆదరించినప్పుడు, హాయిగా నిద్రపట్టక ఏంచేస్తుందండి నా బడలికంతా పోయింది."

"మీ మోటారుసైకిలు తెచ్చుకుంటారా? ఆ తోటలో అలా వుండిపోతే ఎవరైన పట్టుకుపోగలరు," భూషణం హెచ్చరించేడు.

"అలాగే ఇప్పుడే తెస్తాను. చూడండిసార్ — మీరు పెద్దవారు, మీ పిల్లల్లాంటివాడినైన నన్ను 'మీరు — అండి' అంటే నాకేమిటో కష్టంగా వుంటుంది. మీరుకూడ అమ్మగారిలా ఆప్యాయంగా 'బాబు — నువ్వు' అని సంకరిస్తే చాలు, సంతోషిస్తా."

భూషణం గతుక్కుమన్నాడు. 'ఏమిటీ యువకుడు — ఎందుకు తమకు సన్నిహితుడిగా కావాలని ప్రయత్నిస్తున్నాడు? తమ పరిస్థితులు తెలియక అలా అనేస్తున్నాడు — తెలుస్తే త్వరగా ఇక్కడనుండి పారిపోడూ! తమంతా మృత్యుగృహం నుండి ఒక్క క్షణం వ్యవధిలో తప్పించుకున్నవారని ఇతడికి తెలియదే! ఇతడు త్వరగా పోయి, తమను తమ ఖర్మకు వదిలేస్తే బాగుండును. ఇతడ్ని త్వరగా పంపేయడం యెలా?'

వినోద్ గుమ్మం దిగగానే గోపీ కనుపించేడు తోటలో ఎంత నీరు నిలచిందో చూస్తూ నీళ్ళలో నడుస్తూ ఆనందిస్తున్నాడు గోపీ.

"గోపీనాథ్! ఇలా నాతో వస్తావా, మోటారు సైకిలుని తీసుకునివద్దాం," వినోద్ గోపీని పిలచేడు.

"ఓ — పదండి తీసుకునివద్దాం. నాకు నీళ్ళలో నడవడమంటే బలే సరదా."

గోపీ ఆనందంతో నీళ్ళను పాదాలతో తన్నుకొడుతూ వినోద్ వెంట బయలుదేరేడు. దూరంగా మామిడిచెట్టు దాపున ఉంచిన మోటారుసైకిలు అలానే ఉంది సైడు పెట్టెలో తాళంవేసి ఉంచిన వస్తువులు అలానే ఉన్నాయి తాళం యెవ్వరూ తీయలేదు ఆ చెట్టుకు దగ్గరలో

ఓ బండరాయుంది. రాత్రి వీచిన గాలికి రాలిన ఆకులు, విరిగిన కొమ్మలు చుట్టు పడున్నాయి ఆ రాతిమీద వినోద్ కూర్చున్నాడు. అప్పుడే మేఘాలమధ్య సందు చేసుకుని సూర్యకిరణాలు విస్తరిస్తున్నాయి. వాతావరణం ఆహ్లాదకరంగా నుంది. వేడి కాఫీ త్రాగిన తరువాత వినోద్ సిగిరెట్టు కాల్చలేదు. ఎందుకో ఇంట్లో అందరి ముందర సిగిరెట్టు కాల్చడం అంత సభ్యత కాదని వినోద్ కాల్చలేదు. ముఖ్యంగా భూషణంగారిని, విశాలాక్షిగారిని చూస్తుంటే వినోద్‌కి ఓ రకమైన పూజ్యభావం కలుగుతూంది.

సిగిరెట్టు ముట్టించి, విలాసంగా పొగ వదలుతూ గోపీని పరీక్షగా చూసేడు. కుర్రవాడు తెల్లగా అందంగా ఉన్నాడు గాని సన్నంగా సరైన పోషణ లేక చిక్కిపోయేడు.

"గోపీ! నేనో విషయం అడుగుతాను చెప్తావా ?"

"అడగండి — ఏమిటది ?"

"నేను రాగానే మీరంతా అలా ఆశ్చర్యపోయేరెందుకు ? అంత రాత్రప్పుడు టీ ఎందుకు త్రాగుతున్నారు ? నేను టీ అడగ్గానే మీ నాన్నగారు ఆ టీని బయటకు ఎందుకు పారపోసేరు ? నన్ను చూసి నువ్వు 'దేముడే పంపించేడు' అని ఎందుకు అన్నావు చెప్పు. మీ అందరి కళ్ళలో ఏదో భయం కనుపించిందే, ఎందుకని?"

గోపి ఇన్ని ప్రశ్నలతో తికమకపడిపోయేడు — "అదాండి — ఎవ్వరికి చెప్పకూడని సంగతండి — గాని మిమ్మల్ని దేముడు మమ్మల్ని కాపాడమని పంపించేడు గనుక మీకా రహస్యం చెప్తాను. మరి మీరెవ్వరికి చెప్పనని ఒట్టువెయ్యండి ముఖ్యంగా మా నాన్నగారికి చెప్పకూడదు నేను మీకు చెప్పానని"


"అలాగేనయ్యా — ఇదిగో ఒట్టువేస్తున్నాను. మా గోపీనాథ్ నాకు చెప్పే రహస్యం ఎవ్వరికి చెప్పను. ముఖ్యంగా వాళ్ళ నాన్నగారికి తెలియనివ్వను అలా నేను ఎవ్వరికైన చెప్తే నా మోటారుసైకిలుని దొంగలెత్తుకొనిపోవుగాక. సరేనా? యిలా వచ్చికూర్చుని సంగతేమిటో చెప్పు."

గోపీ వచ్చి ఆ బండరాయిమీద వినోదమూర్తి ప్రక్కన కూర్చున్నాడు


"మా నాన్నగారు మేము ఒకప్పుడు చాల డబ్బున్నవాళ్ళం మంచిబట్టలు కట్టుకుని, మంచి తిండి తింటు హాయిగా వుండేవాళ్ళం. ఇవన్నీ మా ఇంట్లో అనుకుంటుంటే నేను తెల్సుకున్నానుమండి నేను చిన్నపిల్లాడుగా నున్నప్పుడు మా నాన్నగారు వ్యాపారంలో చాల నష్టపోయి అప్పులు చేసేసేరు. అక్కడనుండి ఆ ఇంటిమీద, ఆ తోటమీద చాల అప్పులు చేసేసేరు. మా రైసుమిల్లును అమ్మేసేరు. మెల్లమెల్లగా ఇంట్లోని ఖరీదైన వస్తువుల్ని, మా అమ్మ, అక్కయ్యల ఒంటిమీదున్న నగలను పై ఊరికి తీసుకునివెళ్ళి అమ్మేసేరు అన్నయ్య బి. ఏ పాసయినాఉద్యోగం దొరకలేదు. అక్కయ్య ఇంటరు పాసయిందిగాని ఉద్యోగము కాలేదు. పెండ్లి కాలేదు అప్పుల బాధ ఎక్కువైపోయింది.

ఆఖరికి మా తిండికి కూడ డబ్బులేకుండా పోయింది నిన్నను మేమెవ్వరము తిండేతినలేదు రాత్రి నాన్న ఏదో కాస్త డబ్బు తెస్తే అమ్మ కొంచెం ఉప్మాచేసి అందరికి పెట్టింది. త్రాగడానికి పాలు ఇచ్చింది మరి బ్రతుకలేం గనుక అందరము గౌరవంగా చచ్చిపోదామనుకున్నాం ముందు మా నాన్నగారు చచ్చిపోతానన్నారు అతనితో మా అమ్మ చచ్చిపోతానంది మా అమ్మ నాన్న లేకుండ మేమెవ్వరం బ్రతుకలేం గనుక మేమూ చచ్చిపోదామనుకున్నాం మా నాన్నగారు ఏలూరు నుంచి రహస్యంగా ఏదో విషం తెల్లగా పౌడరులాగుంది తెచ్చేరు. దానిని టీలో కలిపి, ఆ టీని మా అందరికి గ్లాసుల్లోపోసి ఇచ్చేరు.

మా నాన్నగారు ఒకటి, రెండు, మూడు అలా పదివరకు అంకెలను లెక్కపెడ్తామన్నారు. మమ్మల్నందర్ని కళ్ళుమూసుకోమన్నారు పది అనగానే ఒక్కసారే ఆ విషమున్న టీని త్రాగేయమన్నారు అలా అందరం నిర్ణయించుకున్నాం. అప్పుడు నేనన్నాను — "ఆ దేముడే మనింటికి వచ్చి ఆ సమయంలో మమ్మల్ని చావనివ్వకుండాచేసి మామూలుగా బ్రతకనివ్వడానికి బోలెడన్ని వరాలిస్తే ఎంత బాగుండును" అని మా నాన్నగారు ఏడు వరకు లెక్కపెట్టేసరికి మీరు వచ్చి మమ్మల్ని రక్షించేరు అందుకే మిమ్మల్ని ఆ దేముడే పంపేడన్నాను. మీరు మరికాస్త ఆలస్యం చేసుంటే మేమంతా చచ్చిపోయుందుము" [ఇంకా వుంది]



® is the Registered trademark of Reliance Textile Industries Ltd.


విమల్

1978 - 1979

1977 కన్నా 1978 లో చిత్ర నిర్మాణ సంఖ్య మరింత పెరిగింది. కలర్ స్కోప్ హంగులపై మోజు తారాస్థాయికి చేరింది. కథాబలం లేని భారీ తారాగణం గల బిగ్ బడ్జెట్ చిత్రాలు చాలావరకు దెబ్బతిన్నాయి. తారాబలం లేని లోబడ్జెట్ (నలుపు–తెలుపు) చిత్రాలు "సీతామాలక్ష్మి, మరో చరిత్ర, బొమ్మరిల్లు" వసూళ్ళు బాగా రావడంతో ఇప్పుడు నిర్మాతలందరూ తారాబలం కన్నా కథాబలం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. 1979 లో స్కోప్ంలాంటి భారీ హంగుల చిత్రాలు చాలావరకు తగ్గవచ్చు.



'పొంగే వయసు'లో సత్యకళ, శ్రీశైల

జి. ఏ. జి. పేజీ

కొత్త చిత్రాలు

నిర్మాత డి. రామానాయుడు సోదరుడు డి. రామమోహనరావు నిర్మాతగా కొమ్మూరి సాంబశివరావు నవల "ఒక చల్లని రాత్రి"ని వెంకటలక్ష్మి ప్రొడక్షన్స్ పతాకంలో తెరకెక్కిస్తారు. జనవరి 24న షూటింగ్ ప్రారంభమై ఒకే లొకేషన్‌లో ఒకే షెడ్యూల్‌లో 30 రోజులలో పూర్తవుతుంది. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. మహదేవన్ సంగీత దర్శకుడు. కె. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. కె. వాసు దర్శకుడు. నిర్వహణ : జి. రాజేంద్రప్రసాద్. కలర్ చిత్రం.

శోభన్‌బాబు, జయప్రద నాయకా నాయికలుగా యార్లగడ్డ లక్ష్మయ్యచౌదరి నిర్మించే వర్ణ చిత్రానికి బోయిన సుబ్బారావు దర్శకుడు. ఏప్రిల్, మే, జూన్ మాసాలలో షూటింగ్ జరుగుతుంది. చక్రవర్తి సంగీత దర్శకుడు. నేషనల్ పిక్చర్స్ బానర్‌లో ఈ చిత్రం తయారవుతుంది.

శ్రీకాంత్ నహతా నిర్మించే శ్రీకాంత్ పిక్చర్స్ వర్ణ చిత్రంలో కృష్ణంరాజు, లత ప్రధాన పాత్రధారులు. భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణల కర్త. శ్రీకాంత్ ఛాయాగ్రాహకుడు. సత్యం సంగీత దర్శకుడు. ఎస్. డి. లాల్ దర్శకుడు.

హనుమాన్‌ప్రసాద్ దర్శకత్వంలో అప్పారావు నిర్మించే వి. కె. ఫిల్మ్స్ "ఛాయ"లో సత్యేంద్ర కుమార్, రూప ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. పరుచూరి రచయిత. సత్యం సంగీత దర్శకుడు.

కృష్ణంరాజుతో ఎం. ఎస్. కోటారెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. నాగేశ్వరరావు నిర్మించే నవజ్యోతి పిక్చర్స్ వర్ణ చిత్రానికి జంధ్యాల స్క్రిప్టు రాస్తున్నారు. చక్రవర్తి సంగీతమిస్తారు.

యు. ఎస్. ఆర్. మోహనరావు నిర్మించే సీతారామా ఆర్ట్ పిక్చర్స్ చిత్రానికి కొమ్మినేని శేషగిరిరావు దర్శకుడు. చంద్రమోహన్, సత్యనారాయణ, మాధవి, హలం వగైరా తారాగణం. జంధ్యాల మాటలు, జె. వి. రాఘవులు సంగీతం, మోహన్‌కృష్ణ ఛాయ, శిల్పం వాలి నిర్వహిస్తారు.

ఏది ముందు రిలీజ్ ?

దర్శక నిర్మాత భీమ్‌సేన్ "దూరియాన్" హిందీ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయాలనుకున్నాడుగాని, నాయిక షర్మిలాటాగూర్ ఇంతలో గర్భవతి అయిపోవడంతో విడుదల తేదీని వాయిదా వేసుకోవలసివచ్చింది. "ముందు ఆమె బిడ్డ రిలీజ్ అయితేగాని, నా పిక్చర్ రిలీజ్ అయ్యేలాలేదు," అని వాపోయాడట భీమ్‌సేన్.





'వియ్యాలవారి కయ్యాలు'లో కృష్ణ, నాగభూషణం, సూర్యకాంతం, జయప్రద

"ఇద్దరూ అసాధ్యులే"లో వలలో పడ్డ వనిత

పట్నం నుంచి వచ్చిన హేమ (గీత) షికారుకి అడవిలోకి వెళ్ళగా ఓ చిరుతపులి ఆమె వెంట పడింది. తప్పించుకోబోయిన హేమ చివరికి ఓ వలలో చిక్కుకుంది. ఫారెస్టు హంటర్ ప్రకాష్ ఆమెను విడిపించాడు. కృతజ్ఞత చెప్పకపోగా "నువ్వెవరు ? ఎందుకు వలేశావు ? చిరతపులిని ఎందుకు తోలావ్ ?" అని అడిగింది హేమ.

"వలేసింది నీకోసంకాదు; జంతువులకోసం," అన్నాడు ప్రకాష్ (కృష్ణ)

"ఏమిటీ? నేను జంతువునా ?"

"ఆహా! నేను జంతువులకోసం వేశాను వల. అందులో నువ్వు పడ్డావ్. అవునూ — ఆకాశంలోంచి అప్సరసలా ఊడిపడ్డావ్. రంభవా? మేనకవా ? వుండేది ఎక్కడో చెప్తే, జీప్‌లో పంచేస్తాను."

"నువ్వేం దింపనవసరంలేదు. వచ్చినదారినే వెళ్ళగలను. నాకా మాత్రం ధైర్యం వుంది."

"ఆడపిల్లకు ధైర్యం ఎక్కువయితే— అందం తక్కువవుతుంది."

"ఆ రెండూ పూర్తిగా వున్నవాళ్ళను నువ్వింతవరకు చూడలేదనుకుంటాను ?"

"సర్పాపూర్ అడవిలో చిత్రీకరించిన పై సన్నివేశాన్ని డైరెక్టర్ కె. ఎస్. ఆర్. దాస్ మూవియోలాలో చూపించారు. పి. శశిభూషణ్, కె. డి. ప్రసాదరావు నిర్మించిన శ్రీ సారథి స్టూడియోస్ సినిమాస్కోప్ వర్ణ చిత్రం అతిత్వరలో విడుదలవుతుంది. త్రిపురనేని మహారధి రచన, సత్యం సంగీతం, ఎస్. ఎస్. లాల్ ఛాయ యితర ఆకర్షణలు.

ముత్తయిదువలో అనురాగాన్ని మించిన భయం

బ్రతుకు దుర్భరమైన సుధ (జయచిత్ర)ను తోటలోకి రమ్మని ఉత్తరం రాశాడు రవి (కృష్ణ). గాఢమైన అనురాగం ఇద్దరి హృదయాలలో గూడుకట్టుకున్నా — రవిని చూడాలని మనసు తహతహలాడుతూన్నా తోటలోకి వస్తూనే సుధ బాధతో "చూడండి...ఇంకెప్పుడూ ఇలా ఉత్తరాలు రాసి — నన్ను చూడాలని వచ్చి నా పరువు తీయకండి," అంది.

"ఇందులో పరువుతియ్యడానికి ఏముంది, సుధా ! నిన్ను నేను ప్రేమించాను "

"ప్రేమించాను — ప్రేమించాను అని ఎందుకు నన్ను వేధిస్తారు ? పెళ్ళి కావలసిన పిల్ల ఇంట్లో వుంది. మనిద్దరినీ ఇలా చూస్తే ఏమనుకుంటారు? అక్కవల్ల చెల్లెలి పెళ్ళి పాడైందని అనుకోరూ ? మీ ప్రేమ నిజమైతే ఇక్కడ్నించి వెళ్ళిపొండి."

అర్థంచేసుకున్న రవి విషాద మందహాసంతో "సుధా ! నన్ను పంపించేది నువ్వుకాదు. నీలో అణగివున్న అనురాగం, అంతకుమించిన భయం... అంతే, సుధా, అంతే !" అంటూ భారంగా అంగలువేస్తూ వెళ్ళిపోయాడు.

ఎ. సి. త్రిలోక్‌చందర్ దర్శకత్వంలో జి. వెంకటరత్నం నిర్మించే ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ "ముత్తయిదువ" వర్ణ చిత్రం షూటింగ్ చాలావరకు పూర్తయింది. అప్పలాచార్య మాటలు, మహదేవన్ సంగీతం, విశ్వనాథ్‌రాయ్ ఛాయ గల ఈ చిత్రానికి పి. బ్రహ్మానందరావు సహదర్శకుడు.

ఏడడుగుల అనుబంధంలో తెగని సంబంధం

రాజేశ్వరీదేవి అపరిమితమైన ఆందోళనతో మేడమీదికి వచ్చి, "ఏమండీ ! ఎంత ఘోరం జరిగిందో చూశారా ? అగ్నిసాక్షిగా చేసుకున్న భార్య కింత ద్రోహం చేసే పాషండుడెక్కడైనా ఉంటాడా ? ఇంటికొచ్చి తల్లీ తండ్రీ ముఖమైనా చూడకుండా వెళ్ళిపోతాడా ?" అంటూ బావురుమంది.

"ఏమిటీ ! రఘు వచ్చాడా ? ఎప్పుడొచ్చాడు ? అలిగి చెప్పకుండా ఇంట్లోంచి వెళ్ళిపోయినవాడు మళ్ళీ ఈ గడపలో కెలా అడుగు పెట్టాడు ?" అన్నాడు రామేశ్వరప్రసాద్ ఉద్వేగంతో.

"మీరెంతో గొప్పగా చెప్పకునే ఈ ఇంటి పరువు ప్రతిష్ఠల్ని ఒక్క సంతకంతో మట్టిపాలు చేశాడండి. లక్ష్మి చేత విడాకులమీద సంతకం చేయించుకు వెళ్ళిపోయాడు."


"ఒట్టి సంతకాలతో కొట్టుకుపోయే అనుబంధం కాదిది. జన్మజన్మల సుకృతం లక్ష్మిని మన కోడల్నిగా చేసింది. ఈ ఇంటి వెలుగును ఆరిపోనీయను. వాడెక్కడున్నా మన లక్ష్మి సౌభాగ్యాన్ని చెయి చాచి అర్థిస్తాను నా స్వార్థాన్ని కోడలుపాలిటి శాపంగా మారనివ్వను."

ప్రభాకరరెడ్డి, కృష్ణకుమారి ఓదార్యంతో పూర్తయిన ఈ సన్నివేశం బాబా ఇంటర్నేషనల్ వారి "ఏడడుగుల అనుబంధం"లోనిది. మద్దిపట్ల సూరి రచయిత. దేవరాజ్ ఛాయాగ్రాహకుడు. దీపక్ దర్శకత్వంలో కాళంగి వెంకటేశ్వరరావు నిర్మాత.

విదేశ ఖ్యాతి నార్జించిన కళాతపస్వి బాపు

విఖ్యాత చిత్రకారుడు, చిత్రదర్శకుడు బాపు లండన్ చలనచిత్రోత్సవాలకు హాజరై, చికాగో, లండన్, జర్మనీ దేశాలలో పర్యటనానంతరం డిసెంబర్ 11 న మద్రాసుకు తిరిగి వచ్చారు. ఆయన దర్శకత్వంలో పింజల ఆనందరావు నిర్మించిన "సీతా కల్యాణం" నవంబర్ 25 న చికాగోలో, నవంబర్ 28 న లండన్‌లో (ఒకేరోజు రెండుసార్లు (ప్రత్యేకంగా) ప్రదర్శింపబడి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. పత్రికలు ఎంతగానో ప్రశంసించాయి. డిసెంబర్ 7 న లండన్ నేషనల్ థియేటర్‌లో బాపు చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.

'ఊర్వశి నీవే నా ప్రేయసీ'లో సుభాషిణి



సినిమా విశేషాలు



'శివకేశవులు'లో చంద్రమోహన్, ప్రభ

భావనారాయణ పునఃప్రవేశం

గౌరీ కంబైన్స్ అధినేత శ్రీ ఎస్. భావనారాయణ ... జనానికి ఏం కావాలో తెలిసి... తన చిత్రాలలో అందించి, విజయధనాన్ని ఆర్జించారు. సినీరంగానికి ఆరు సంవత్సరాల లీవ్ పెట్టి ... తన శక్తిని మరో వ్యాపారంవైపు మరల్చారు. మంచిమనిషి గనుక ... అక్కడకూడా లాభాలు రావడం ప్రారంభించాయి.

ఎంతో పాండిత్యంవున్న చదువరి, ఎన్నో హిట్ చిత్రాలకు సారధి అయిన శ్రీ సి. ఎస్. రావ్‌ను దర్శకుడుగా ఎంపిక చేసిన శ్రీ భావనారాయణ సమయస్ఫూర్తిని ఎంతేని కొనియాడాలి.

శ్రీ ఎస్. భావనారాయణ నిర్మిస్తున్న కొత్తతరహా వర్ణ చిత్రానికి "ఐ లవ్ యూ" అని పేరు పెట్టి ... చిత్రానికి నాయకుడుగా చిరంజీవిని, నాయికగా సువర్ణను ఎంపిక చేశారు.

జనవరి ఒకటి నుంచి, బెంగుళూరులో ప్రారంభమయ్యే "ఐ లవ్‌యూ" వర్ణ చిత్రానికి గొల్లపూడి రచనను, సత్యం సంగీతాన్ని, రామారావు ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో కొత్త తారలకు అవకాశం యిస్తున్నట్టు, నిర్మాత శ్రీ భావనారాయణ తెలిపారు.

తెలుగు సంవత్సరాదికి ఈ వర్ణ చిత్రం విడుదల అవుతుంది.

జనవరి 16 న కెప్టెన్ కృష్ణ ప్రారంభం

రాయలసీమ రాజశేఖరరెడ్డి కృష్ణ నాయకత్వంలో... కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో తలపెట్టిన కొత్తతరహా సాంఘిక వర్ణ చిత్రానికి (కెప్టెన్ కృష్ణ) జనవరి 16 న, ముహూర్తం నిశ్చయించినట్టు ... తెలిసింది.

ప్రముఖ నేపథ్య గాయకుడు బాలసుబ్రమణ్యం సంగీతాన్ని సమకూరుస్తున్న ఈ "సీ బ్యాక్ డౌన్" చిత్రానికి ముళ్ళపూడి రచనను, దేవరాజ్ ఛాయాగ్రహణాన్ని, బండిరెడ్డి నరసింహారెడ్డి సహదర్శకత్వాన్ని, చిత్రకల్పనశర్మ ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు.

అవులపాటి రాధాకృష్ణ నిర్వహణతో రూపొందుతున్న "కెప్టెన్ కృష్ణ" వర్ణ చిత్రంలో శ్రీప్రియ ... కవిత ... మోహన్‌బాబు ... ప్రభాకరరెడ్డి ... నాగభూషణం ప్రధాన పాత్రధారులు.

అక్కినేని... కృష్ణ కలిస్తే తప్పా?

మన పరిశ్రమకు ఒక విచిత్రమైన బుద్ధి వుంది. "కలిసివుంటే కలదు సుఖం" అనేది నానుడికి వ్యతిరేకంగా ప్రవర్తించడమే ఆ విచిత్ర మనస్తత్వం.

శ్రీ అక్కినేని ... శ్రీ నందమూరి కలిసినప్పుడు ... కొందరు ఓర్వలేకపోయారు. ఇప్పుడు శ్రీ నాగేశ్వరరావుతో కృష్ణ ... విజయనిర్మలగార్లు కలిసి చిత్రనిర్మాణం చెయ్యడం పట్ల గిట్టనివాళ్లు విమర్శలు ప్రారంభించారు.

విడిపోయినవాళ్లు కలిస్తే ... సంతోషించాలి గాని ... శపించడం దేనికి ?

వ్యాపారరీత్యా మనస్పర్ధలు వచ్చివుండవచ్చునేమో గాని ... వ్యక్తిగతంగా అక్కినేని ... కృష్ణగార్లకు భేదాభిప్రాయం లేదని ఈ కలానికి తెలుసు.

దర్శకత్వంలో శ్రీమతి విజయనిర్మల ఘటికురాలు అని తొలి చిత్రం "మీనా"తోనే ఋజువైంది. ఆమె దర్శకత్వంలో శ్రీ అక్కినేని నటించడం అన్నివిధాలా అభినందనీయము.

"హేమాహేమీలు" చిత్రంలో పాటలు వరకు నేను విన్నాను. చాలా చాలా బాగున్నాయి. రమేష్ "కృషి ... కసి" కనిపించాయి.

కథనంలో ఆమె ప్రత్యేకత

ఒక చిత్రానికి కథకన్నా కథనమే ముఖ్యమైన ఆయుధం. చిత్రానువాదాన్ని సమకూర్చడంలో శ్రీమతి విజయనిర్మలకు ఒక ప్రత్యేకమైన వరం వుంది. గనుక ... "హేమాహేమీలు" చిత్రానికి "విక్టరీ" తథ్యము అని ఈ కలం ఆశిస్తూంది.

"అక్కినేని...జరీనా" గార్ల ప్రేమపాటలు... ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించగల "పట్టు"ను గొనివున్నాయి.

ఈ చిత్రంలో గుమ్మడి, సత్యనారాయణ, త్యాగరాజు, పండరీబాయి ముఖ్య పాత్రధారులు.

"అక్కినేని ... విజయనిర్మల...కృష్ణ"గార్ల ఈ స్నేహపూర్వక కలయికకు ప్రేక్షకుల ఆశీర్వాదం లభిస్తుందని, ఈ కలం గాఢంగా నమ్ముతూంది.

'నామాల తాతయ్య'లో రంగనాథ్, జయ





'నిమజ్జనం'లో శారద

బహుదూరపు బాటసారీ!

"నేర్చింది రవ్వంత; నేర్వవలసింది బోలెడంత", అన్నారు, సినిమా పాఠశాలలో సీనియర్ విద్యార్థి.

"నటన" సాగరం లాంటిది. సాగరంలో ఒక నీటిబిందువును నేను", అన్నారు యెన్నో విజయాలను చవిచూచిన ఓ మహానటుడు.

"అతిశయోక్తులు పలికేవాడు ఆత్మీయుడు అనుకుంటే ... అంతకంటె పొరపాటులేదు", అన్నారు సద్విమర్శలను ప్రోత్సహించే ఒక ప్రతిభావంతుడు.

అందరికి ఒక జన్మ అయితే ... మరుజన్మను వరంగా పొందారు, ఒక మృత్యుంజయుడు.

ఇలాంటి పిలుపుకు నోచుకున్న వ్యక్తి ఒకరున్నారు. ఆయన సినిమారంగంలో మూడు దశాబ్దాల జీవితాన్ని విజయవంతంగా అనుభవిస్తున్నారు. పాఠశాల చదువు నేర్వకపోయినా, పట్టభద్రుడివలె నాల్గయిదు భాషలలో ప్రవర్తించగల శక్తిని సంపాదించారు.

ఇకపై సినిమాలకు స్వస్తి చెప్పాలనుకుని, మూడుమార్లు పత్రికా ప్రకటనలు చెయ్యడం, అలా చెయ్యలేకపోవడం ఒక్కటే ... ఆయన జీవితంలో నెగ్గలేని విషయం.

అమెరికా వెళ్లి ... అక్కడ అతికష్టమైన, ప్రాణాపాయకరమైన శస్త్రచికిత్స చేయించుకుని... ఆరోగ్యవంతంగా స్వదేశానికి వచ్చిన ఆ కృషీవలుడికి "మృత్యుంజయుడు" అనే పేరు సార్థకమే!

ఆ వ్యక్తికి ... కాలం మరో పెద్ద పనిని అప్పచెప్పింది. అదే అన్నపూర్ణా స్టుడియోస్ నిర్మాణం. ఆయన కలలోకూడా వూహించని ఒక మహత్తర కార్యాన్ని ... కాలం చేయించింది.

మూడుమాసాలలో రాతికొండలు వెలసిన స్థలాన్ని అపురూపలావణ్యంతో కళకళలాడే స్టుడియోగా మార్చడం అందరికీ చేతనయ్యే పని కాదేమో!

వస్తున్న చిత్రాలపై అభిప్రాయం!

ప్రేక్షకుల దృక్పథంలో మార్పు వచ్చే రోజు దగ్గర్లోనే వుంది. అందుకనే ... కథాబలం వున్న చిత్రాలకు యిటీవల ప్రజాదరణ లభిస్తున్నది. ప్రేక్షకులలో మార్పు అంటే ... చిత్ర నిర్మాణ విధానంలో శ్రద్ధ ... కృషి అవసరం అన్నమాట.

"స్టార్స్ వుంటేనే చిత్రాలు విజయవంతం అవుతాయి అని ఎవరయినా అనుకుంటే ... అది అపోహ మాత్రమే అవుతుంది. కథలో పసవుండి, చెప్పే విధానంలో సారం వుంటే, ఆ చిత్రానికి మినిమమ్ గ్యారంటీ వుంటుంది", అన్నారు 35 ను ప్రవేశించిన డాక్టర్ నాగేశ్వరరావు.

ఆంధ్రప్రదేశ్ లో చిత్ర పరిశ్రమ!

తప్పక అభివృద్ధి చెందాలని, ఇప్పుడు ఆ శుభసమయం ఆసన్నమయ్యిందని ... మన ప్రభుత్వం చూపిస్తున్న ప్రయోజనకర సహాయాన్ని ... పరిశ్రమ వుపయోగించుకునే ప్రయత్నాలలో వుండడం, ఆనందకరమైన పరిణామానికి దారితీస్తుందని, శ్రీ అక్కినేని అభిప్రాయపడుతున్నారు.

ప్రజలే దేవుళ్ళు!

దేవుడు అనేవాడు వున్నాడో లేడో తెలియని మానవుడు ... మానవత్వం వున్న మనిషిలో దైవత్వాన్ని చూడడం తన పాలసీగా, అక్కినేని ఆచరిస్తున్నారు. వైభవ జీవితాన్ని, అంతస్తును, ధనకీర్తులను ఇస్తున్న ప్రేక్షకులే తనకు దేవుళ్లు అంటారు, నాగేశ్వరరావు.

అన్నపూర్ణా స్టుడియోస్ లో పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించడం ... అందంకోసమేనని, ఆయన అన్నారు.

26 ఏండ్ల నుంచి హాలీడే!

1952 వరకు రోజుకు మూడు షిఫ్టులు పని చేసిన శ్రీ అక్కినేని, అప్పట్నుంచి ఒక ఆరోగ్యకరమైన నిర్ణయాన్ని తీసుకుని, తు. చ. తప్పక పాటిస్తున్నారు.

ప్రతి "మే" నెల విశ్రాంతి నెలగా పెట్టుకున్నారు. తనకు కొడైకెనాల్ బాగా నచ్చిందని, ఈసారిమాత్రం కేరళకు వెళ్లబోతున్నట్టు, నాగేశ్వరరావు తెలిపారు.

పరిశ్రమలో "స్పీడు" ఎక్కువగా విహరిస్తుందని, ఇలాంటి వేగం ఏమంత మంచిది కాదని అక్కినేని అన్నారు.

స్టుడియో నుంచి రెండు చిత్రాల నిర్మాణం

రాబోయే సంవత్సరాలలో అన్నపూర్ణా స్టుడియోస్ రెండు చిత్రాలను నిర్మించడానికి నిర్ణయించినట్టు ... ఒక చిత్రంలో తను...మరొక చిత్రంలో తను గాకుండా యింకొకరు ముఖ్య పాత్రను పోషిస్తారని, నాగేశ్వరరావు తెలిపారు.

అంగీకరించిన కొత్త చిత్రాలు

లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ వారి "రావణుడే రాముడయితే" స్కోప్ వర్ణ చిత్రంలో ... తన పాత్రను కొత్తతరహాగా శ్రీ దాసరి సృష్టించారని అక్కినేని తెలిపారు.

ప్రస్తుతం అంగీకరించిన కొత్త చిత్రాలు.


విజయకృష్ణా మూవీస్ "హేమాహేమీలు" సినిమా కంబైన్స్ వర్ణ చిత్రం, జగపతి పిక్చర్స్ "ముద్దులకొడుకు" సురేష్ కంబైన్స్ కొత్త చిత్రం, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ కొత్త చిత్రం, విజయమాధవీ పిక్చర్స్ కొత్త చిత్రం, ఎ. ఎ. కంబైన్స్ కొత్త చిత్రం.

[34 వ పేజీ చూడండి]

'...డుగుల అనుబంధం'లో జయలక్ష్మి / నారాయణరావు



మూరు పేర్లతో పోస్టు బాక్సులు : 'హషిష్' చతుష్టయం దుస్సాహసం !


ముఠా నాయకుడు కీత్ కౌలీషా

(గత సంచిక తరువాయి)

అక్రమ రవాణాదారుల ముఠా

టోరంటో డ్రగ్ విభాగానికి చెందిన రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసు అధికారి ఒకరు 1975 జూన్ 27న బొంబాయి వచ్చారు. ఈ దర్యాప్తు మరింత త్వరగా ముందుకు సాగడానికి ఆయన బాగా తోడ్పడ్డారు

మాదకద్రవ్యాలకు బానిసైన కీత్ ఎర్నెస్ట్ ఫ్రెడరిక్ కౌలీషా అనే యువకుడు వేన్ డేవిడ్ యూహాంగ్, జాన్ బ్రియాన్ స్కీవెన్, రిచర్డ్ బూటన్‌ల సహకారంతో చట్టవిరుద్ధంగా మాదకద్రవ్యాలని దిగుమతిచేసి, పంపిణీచేసే వ్యవస్థను 1974 లో టోరంటోలో ఏర్పాటుచేశాడు. ఈ నలుగురూ కలిసి ఒక పథకాన్ని రూపొందించారు. బొంబాయిలో మేలు రకం హషిష్ చౌకగా దొరుకుతుందని, కెనడాలో దానికి 50 రెట్లు ధర లభిస్తుందని, అంతేకాకుండా దాన్ని అక్రమ రవాణా చెయ్యటం చాలా సులువని భావించారు. ఈ నలుగురు యువకులూ కష్టపడి పనిచెయ్యడం అంటే ఆసక్తి లేనివారు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆకాంక్ష ఉన్నవారు వేన్ డేవిడ్ స్థానిక 'రహస్య వ్యాపార' కిటుకులు తెల్సినవాడు. ఈ ముఠానాయకుడు కీత్ కౌలీషా హషిష్ అక్రమ రవాణా పథకాన్ని రూపొందించి దాన్ని గురించి తన మిత్రులు ముగ్గురికీ వివరించాడు. జాన్ డేవిడ్ సీగాల్ అనే మరొకతన్ని వార్తాహరుడుగా నియమించుకున్నారు.

బొంబాయిలో అరెస్టయిన రిచర్డ్ బూటన్ గౌరవనీయమైన కుటుంబానికి చెందినవాడు అతని ఇద్దరు సోదరులు, సోదరి ఒకామె కెనడాలో మంచి జీవితాన్ని గడుపుతున్నారు. రిచర్డ్ మొదట్లో ఫర్నిచర్ వ్యాపారం మొదలుపెట్టి తర్వాత దాన్ని విరమించుకున్నాడు 1974 లో బొంబాయి వచ్చి ఈ అక్రమ రవాణా తగు స్థాయిలో నిర్వహించడంలో కృతకృత్యుడైనాడు మళ్లీ అదే సంవత్సరంలో తిరిగి కీత్ కౌలీషాతో బొంబాయివచ్చాడు. వేర్వేరు హోటళ్లలో ఉంటూ హషిష్‌ని కొని ఎవరి దృష్టినీ ఆకర్షించకుండా కెనడాకి అక్రమ రవాణా చెయ్యడానికి తగిన పథకాన్ని రూపొందించి అది నిరాఘాటంగా సాగుతున్నదని అనిపించిన తర్వాత కౌలీషా తిరిగి తన దేశానికి వెళ్లాడు.

హషిష్‌ని విదేశీయులకు అమ్మే వ్యాపారులు 200 లేక 250 గ్రాముల చొప్పున నలుచదరంగా ఉండే అచ్చులా, వేడి చెయ్యని ఇస్త్రీపెట్టెతో, నొక్కి దాన్ని ప్లాస్టిక్ పాకింగ్‌లో పెట్టి డబ్బు తీసుకున్న తర్వాత వారికి అందజేస్తారు ఈ విదేశీయులు వాటిని వ్యాపార సంబంధమైనవిగా కనిపించే కవర్లలో పెట్టి, లోపల చదువుకోడానికి ఉపయోగించేవి పంపుతున్నట్లు అనిపించేలా రూపొందించి, ఆ పాకెట్లను కెనడా పంపిస్తారు కెనడాలో కొన్ని పోస్టుబాక్సులని మారుపేర్లతో అద్దెకు తీసుకుని ఆ నెంబర్లని ఇక్కడి వ్యక్తికి తెలియపరుస్తారు ఇవన్నీ తరచు మారుతూ ఉండటంవల్ల ఎవరికీ ఏ అనుమానం రాదు అలాగే పంపేవారి చిరునామా ఉండవలసినచోట ఏ లేడీ డాక్టరు పేరో, మత సంస్థ పేరో, అకాడమీ పేరో రబ్బరు స్టాంపు కొడతారు. ఎలాంటి సందర్భంలోనూ వీళ్లు మాదకద్రవ్యాలని ఎక్కువ కాలం తమ అధీనంలో ఉంచుకోరు.



బొంబాయిలోని కొందరు వ్యక్తులు, సంస్థలు కెనడానించి వస్తున్న ఈ తిరుగు రసీదుల వర్షానికి ఆశ్చర్యపోవడం, ఈ విచిత్రాన్ని పోలీసు దృష్టికి తేవడంకూడా జరిగింది



కెనడాలో బినామీ చిరునామాలపై అనుమానం

కెనడాలో వున్న అతని సహచరులు ముగ్గురూ బూటన్ బొంబాయి నుంచి బంగీలను పంపినట్లు సందేశం అందగానే ముందుగానే పథకం వేసుకున్న వివిధ స్థలాలకు ముగ్గురూ మూడు రహదార్లపై కార్లలో బయల్దేరి, వాటిని ఒకచోటికి తెచ్చి, అక్కడి దొంగవ్యాపారులకు అమ్మేసేవారు. తపాలా శాఖకి చెందినవారి నుంచి సరాసరి బంగీలని తీసుకోడంకన్నా తపాలాపెట్టె నుంచి తీసుకోడం చాలా నిరపాయకరమైన పద్ధతి ఇలా కొంతకాలంపాటు వారి వ్యాపారం మూడుపూవులూ ఆరుకాయలుగా సాగింది. ఒక చిన్న గ్రామంలో వున్న ఒక ఆటవస్తువుల షాపు గురించి తపాలాశాఖ వారికి అనుమానం కల్గి, అది బినామీ అని తెల్సుకుని ఆ విషయాన్ని ఎన్. సి. బి. అధికార్లకి తెలియచేశారు. వారి దర్యాప్తులో అలాంటివి మరెన్నో వున్నట్లు తేలింది. దాంతో వారు నిఘావేసి టోరంటోలోని ముగ్గుర్నీ సాక్ష్యాధారాలతోసహా పట్టుకున్నారు. వారితో రిచర్డ్ బూటన్‌కి వున్న సంబంధాన్ని తెల్సుకుని బొంబాయికి టెలెక్స్ సందేశం పంపారు.

బొంబాయిలో అనుమానితుని కార్యకలాపాలు .

బొంబాయిలో రిచర్డ్ బూటన్ నిర్వహించిన కార్యకలాపాలని గురించి ఆరాతీస్తే – అతను టెలిఫోన్ డైరెక్టరీలో అక్కడక్కడ తన కంటికి నచ్చిన చిరునామాలు ఏరి, వాటి రబ్బరుస్టాంపులు చేయించాడు ఒకసారి అతను కాస్త సరదాగా వున్న సమయంలో అత్యంత ఆసక్తికరమైన సంఘటన నొకదాన్ని వివరించాడు.

వ్యాసం బొమ్మలు :
వి జి సహస్రబుద్ధే

'హషిష్' చతుష్టయం పట్టుబడిన తీరు

ఒకనాడు సూర్యాస్తమయం అయిన కాసేపటికి ఎవరో అతని గది తలుపు తట్టారు ఆ సమయంలో అతనికోసం వచ్చేవాళ్లెవరూలేరు. అదీకాక అంతకుముందే తాను తెచ్చిన రెండుకిలోల హషిష్ గదిలోనే వుంది అనుకోని ఈ తలుపు చప్పుడుకి అతను బిత్తరపోయాడు, భయంతో నిలువెల్లా కంపించిపోయాడు కాస్త ఆలోచించి, వెంటనే బట్టలు వ్రేలాడదీసే అరలో దాచిన ఆ పాకెట్టుని తీసి కిటికీగుండా బయటికి జారవిడిచాడు మళ్ళీ ఏమీ ఎరగనట్లుగా, గాఢనిద్రలో వున్న తనని ఎవరో అనవసరంగా లేపినట్లు ముఖంపెట్టి తలుపు తీసాడు తీరా ఆ వచ్చింది హోటల్ కుర్రాడు ఆ గదిలోని ఖాళీ సీసా తీసుకువెళ్లడానికి వచ్చాడట అంత విలువైన పాకెట్‌ని అకారణంగా పోగొట్టుకున్నానే అని బూటన్ ఎంతో బాధపడ్డాడట కిటికీలోనించి పడేసిన ఆ పాకెట్ రిచర్డ్ గది క్రింది గదిపై వున్న అంచుమీద పడ్డది

మర్నాడు ఉదయం అది యథాస్థానంలో ఉండటమేకాక ఆ గది కూడా ఖాళీగా ఉందని రిచర్డ్ గమనించాడు కాస్త ఆలోచించి దాన్ని హస్తగతం చేసుకోవానికో చిట్కా కనిపెట్టాడు నగరంలోకి వెళ్లి ఆటవస్తువులమ్మే ఒక దుకాణంలో చేపలు పట్టే గాలాన్ని కొన్నాడు చీకటిపడ్డ తర్వాత హోటల్ గదికి వచ్చి కిటికీలో నించి గాలాన్ని విసిరి మూడు నాలుగు ప్రయత్నాలలో చేజారిపోయిందనుకున్న ఆ విలువైన పాకెట్‌ని చేజిక్కించుకుని తృప్తిగా నిట్టూర్చాడట అంతటితో ఆగకుండా తాను ఆ గాలాన్ని కొన్న దుకాణం పేరు కూడా తన చిట్టాలో వేసుకున్నాడట

నేరాన్ని వొప్పుకున్న నిందితుడు

నా దర్యాప్తులో భాగంగా కష్టమ్స్ శాఖ అధికారులని కూడా నేను కల్సుకున్నాను. వారు కూడా ఈ చిన్న చిన్న తపాలా బంగీలని విమానంలో బినామీ వ్యక్తుల, సంస్థల పేర హషిష్ దొంగ రవాణా జరుగుతున్నదని, ఆ బంగీలు కట్టేవిధానాన్నిబట్టి అందులో 35 బూటన్ పంపినవేనని అనిపిస్తున్నట్లు చెప్పారు వాటిలో కొన్నిటిమీద బూటన్ చేతివ్రాత కూడా ఉంది. పంపినవారి చిరునామాలు రిచర్డ్ వద్ద దొరికిన కాగితాల్లో ఉన్నవే. ఇదంతా చూసిన తర్వాత రిచర్డ్ బూటన్ ఇక తాను తప్పించుకోలేనని తెలుసుకున్నాడు. తగిన సాక్ష్యాధారాలతో అతను భారత్ – కెనడాల మధ్య హషిష్‌ని అక్రమ రవాణా చేసినట్లు నిరూపించడం జరిగింది.

భారత్ – కెనడాలలో శిక్షలు

ఈ నేరాలని రిచర్డ్‌బూటన్ భారత్‌లో వుండి చేసినందుకు, 5.255 కి. గ్రా హషిష్‌ని బొంబాయి నుంచి 38 బంగీలలో కెనడాకి ఎగుమతి చేసినందుకు, చేయడానికి ప్రయత్నించినందుకు బొంబాయిలోని గిర్‌గాన్ 14వ కోర్టు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటు ముందు దోషిగా నిరూపింపబడ్డాడు. ఒక్కొక్క నేరానికి 6 నెలల కఠిన జైలుశిక్ష, 500 రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనిపక్షంలో మరో రెండు వారాల జైలుశిక్ష చొప్పున మొత్తం 38 నేరాలకీ కలిపి



6 నెలల కఠినకారాగారవాసం, 19 వేల రూపాయల జరిమానా; అది చెల్లించనిపక్షంలో మరో 76 వారాల కఠినశిక్ష అనుభవించాలని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది కష్టమ్స్ నిబంధనలను అతిక్రమించినందుకు ఆ శాఖ అధికారులు రెండువేల రూపాయల అపరాధం విధించారు

ఈ జుల్మానా మొత్తాన్ని విదేశీ మారకంలో అతని తండ్రి చెల్లించాడు 6 నెలల జైలుశిక్ష తర్వాత 1–12–75 న రిచర్డ్ బూటన్ విడుదలైనాడు కానీ విదేశీ మారక ద్రవ్యం దుర్వినియోగం, దొంగరవాణా కార్యకలాపాల నిరోధాలకి ఉద్దేశించిన మరొక కొత్త చట్టం అమల్లోకి రావడంవల్ల, దానిప్రకారం విదేశంలో మాదకద్రవ్యాలని అక్రమంగా రవాణా చేయడానికి స్థాపించిన ఒక చట్టవిరుద్ధమైన వ్యవస్థతో చేతులు కలిపి, ఆర్థికపరమైన లావాదేవీలు నిర్వహించినందుకు అదేరోజున తిరిగి అతన్ని అరెస్టుచేసి ఆ విషయాన్ని కెనడాలోని అధికారులకు తెలియచెయ్యడం జరిగింది

కెనడాలోని నలుగురిమీదా అక్కడికి మాదక ద్రవ్యాలు దిగుమతిచేసి, వాటిని పంపిణీ చేసినందుకు ఆ దేశంలో కేసు పెట్టారు

భారతదేశంలో శిక్ష పూర్తయిన తర్వాత 1977 లో బూటన్‌ని, బ్రిటన్ మీదుగా, కెనడా పంపివేశారు. టొరంటోలో అతనిపై విచారణ జరిగింది భారత్‌లో శిక్ష అనుభవించిన కారణంగా అతనిపై అభియోగాలని ఉపసంహరించారు

31-3-77 న కెనడా న్యాయస్థానం డేవిడ్ యూ హాంగ్, జాన్ బ్రియాన్‌లకు ఏడేళ్ల కఠిన శిక్ష విధించింది వార్తాహరుడిగా పనిచేసిన జాన్ డేవిడ్ సీగాల్ పైన ఉన్న ఆరోపణలకు తగిన సాక్ష్యం దొరకనందువల్ల అతనిపై కేసుని ఉపసంహరించారు

ఈ గూడుపుఠాణీ కంతటికీ మూలకారకుడు, నాయకుడు కీత్ ఎర్నెస్ట్ ఫ్రెడరిక్ కొలిషా కాబట్టి చేసిన నేరాలకు అతను భారీయెత్తునే అపరాధం చెల్లించాల్సివచ్చింది. 28–9–77 న అతను ఆత్మహత్య చేసుకున్నాడు.

(అయిపోయింది)

"రాముా గెలుపు నిదే"

మొన్ననే సుదర్శన్ థియేటర్లో "రాముా గెలుపు నిదే" ప్రొజెక్షన్ చూశాను. బాక్సాఫీస్ మసాలాలన్నీ చొప్పించి, బోలెడంత రిలాక్జేషన్ ఫీలయ్యేట్టు చిత్రం ఆద్యంతం నడిచింది కీ. శే శ్రీ చిన్నప్పదేవర్ పర్యవేక్షణలో తయారైన ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను మీకూ పరిచయం చేస్తున్నాను

బాబు (రజనీకాంత్) : ఇతనొక గొర్రెల కాపరి. తల్లి, తండ్రిని ప్రాణం కంటే మిన్నగా ప్రేమిస్తాడు. కొందరు దుర్మార్గుల దురాగతం వల్ల తల్లిదండ్రులను కోల్పోయి, వారిపై కక్ష కడతాడు అంతిమ విజయం సాధిస్తాడు

సినిమా

జానీ (మోహన్‌బాబు) : గొప్పింటిబిడ్డ. బోలెడంత ఆస్తికి ఏకైక వారసుడు కానీ అన్నీ చెడ్డ అలవాట్లే, అన్నీ దుర్గుణాలే. పాపం ఏదో ఒకనాడు బ్రద్దలౌతుందని ప్రాణం పోగొట్టుకునే సమయంలో తెల్సుకుంటాడు.

లక్ష్మి (శ్రీప్రియ) : పల్లెటూరి పిల్ల గొర్రెలకాపరి బాబుని ప్రేమించింది పెండ్లి చేసుకోవాలని నిశ్చయించుకుంది. కానీ ముగింపు వరకూ ముప్పులతోనే పోరాడుతుంది పాపం.


సుందరి (జయమాలిని) : ఓ హోటల్లో డాన్సర్ జానీపై మనసు పడింది. మనువాడాలని ఆశపడింది కానీ మధ్యలోనే మట్టిలో కలిసి పోయింది

రాముా (కుక్క) : చిత్రంలో హైలైట్‌గా చెప్పవలసినది, మొదటి మార్కు లివ్వాలంది ఈ కుక్కకే మనుషులకన్నా, జంతువులే విశ్వాసంగా వుంటాయని చాటిచెబుతుందీ కుక్క. యజమాని బాబుకి అడుగడుగునా సాయపడుతూ, సత్యాన్ని గెలిపిస్తుంది

దిలీప్ (గుర్రం) : రాముకు తోడుగా, తన యజమాని బాబుకి నీడగా వుండి, విజయ యాత్రలో తన పాత్రను చక్కగా చేసింది.

శ్రీ రావుల అంకయ్యగౌడ్, శ్రీ చిత్తూరు ఆనందనాయుడు రవీంద్రా ఫిలిమ్స్ బ్యానరుపై నిర్మించిన ఈ వర్ణ చిత్రానికి "పొట్టేలు పున్నమ్మ" ఫేం శ్రీ ఆర్. త్యాగరాజన్ దర్శకుడు

– శ్రీనివాస్


మాయచేసి, మోసంచేసి తమస్వార్థానికి డ్రైవర్లను బలిగొంటూ
దేశద్రోహానికి తెగించిన స్మగ్లర్ల పాలిటి కాలయముడుగా నిలిచి
గెలిచిన ఒక డ్రైవర్ సాహసిక గాథ!
విశ్వవిఖ్యాతనటసార్వభౌమ
డా॥ యన్.టి. రామారావు నటించిన
తారకరామా ఫిలిం యూనిట్
సమర్పించు
డ్రైవర్
రాముడు
యువనిర్మాత: హరికృష్ణ
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు బి.ఎ.
విజయా పిక్చర్స్

కనకాభిషేకాలు

(11 వ పేజీ తరువాయి)

"తాయమ్మా !"

"ఏంది మావా ఛ — ఏందా కన్నీళ్ళు. ఇయ్యాల సంతోషంగుండాల్సిన రోజు. ఏమైందనిప్పుడు ?"

ఆమె మెళ్ళో పసుపు తాడుకి కట్టివున్న పసుపుకొమ్ము చేత్తో పట్టుకొని "మల్లీ నీకిది తప్పదేదే ఇక్కడ రెండుశతమానాలు మెరిసి పోతుండాల్సిన మాట. నావల్లే పాపం నువ్వెంత కలవరించిన కోరిక తీరకుండా..."

భర్త కన్నీళ్ళు తుడిచి ఇలా అంది తాయమ్మ. "నువ్వుత్త పిచ్చిమావవి. జోగులన్న పెళ్ళాం మాలచ్చిమమ్మోరిదిన మెళ్ళో తాడు నిలబెట్టిందీ పసుపుకొమ్మే కదయ్యా. ఆరోజు డాక్టరు బాబుకి మవిద్దరం పోగుసేసుకున్న డబ్బులిచ్చి ఇల్లెత్తేసేగందా జోగులన్న పానాలు నిలిసాయి తలికి. ఆపదేసను చేసి మనం మన స్వార్థం సూసుకుని ఆ డబ్బియ్యకపోయామనుకో. శతమానాలూ సిల్కుసిరా వచ్చేవేగాని నా తాడు నిలిపిన లచ్చిమమ్మోరిదిన తాడు తెగిపోయుండేది. నీ పానాలకు పానాలొడ్డిన జోగులన్న, బిడ్డలు దిక్కులేని వోళ్ళయ్యేవాళ్ళు. ఒకకుటుంబం గొల్లున ఏడుస్తుంటే ఆ ఏడుపుల మధ్యన కులుకుతూ పైడి మంగళ సూత్రాలు ఎట్టా కట్టించుకోను మావా: నేను మణిసని మావా రాచ్చసిని కాను. ఒకరికి ఆలిని మరొకరికి తల్లిని. నా తోటి మణుసుల బాధ నాది కాదా సెయ్యలేనప్పుడు సరే సెయ్యగలిగినప్పుడెందుకు చెయ్యకూడాల ? ఎక్కడికక్కడే సంతోసపట్టం నేర్చుకోవాలి మణిసి. నువ్వు చెప్పిన మాటే రైటు మావా నాకిప్పటికి కళ్ళు తెరిపిడి పడ్డాయి. బంగారమంటి మణిసివి నువ్వు నాకుండగా ఏరే బంగారు సూత్రాలు ఎందుకు మావా? మనం డబ్బిచ్చి జోగులన్నను ఆసుపత్రిలో జేర్పించినప్పుడు లచ్చిమమ్మోరిదిన సూపిన సూపులు సాలు మావా నా ఇల్లు కళకళలాడటానికి. వేరే లచ్చిందేనికి పూజలక్కర్లేదు. మా వదిన సూపులే మనకు కనకాభిషేకాలు !"

—ఫాలాక్షుని డైరీ—

వింత ప్రసవాలు !

ఘోరఖ్‌పూరుకు చెందిన ఓ ఆసుపత్రిలో ఒకామె ప్రసవించిన ఆడశిశువు పొట్ట చాలా ఎత్తుగా ఉన్నదట. ఏమిటింత పెద్ద పొట్ట అని డాక్టర్లు పరీక్షించేసరికి ఆపసిగుడ్డు బాగలో మెలి తిరిగి, డాక్టర్లు చూస్తుండగానే, ఓ మగ శిశువును కన్నదట. ఈ ప్రసవంలో తల్లి శిశువు, పిల్ల శిశువు చనిపోయారట. పసి మొగబిడ్డను కన్న ఆడ పసి పాప తల్లి మాత్రం క్షేమంగా ఉన్నదట. ఈ ప్రసవంలో చనిపోయిన పసికందుల శరీర నిర్మాణంలో లోపమే లేదనీ, అప్పుడే పుట్టిన పసికందుకు ప్రసవం కష్టమైనందువల్ల ఆ ఇద్దరూ చనిపోయారని డాక్టర్లు అభిప్రాయ పడ్డారట.

ఫణిభూషణుని లీల !

సూడా అనే గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఏడడుగుల పొడవున్న తాచుపామొకటి ప్రతి రోజూ ఓ శివాలయంలోనికి వెళ్లి శివుని దర్శనం చేసుకుపోతూ ఉండేదట. ఆ పాముని చూసి గుడికి వచ్చే భక్తులు భక్తితో మొక్కుకునేవారట. ఆ పాము మొన్న శివలింగానికి చుట్టుకుని, చచ్చి పడున్నదట. భక్తులంతా చేరి, ఆ చనిపోయిన పాముని యథాశాస్త్రంగా, భక్తిగీతాలతోనూ, మేళతాళాలతోను, ఊరేగింపుగా గంగానది ఒడ్డు నున్న స్మశానానికి మోసుకుపోయి, ఖననం చేశారట.

తోకలేనిపిట్ట తిరిగిరావడానికి 12 ఏళ్లా !

1966వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన పాలకొండ (శ్రీకాకుళంజిల్లా) గ్రామానికి చెందిన వెంకటనరసింహారావు పాత్రో అనే ఆయన తాను నిర్వహిస్తున్న గీతా జయంతి బ్రహ్మోత్సవాలకు రమ్మనమని అహ్వానిస్తూ గార్గ సమితికి చెందిన పాటశాలల అధికారికి ఒక ప్రింటు చేసిన కార్డును పోస్టు చేశారట. ఆ కార్డు మూడ్రోజులలో ఆ ఊరు చేరి, అక్కడ చిరునామాదారుని కలవలేక, దేశ యాత్ర చేసి, పన్నెండేళ్లు గడిచాక యీ నెల 14వ తేదీన పాలకొండకు చేరి ఉత్తరం రాసి నాయన ఇంటి తలుపు తట్టిందట. వెంకట నరసింహారావుపాత్రో కీర్తిశేషుడవడంవల్ల ఆయన కుమారుడు సి. వి. ఎస్. పాత్రో ఆ ఉత్తరాన్నందుకొని ఆశ్చర్య పోయాడట. ఆయన ఆశ్చర్యాన్నుంచి తేరుకోక ముందే తపాలా ధరలు పెరగడం వల్ల ఓ పది పైసలు అదనంగా చెల్లించాలని పోస్టుమాన్ నివేదించాడట. తేరుకుని, పది పైసలు చెల్లించి ఆ కార్డుని చూసి మురిసిపోయాడటా యన— కాదా మరి!

మధుర దేవాలయానికి

తిరుపతిదేవుని బంగారం

ఏడుకొండల వెంకటేశ్వరుడు మధుర మీనాక్షి దేవి ఆలయానికి మూడు కిలోల బంగారం ఇచ్చాడట. మధురమీనాక్షి దేవాలయ గోపుర కలశాలకు బంగారు పూత పూయడానికి ఆబంగారం వినియోగింపబడుతుందట. కలే వెంకటనాయక!


సారా కొళాయి !

బేగుసరై అనే ఊరిలో రాష్ట్రప్రభుత్వ ఎక్సైజు శాఖ గిడ్డంగుల ప్రాంతంలో ఉన్న ఒక కొళాయి తెరిచేసరికి అందులోంచి మంచినీటికి బదులు సారాయి ప్రవహించిందట. ఈ వార్త ఆఘుమెఘూల మీద ఊరందరికి తెలిసి, ఊరిలోని తాగువారందరూ రయాసమైన బిన్నుల్లో ఆ చోటుకి వచ్చేశారట.

నిరాహారదీక్షకి విరుగుడు !

ఆస్ట్రేలియాలో జైలులో ఇద్దరు ఖైదీలు నిరాహార దీక్ష గనుక ప్రారంభిస్తే ఆ ప్రారం భించిన ఖైదీని ఓ వేరే గదిలో పెట్టి, ఆ గదిలో మరో ఖైదీని వుంచి, ఆ ఖైదీకి మూడుపూటలా పంచభక్ష్య పరమాన్నాలతో భోజనం పెట్టారట. దీనివల్ల నిరాహారదీక్షపూనిన ఖైదీ అంతవని వైరాగ్యంతో పోతాడని వారు నిరూపించి, యీ పద్ధతి అవలంభించారట దీనివల్ల ఫలితం కూడా అశించి నంత వచ్చిందట. నిరాహారదీక్ష ఖైదీ ఓనుమలు వచ్చిన గెస్టు ఎనే బెస్ట్ కదా !

గవాస్కర్ ప్రతిభ!



భారత, వెస్టిండీసుల మధ్య కలకత్తాలో జరిగిన క్రికెట్ పోటీలో భారత జట్టు నాయకుడు సునీల్ గవాస్కర్ రెండు ఇన్నింగ్సులలోను సెంచ రీలు చేశాడు.


మొత్తం మూడు సార్లు రెండు ఇన్నింగ్సుల లోను మూరేసి పరుగులు సాధించి, గవాస్కర్ ప్రపంచ క్రికెట్ చరిత్రలో కొత్త రికార్డును నెలకొల్పాడు. 1971—72లో వెస్టిండీస్‌లో 1978 లో పాకిస్తాన్‌లో, 1978—79లో మన దేశంలో వెస్టిండీస్‌పైనా, ఈ సెంచరీలు చేశాడు!

గవాస్కర్ క్రిందటి సంవత్సరం మొత్తం 1044 పరుగులు, 1976లో మొత్తం 1024 పరుగులు చేశాడు. అంటే ఇంగ్లాండు ఆటగాడు కెన్ బ్యారింగ్‌టన్ 1961 లోను, 1963 లోను రెండు సంవత్సరాలలోను 1000 పరుగులు చేసి నెలకొల్పిన రికార్డుకు ఇప్పుడు గవాస్కర్ చేరుకోగలిగాడు.

గవాస్కర్ 43 టెస్టులలో 18 సెంచరీలు [13 సెంచరీలు విదేశాలలోను, 5 సెంచరీలు భారత్‌లోను] చేశాడు. ఇందులో ఒక్క వెస్టిండీస్ మీదే 9 సెంచరీలు చేశాడు. ప్రపంచ క్రికెట్ చరిత్రలో ఎక్కువ సెంచరీలు చేసిన వాళ్లలో గవాస్కర్ ఐదవ వాడు. హోమెండ్ గే బాట్స్‌మెన్‌గా ఎక్కువ సెంచరీల రికార్డుకి సమానమవటానికి ఇంకా ఒక్క సెంచరీ చేయవలసి ఉంది.

గవాస్కర్ 43 క్రికెట్ టెస్టు పోటీలో ఆడి మొత్తం 4240 పరుగులు చేశాడు. భారత ఉప ఖండములో ఇన్ని పరుగులు చేసిన బాట్స్‌మన్ ఇతను ఒక్కడే.

[సేకరణ : ప్రసాద్]



ఏది ముఖ్యం?

పంతుల జోగారావు

ఉదయం నుంచీ వాన.

లచ్చికి గుండె గుబులు గుబులుగా వుంది. వాన అంతకంతకూ ఎక్కువయే సూచనలే ప్రళయం ముంచుకొస్తోన్న ధోరణి కనిపించింది. గుడిసె డబ్బులేక ఏ ఏడాదీ పాక వేయించలేదు. తాటాకులు జారిపోయి, వెదుళ్ళు వంగిపోయి పడిపోయేలా వుంది. మట్టిగోడ పెచ్చులూడిపోయి వుంది. దానికి తోడు ఈ వర్షమొకటి. ఇల్లంతా కారిపోతోంది. బట్టలన్నీ తడిసి ముద్దయిపోయాయి. పెరటివైపు పల్లం జాగాలో నుంచి నీళ్ళు ఇంట్లోకి చొచ్చుకు వచ్చేస్తున్నాయి. వాటిని సిల్వరు గిన్నెతో ఎత్తి బయటికి పోస్తోంది లచ్చి.

'అమ్మా, బళ్ళోకి వెళ్ళనా?' అడుగుతోంది ఆరేళ్ళ నాగరత్నం.

'ఎల్లాగమ్మా—ఈ దిక్కుమాలినవాన వెలిసేనా' అంటూ లచ్చి నిట్టూర్చింది.

ఇంట్లో అగ్గి రాజెయ్యడానికి గింజలూ లేవు పొడి జాగా కూడా లేదు. 'ఊం ఈ ఆకలిలో ఏదో బాధగా అనుకుందామె ఇవాళ పనిలోకి వేగిరం రమ్మని జయమ్మగారు మరీ మరీ చెప్పారు—

ఇవాళ పాప శశి పుట్టినరోజునట! సాయంత్రం పార్టీ అదీ వుంటుంది. ఆ పాప పుట్టినరోజు పండగలు జయమ్మ గారూ వాళ్ళూ ఎంతో ఘనంగా చేస్తూ వుంటారు. సరిగ్గా పాప పుట్టినరోజునే నాగరత్నం కూడా పుట్టింది. దీని పుట్టినరోజు ఇవాళే— పుట్టినరోజు పండగలూ, ఆ వేడుకలూ అన్నీ కలిగిన వాళ్ళకేగాని తమలాంటి వారికెలా కుదురుతాయి? లచ్చికి కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. 'కనీసం దాని అరచెయ్యి బంగారు కాకుండినా ఇయ్యాల దీనికో గుడ్డముక్క కొని పెట్టి వుండేదాన్ని ఆ అదృష్టానికైనా నోచుకోలేదు ఇది! చింపిరి జుట్టుతో, చిరిగిన గౌనుతో— ఏ అచ్చటా ముచ్చటా లేకుండా దీని బతుకు ఇంతే కాబోలు... ఇలాంటిదాని కడుపున పుట్టి ఏం బావుకుంటుంది, మరి?

పెద్దింటి బిడ్డగా పుడితే ఎంత గొప్పగా పెరిగి వుండేది? ఇవాళ శశిని చూడటానికి రెండు కళ్ళూ చాలవు — మెడలో బంగారు గొలుసూ, తలంటు పోసుకొన్న జుట్టు సుతారంగా మీదకి ఎగదోసుకుంటూ రెపరెపలాడే కొత్త బట్టలతో — నవ్వుతూ, సరదాగా ఆడుతూ, పాడుతూ వుంటుంది ఏది పాడినా ఎంతో గొప్పగా చెప్పి ...గారాబం చేస్తారు. అప్పుడప్పుడు ... వెళ్తే, తనకి ఊపిరి సలపనంత పని వుంటుంది. పాపకావాల్సినవన్నీ అమర్చి పెట్టాల్సొస్తుంది. అంతా నవ్వుతూ చప్పట్లు కొడతారు. అందరికీ పాప అంటే ముద్దే. అంతా దగ్గరికి తీసుకుని ముద్దు పెట్టుకుని మెచ్చుకుంటూ ఉంటే జయమ్మగారి ముఖం ఆనందంతో వెలిగిపోతుంది.

కాని. కాని. తనబిడ్డ నాగరత్నం పాపం పుట్టినరోజు నాడు ఎలాంటి ముచ్చటకీ నోచుకోలేదు. చివరికి కొత్త గౌను కూడా కుట్టించలేకపోయింది తను. ఈ మధ్య తను మంచాన పడిపోవడంతో ముందు ముందు మాసాలకి జీతం ముందుగానే తీసుకుని ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఇంక కొనిపెట్టడం గుడ్డముక్క కొంటుందా? కనీసం దానికి కడుపు నిండా కొంత అన్నం ఈరోజయినా పెట్టగలుగుతుందా!'

బాగా ఏడుస్తున్నట్టుగా లచ్చికే తెలియదు. కళ్ళనుంచి ఊరికిన వెచ్చని కన్నీళ్ళు బుగ్గలమీదనుంచి జారిపోతున్నాయి.

'అమ్మా, ఏడుస్తున్నావెందుకే?' నాగరత్నం బయిం భయంగా అడుగుతోంది. గబ గబ చూసింది లచ్చి కన్నీళ్ళు తుడుచుకుంది. 'లేదమ్మా, లేదు నాగూ... ఇయ్యాల నీ పుట్టినరోజు కదూ?... జయమ్మగారి యింటి నుంచి సాయంత్రం వచ్చేటప్పుడు నీకు తినడానికి బువ్వతోపాటు లడ్లు మిఠాయీ అన్నీ, అన్నీ తెస్తానమ్మా— ఏం?' అంది

'మిఠాయిలే! ఓహ్! అమ్మ నాకే యిచ్చెయ్యాలి ఏం' నాగరత్నం సంతోషంతో చప్పట్లు కొడుతోంది.

ఆ పిల్లని చూసి ఏడవాలో, జాలిపడాలో తెలియక బాధగా నిట్టూర్చింది లచ్చి. '... పక్కింటి వస్తూ కోమటోడి కొట్లోంచి సీకాయపొడి పేకెట్టు తెచ్చి దీనికి నీళ్ళుపోసి తలంటాలి' అనుకుందామె. మరో గంటకి వాన తెరిపి యిచ్చింది. లచ్చి జయమ్మగారింటికి బయలుదేరింది.

* * *

ఉదయం నుంచీ వాన.

జయకి గుండె గుబులు గుబులుగా వుంది. వాన అంతకంతకూ ఎక్కువయే సూచనలే

ఏదిముఖ్యం?

తప్ప తగ్గుముఖం పట్టే ధోరణి కనిపించటంలేదు. ఇన్విటేషను కార్డులు ప్రింటింగు లేటవడంచేత ఇవాళ్ళ వుదయం వరకూ వాటిని అందరికి పంపించి పార్టీకి పిలవడానికే పడలేదు. ఇంకా ఎక్కడివను లక్కడే వున్నాయి. దానికితోడు యీ వర్షమొకటి. ఇల్లు పెద్దదే. బయట ఎంత కుండపోతగా వర్షం పడుతున్నా పొడిగా, వెచ్చగా పార్టీ జరిపించవచ్చు. కాని వచ్చే వాళ్ళకి ఇబ్బంది కదా పాపం అని ఆమె విచారిస్తోంది. లచ్చి యింకా పన్లోకి రాక పోవటంతో ఆమె చిరాకు మరింత ఎక్కువై పోతోంది. ఆమెకు ఆందోళనగాను, విసుగ్గాను వుంది. 'ఇవాళే దాని కూతురి పుట్టినరోజు కూడానట! దానికింక అలంకారాలు చేస్తూ కూర్చుంది కాబోలు. తినడానికి మెతుకు లుండవుకానీ అర్భాటాలకేం లోటుండదన్నట్టు— దానికి పుట్టినరోజు వేడుకలు జరిపించాల్సి వచ్చింది కాబోలు. ఛీ ఛీ! ఈ లోకుము మనుషులింతే— మారరుగాక— మారరు- దీన్ని నమ్ముకుని కూచుంటే యివాళ పార్టీ భాగనే అయేటట్టుంది' అనిరుసరుసలాడి పోతోంది.

'ఏమిటి మమ్మీ- ఎవరిమీద కోపంగా వున్నావు?' అడుగుతోంది బేబి! 'లేటుగా లేచానని నామీదే కదూ?' అని. జయతో చిరాకు క్షణకాలం మాయమై చిరునవ్వు చోటు చేసుకుంది.

'నో బేబి- యూ ఆర్ వెరి గుడ్ గర్ల్— నువ్వు రోజూ కంటె బుద్ధిగా ముందుగానే లేచావుగా! ఆ డర్టీ క్రీచర్ లచ్చి పన్లోకి రాలేదింకా—' అంటూ బేబి బుగ్గమీద చిటికె వేసింది. బేబి కిలకిలా నవ్వింది. 'పద బేబి- షాంపూతో తలంటు పోసుకుందువుగాని' అంటూ తొందర పెట్టింది జయ.

ఇద్దరూ బాత్‌రూంలోకి దారితీసారు. బేబికి స్నానం పూర్తి చేయించి డ్రస్ చేసే వేళకి వర్షం కొంచెం తెరపియిచ్చింది. లచ్చి కూడా వచ్చింది.

'మై గుడ్‌నెస్' జయ ఇంగ్లీషులో సంతోషిస్తూ నిట్టూర్చింది.

సాయంత్రం మరింక వర్షం లేదు. వాతావరణం పొడిగా అయింది. బేబి పుట్టిన

రోజా ఫంక్షను ఘనంగా అయింది. చాలా మంది అతిథులు పాల్గొన్నారు.

ఆ వేడుకంతా చూస్తూవుంటే లచ్చికి మతి పోతోంది. ఆమె మనసంతా ఏంతో వెలితిగా, దిగులుగా బాధాకరంగా తయారయింది. యాంత్రికంగా ఆపనీ యీ పనీ చేసుకుపోతోంది. మధ్యలో జయమ్మ విసుక్కుంటూ తనపై కేకలు వేస్తూంటే మౌనంగా భరిస్తోంది. ఆమెకి బేబిని చూస్తూవుంటే నాగరత్నమే కళ్ళముందు మెదులుతోంది. తను, అన్నం లడ్డూలు అనీ తెస్తానని ఆకలితో వొళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు తెన్నులు చూస్తూ వుంటుంది పాపం! ఈ పార్టీ చూస్తే తొమ్మిదింటికైనా పూర్తయేలా లేదు. చూసి చూసి విసిగిపోయి – 'అమ్మ యింతే –ఏంతేదు– అంతా అబద్ధం' అనుకొని కుక్కిమంచం మీద పడుకొని నిద్దలోకి జారిగిపోతుంది కాబోలు. ఛీ! ఏం పాపిష్టి జన్మ తనది! బిడ్డకి ఒక్కరోజయినా – అందులోకీ పుట్టినరోజు నాడయినా కడుపు నిండా తినిపించి సుఖపెట్టగలిగే శక్తి లేదు. ఉదయం వర్షానికి బట్టలన్నితడిసిపోయాయి. ఇంకా ఆరేయో లేదో – ఆతడి గౌను ఎప్పుడారుతుందా అని చూస్తూ ఒంటి మీద గుడ్డ లేకుండా కూచుని వుంటుంది ... లచ్చికి దుఃఖం పెల్లుబికి వస్తోంది.

'లచ్చీ– ఇవన్నీ లోపల గదిలో వుంచు' అంటూ పెద్ద బాస్కెట్ నిండా బేబీకి వచ్చిన ప్రెజంటేషను వస్తువులు చూపించింది జయ.

అవి అందుకుని గది లోపలికి వెళ్ళింది లచ్చి. అవన్నీచూసి ఆమెకళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి. అబ్బ! ఎన్నో! ఎన్నిరకాల ఆటవస్తువులు! ఎన్ని అందమయిన గౌన్లు! గొప్పవాళ్ళు ఏంచేసినా గొప్పగానే చేస్తారు.

ఒక్కొక్క వస్తువునీ తీసి ప్రక్కనే టేబిలుమీద పేరుస్తున్న లచ్చికి మనసులో తళుక్కున ఓ ఆలోచన మెరిసింది. అంతలోనే– తనకొచ్చిన ఆలోచనని తలుచుకుని ఆమె నిలువునా వణకిపోయింది. కాని ... కొంత మానసిక ఘర్షణ చెలరేగాక ఆమె మనస్సుపెట్టిన వత్తిడులకులొంగిపోయింది! ఇన్ని ఫ్రాకులలో ఒక్కటి– ఒక్కటంటే ఒక్కటి తన బిడ్డకోసం తీసుకుంటే– ఎవరికి తెలుస్తుంది? జయమ్మ ఇంటికి తీసికెళ్ళమని అన్నం, తీపి పదార్థాలు పెడ్తుంది తప్ప– నోరు విడిచి అడిగినా, ఒక్క గౌను తీసికెళ్ళమని అంటుందా?

లచ్చి యిప్పుడు మంచి చెడ్డలు బేరీజు వేసే స్థితిలో లేదు. తను చేస్తున్న పని తప్పని తెలుసు. కాని– ఆమె తన బిడ్డ దైన్యం గుర్తుకొచ్చి, మనసు ఉగ్గబట్టలేక పోయింది, ఎవరూ చూడటం లేదని నిశ్చయించుకున్నాక– వణుకుతున్న చేతులతో ఓ ఫ్రాక్‌తీసి మడత పెట్టి చీరలో ఇముడ్చుకుని దాచేసింది.

* * *

పార్టీ అంతా ముగిసేసరికి తొమ్మిది దాటింది. అతిథులందరూ వెళ్ళిపోయారు. లచ్చి ఆ పనీ యీ పనీ పూర్తిచేసుకుని జయతో చెప్పడానికి వెళ్ళింది.

జయ పార్టీతో బాగా అలసిపోయి– అయినప్పటికీ ఆనందం సంతృప్తి నిండిన మనసుతో– హాయిగా ఫోంబెడ్‌మీద పడుకుని వుంది. మీద ఫేను గిరగిరా తిరుగుతూ చల్లని గాలిని విసురుతోంది. ట్యూబ్‌లైటు కాంతి గదంతా చల్లగా వ్యాపించి వుంది. ఆమె భర్త ప్రక్కనే సోఫాలో హాయిగా కళ్ళు మూసుకుని టేప్‌చేసిన హిందీ పాటల్ని టేప్‌రికార్డర్‌లో వింటున్నాడు. క్రొత్త బట్టలతోనే అమ్మ గుండెలమీద తలపెట్టుకుని కలవారి బిడ్డకి వుండే అందమైన కళతో నిశ్చింతగా నిద్రపోతోంది బేబి.

'వెళ్ళొస్తానమ్మా' అంది లచ్చి.

'ఊఁ...' మత్తుగా మూలిగింది జయ.

లచ్చి గుండె ఝల్లుమంది. వెళ్ళేటప్పుడు గుర్తుచేస్తే అన్నం, సేమ్యా, మిఠాయిలూ అన్నీ యిస్తానని చెప్పింది జయమ్మ!


'అమ్మగారూ!' ఆమెకు తన వునికి గుర్తు చేయాలనే ఆరాటంతో మరోసారి పిలిచింది లచ్చి.

జయమ్మ బరువుగా కళ్ళు తెరిచింది. 'వెళ్ళిరా లచ్చీ– బాగా అలసటగా వుందే – ఇప్పుడు లేచే వోపికలేదు – రేపు వుదయం స్వీట్లూ అవీ పెడతాలే – వెళ్ళేటప్పుడు వీరన్నతో తలుపులు వేసుకోమని చెప్పు–' అనేసి కళ్ళు మూసుకుని బేబిని దగ్గరకు తీసుకుంది. చెదిరిన మనసుతో దుఃఖ భారంతో వివర్ణమయిన ముఖంతో బాధగా యింటికి బయలుదేరింది లచ్చి.

* * *

లచ్చి తలుపుతోసి లోపలికి ప్రవేశించేసరికి 'అమ్మా వచ్చావే' అంటూ మంచం మీద లేచి కూచుంది నాగరత్నం.

ఇంత రాత్రయినా నిద్రపోకుండా మేల్కొనివున్న కూతుర్ని చూసి దుఃఖం ఆగలేదు లచ్చికి. పిచ్చిముండ – తన రాక కోసం గంపెడాశతో ఎదురు చూస్తోంది కాబోలు!



ఏదిముఖ్యం ?

ఈ పేదతల్లి దానికేం తేగలదు ?

లచ్చికి- వెంటనే జయమ్మగారింటి నుంచి తాను దాచి తెచ్చిన గౌను సంగతి గుర్తుకు వచ్చింది. ముఖం విప్పారింది. 'గౌను చూపిస్తే వెర్రితల్లి ఎంత మురిసి పోతుందో!' అనుకుంటూ 'నాగూ! నీకేం తెచ్చానో తెలుసా ? చూడు!' అంటూ గౌను తీసి గర్వంగా చూపించింది.

తను ఆశించిన సంబరం దాని ముఖంలో కనిపించలేదు లచ్చికి.

'ఏంవే! గౌను బాగులేదూ ?' అనడిగింది దిగులుగా. నాగరత్నం వెంటనే జవాబు చెప్పలేదు.. ఓ క్షణం ఆగి అంది ''అది కాదే అమ్మా- బువ్వ - బువ్వతెచ్చావే- బువ్వేదమ్మా ?'' అని.

లచ్చి నిర్ఘాంతపోయింది. ఏం సమాధానం చెప్పగలదు మరి !

అవీ ఇవీ అన్నీ

ఒక ఊరి కథ

వెండితెర నవల. రచన : శ్రీయుతులు శ్రీకాంత్, కె.వి.ఆర్. మూర్తి. మూలం : శ్రీ ప్రేమ్‌చంద్ కథ. 68 పేజీలు. వెల 60 పైసలు. ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-4.

ఆవేదన

వచన కవిత్వం. రచన : శ్రీ కొడాలి దామోదరయ్య. 64 పేజీలు, వెల రూపాయిన్నర. ప్రతులకు : విజ్ఞాన సాహితి, విజయవాడ-2.

ఆపదుద్ధారక స్తోత్రము

భారత భారతి ప్రచురణ. 16 పేజీలు, వెల 50 పైసలు. ప్రతులకు : శ్రీ ఆర్. వి. ఆర్. మూర్తి, భారత భారతి, శ్రీ గీతా పవర్ ప్రెస్, విజయనగరం— 531 202.

రూర్కెలా ఆంధ్రులు

ఆంధ్రా అసోసియేషన్, రూర్కెలా వారి ఆధ్వర్యమున ఆరవ వార్షిక తెలుగు నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు 1979 మార్చి 16, 17, 18 తేదీలలో నిర్వహించుచున్నారు. దరఖాస్తులు మాకు చేరవలసిన తేది 31—1—1979.

పోటీలలో పాల్గొనగోరే సంస్థలు శ్రీ వి. ధర్మారావు, కార్యదర్శి, ఆంధ్రా అసోసియేషన్, డి. 68, సెక్టర్—19, రూర్కెలా—769 005కి వ్రాసి కనుక్కొనవచ్చునని కార్యదర్శి తెలిపారు.

హైదరాబాదు నోట్‌బుక్

అంతర్జాతీయ బాలల సంవత్సరం :

మహిళల సంవత్సరం' ప్రపంచమంతా జరిపి నట్లే ఈ 1979వ సంవత్సరం అంతర్జాతీయ బాలల సంవత్సరంగా పరిగణించడం జరుగుతుంది. పిల్లల సమస్యలను ప్రజలకు గుర్తింప చేసి, వారి అభివృద్ధికి తగిన కార్యక్రమాలు జరుపడం ఈ సంవత్సరం లక్ష్యం. నిజానికి ఈ ఉద్దేశానికి మూల పురుషులు గాంధీజీ అనే అనాలి. నేటి పిల్లలే రేపటి పౌరులు గనుక గాంధీజీ నయీతాలీం— నూతన విద్య — అనే సరికొత్త విద్యావిధానాన్ని 1936లో ప్రారంభించారు. పదునాలుగు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచితంగా విద్యాసౌకర్యం కలిగించడం గాంధీజీ అభిమతం. దేశం స్వతంత్రమయిన పిదప భారతప్రభుత్వం బాలబాలికల విషయంలో శ్రద్ధ తీసుకొని, భారత రాజ్యాంగం 42వ అధికరణం కింద 14 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఉచిత విద్య ఉండాలని,- 16వ అధికరణం కింద పిల్లలకు వెట్టిచాకిరీ వుండరాదని నిర్దేశించింది. పిల్లల సర్వతోముఖాభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి 1959 నవంబర్ 20వ తేదీన బాలల హక్కులను గురించి ఒక ప్రకటన చేసింది. ఆ ప్రకటనలో పదిసూత్రాలున్నవి. అవి సంగ్రహంగా ఇవి : పిల్లల హక్కు అనులకు కులమత వర్ణ దేశావిభేదాలు అడ్డురారాదు. పిల్లల సంపూర్ణ వికాసానికి ఆయా దేశ ప్రభుత్వాలు చట్టాలు చేయాలి. ప్రతి శిశువుకు పౌరసత్వం వుండాలి. ప్రతి శిశువుకు, మాలింతకూ, బాలింతకూ వైద్య సౌకర్యం, పౌష్టికాహార సౌకర్యం వుండాలి. వికలాంగులయిన బాలబాలికల ఎడల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి ప్రేమతో పెంపకం వుండాలి. ప్రేమలేనిదే పిల్లలు సరిగా పెరగరు. ప్రేమతో పెంచితేనే వారిలోని ప్రతిభ వెలికివస్తుంది. ప్రాథమిక విద్య ప్రతి బాలుని జన్మహక్కు. పిల్లలకు ఆటల విషయంలోను, మనోవికాసం విషయంలోను సంపూర్ణావకాశం వుండాలి. అత్యవసర పరిస్థితులలో బాలలకు సంపూర్ణ రక్షణ వుండాలి. బాలబాలికలతో శక్తికి మించిన పని చేయించరాదు. పిల్లలు కులమత వర్గాది వైషమ్యాలకు లోను కాకుండా వుండేట్లు వారి ప్రతిభ దేశాభ్యుదయానికి వినియోగపడేట్లు చూడాలి. ఈ అంతర్జాతీయ హక్కుల ప్రకటన ద్విదశ వార్షికోత్సవం 1979లో జరపాలని, ఆ సంవత్సరమంతా బాలల సంవత్సరంగా పరిగణించి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని 1976 లో ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. ఈ నిర్ణయానికి భారత ప్రభుత్వం దోహదం చేసింది. ఈ నిర్ణయం మేరకు ప్రపంచమంతటా జరుగుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా భారతప్రభుత్వం దేశమంతటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ప్రాథమిక విద్య, బడి మానిన పిల్లల చదువుసాములు విషయంలో ప్రత్యేక శ్రద్ధ, పిల్లలకు రోగనిరోధక ఔషధాల పంపిణీ —మున్నగు కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వం 20 కోట్ల రూపాయల వ్యయంతో పెక్కు కార్యక్రమాలు తలపెట్టింది. వివిధ విషయాలపై నూరు పుస్తకాలు ప్రచురించడం, 16 సంపుటాల బాలవిజ్ఞాన సర్వస్వం ప్రారంభించడం, ఇందిరా పార్కులో రెండున్నర హెక్టార్ల భూమిలో 'బాలప్రపంచం' అనే పేద బాలబాలికలకు గొప్ప కేంద్రం ఏర్పాటు చేయడం — ఈ పూర్వరంగంతో ఈనెల 1వ తేదీన నగరంలో పెక్కుచోట్ల అంతర్జాతీయ బాలల సంవత్సరం ప్రారంభోత్సవం జరిగింది. బాలానంద సంఘం వారు 1వ తేదీ ఉదయం రవీంద్రభారతిలో ఉత్సవం జరిపారు. కేంద్ర సమాచార ప్రసార శాఖా మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ సంగంటాకీస్‌లో బాలల చలనచిత్రోత్సవం ప్రారంభించారు.

— తిరుమల రామచంద్ర

మంచిపేర్లు-చెడ్డపేర్లు

పుట్టిన బిడ్డలకు తల్లిదండ్రులు రకరకాల పేర్లు పెట్టుకుంటారు. వాటిలో కొన్ని యింపుగా ఉంటాయి. కొన్ని యింపుగా పైవారికి తోచవు. అయినా తండ్రి బిడ్డలకు సంప్రదాయాన్ననుసరించో, భావి అభివృద్ధిని ఆశించో తనకు తోచిన పేర్లు పెడతాడు. బిడ్డలకు మంచిపేర్లుండాలేగాని చెడ్డపేర్లు ఉండకూడదని తండ్రి సంకల్పం. కాని పేర్లు వ్యవహారానికి ఏర్పడినవేకాని మరొందానికి కాదు. మంచీ చెడ్డా భేదం వాటికి లేదు. దీనికి సంబంధించిన పురాణ గాథఒకటి ప్రసిద్ధంగా ఉన్నది.

ఋతధ్వజ మహారాజు భార్య మదాలస. ఆమె ఉత్తమ పతివ్రత. గొప్ప జ్ఞానము కలది. ఆమెపై భర్తకు అనురాగం గౌరవం అధికం. ఆదంపతులకు ఒక కుమారుడు కల్గగా తండ్రి విక్రాంతుడని పేరు పెట్టాడు. ఆపేరు విని మదాలస నవ్వింది. కొన్నాళ్లకు మరొక పుత్రుడు పుట్టాడు. రాజు ఆబాలునికి సుబాహువు అని పేరు పెట్టాడు. అప్పుడున్నూ మదాలస ఆపేరు విని నవ్వింది. ఆ తర్వాత కల్గిన పుత్రుడికి రాజు శత్రుమర్దనుడని పేరు పెడితే అప్పుడు కూడా ఆమె నవ్వింది.

తర్వాత నాల్గవ కుమారుడు కలగగా— రాజు పేరు పెట్టాలని అనుకుని కూడా ఏదొకటి సంగతి జ్ఞప్తికి వచ్చి భార్యతో "ఇదివరకు కొడుకులకు పేరు పెట్టినప్పుడల్లా నీవు నవ్వుతూ వచ్చావు. ఆ పేర్లు సరిగాలేవని నీ అభిప్రాయమేమో! ఈ శిశువుకు నీవే పేరు పెట్టు" అన్నాడు. "మీ ఆజ్ఞ అయితే అలాగే పేరు పెడతాను. "అలర్కు" డని పేరు పెట్టాలని ఉన్నది" అని ఆమె అన్నది. ఆ పేరు విని రాజు ఆశ్చర్యపడి "మరేదీ దొరకనట్టు యీ చెడ్డ పేరు ఎందుకు పెడతావు?" అన్నాడు.

అలర్కుడు శబ్దానికి పిచ్చికుక్క అని అర్థం. అది అతనికి వెంటనే స్ఫురించినది. ఆమె "మీరు పెట్టిన పేర్లు మంచివనే కదూ మీ అభిప్రాయం?" అని అడిగింది. ఆయన అవునన్నాడు. తర్వాత ఆమె ఇలా అన్నది.

"పేర్లలో మంచీ, చెడ్డా లేవు. అవి సంజ్ఞామాత్రాలు! మీరు పెద్దబ్బాయికి విక్రాంతుడని పేరు పెట్టారు. క్రాంతి అంటే ఒక చోటునుంచి మరొక చోటికి వెళ్లడం. దేహంలోని ఆత్మ సర్వవ్యాపి. అందువల్ల మరొక చోటికి వెళ్లడమనేది కుదరదు. ఆపేరు నిరర్థకం. ఆత్మకు రూపంలేదు — శరీరమూ లేదు. బాహువు లెక్కడనుండి వస్తాయి? అందుచేత రెండవ పుత్రుని "సుబాహు" నామం సరికాదు. మూడవ వాడు శత్రుమర్దనుడు కదా! అన్ని శరీరాల్లోనూ ఉండే పురుషుడు ఒక్కడే! ఒకే వ్యక్తి ఉన్నప్పుడు అతనికి మిత్రులెవరు? శత్రువులెవరు? శత్రుమర్దనం ఎలా కుదురుతుంది? ఆకారణం వల్లనే నేను నవ్వవలసి వచ్చింది. మనం పెట్టుకునే పేర్లకు అర్థపరిశీలన అనవసరం. ఏపేరైతేనేం? మంచి చెడ్డల వ్యత్యాసం పేర్లలో లేదని తెలుపుటకే నేను ఈ బాలునికి అలర్కుడని పేరు పెడతాను".

మదాలస మాటలు ఋతధ్వజునకు సబబుగా తోచాయి. అంచేత ఆ పేరుకు మనసారా సమ్మతించాడు. ఆ అలర్కుడే తర్వాత ప్రసిద్ధ పురుషుడైనాడు.

—బులుసు వేంకటరమణయ్య

బ్రూక్ బాండ్ గ్రీన్ లేబిల్

3 తరాల వారికి అదే కమ్మని రుచి



గ్రీన్ లేబిల్ : అనేక సం॥ల గా బామ్మగారు దాన్ని ఉపయోగిస్తున్న విధం




గ్రీన్ లేబిల్ : అమ్మ దాన్ని ఉపయోగిస్తున్న విధం



అదే గ్రీన్ లేబిల్ • మీరు మెచ్చుకొనే విధం మరియు మీరు ఉపయోగించే విధం

మూడు తరాల వారికి అభిమాని కావడంలో ఆశ్చర్య పడనవసరం లేదు. మరియు ఈ రోజు అందుకే అధికంగా అమ్ముడవుతుంది



ఎల్లప్పుడూ శ్రేష్ఠమైనది. స్ట్రాంగైనది

OBM-5709 A/1 TEL

డా॥ మహీధర నళినీమోహన్


సైన్సులో సరదాలు

కాగితంలో నీళ్లు మరిగించడం


నీళ్లు మరిగించుకోడానికి గిన్నె కాని, కుండకాని ఉపయోగించడం విన్నాంగానీ కాగితాన్ని ఉపయోగించడం ఎక్కడా వినలేదు. కాగితాన్ని నిప్పుమీద పెట్టగానే మసి అయిపోదూ? చూద్దాం.


ఈ గారడీ చెయ్యడానికి 1. పాత పోస్టు కార్డు, 2 కొవ్వొత్తి కావాలి.

పోస్టు కార్డుకి చుట్టూ అర అంగుళం వెడల్పు మార్జిను గీసి, ఆ గీతల వెంబడి మడతలు పెట్టి, దొన్నెలా చెయ్యాలి. అవసరం అయితే నాలుగు మూలలా నాలుగు గుండుసూదులో, పేపరు క్లిప్పులో గుచ్చి, దొన్నె విడిపోకుండా, గట్టిగా ఉండేటట్లు చెయ్యాలి.



పోస్టుకార్డు


దొన్నె



కొవ్వొత్తి వెలిగించి, నేలమీద నిలువ బెట్టు. ఇంతకు ముందు చేసిన కాగితపు దొన్నెలో నీళ్లు పోసి, దాన్ని కొవ్వొత్తి మంటమీద పెట్టి పట్టుకో. కాగితం కాలి చిల్లుపడి, నీళ్లు బయటికి కారిపోతాయని అనుకుంటున్నారా? ఆ భయం అక్కరలేదు. కాగితం కాలదు. మసి అంటుకుంటుంది అంతే. త్వరలోనే దొన్నెలోని నీళ్లు మరుగుతాయి!

ఇది ఎల్లా సాధ్యం అయిందీ? కాగితం ఎందుకు కాలిపోదూ?

దొన్నెలో వున్న నీళ్లే ఇందుకు కారణం. నీళ్లు వేడిని పీల్చుకుని, కాగితాన్ని చల్లబరుస్తూ వుంటాయి. 100 డిగ్రీలు సెంటీగ్రేడు ఉష్ణోగ్రత దగ్గర నీళ్లు మరుగుతాయని మనకు తెలుసు. ఇంకా మంట పెడితే నీళ్లు ఆవిరి అయిపోతూ వుంటాయేగాని, వాటి ఉష్ణోగ్రత మాత్రం పెరగదు కాగితం ఉష్ణోగ్రత ఈ కారణం చేత 100° C దాటి పెరగదు. కాగితం మండడానికి ఈ ఉష్ణోగ్రత చాలదు. దొన్నెలో నీళ్లు ఉన్నంత కాలమూ కాగితం మండదు.

మా చిన్నతనంలో– స్టెయిన్‌లెస్ స్టీలు కనిపెట్టని రోజుల్లో, చారు కాచడానికి సత్తు గిన్నెలు ఉపయోగించడం నాకు బాగా గుర్తు. కొత్తగా వంట చేయడం మొదలు పెట్టిన ఒక కొత్త కోడలు చారు కాచడానికి సత్తు గిన్నెని పొయ్యిమీద పెట్టి, నీళ్లు దగ్గరలో లేకపోవడంచేత తేవడానికి వెళ్లింది. తిరిగి వచ్చేసరికి పొయ్యిమీద గిన్నె లేదు! ఒక్క నిమిషం కిందట తాను స్వయంగా పొయ్యిమీద పెట్టిన గిన్నె ఏమయిపోయిందో తెలియక ఆశ్చర్యపోతున్న కొత్త కోడలికి సమాధానంగా మండుతున్న పొయ్యిలోనుంచి జరజరా ఇవతలకి పాకుతూ కరిగిన సత్తు కనిపించింది. "ముందర నీళ్లు పోసి, తరువాతే సత్తుగిన్నె పొయ్యిమీద పెట్టాలని అయినా మీవాళ్లు నేర్పలేదుటే" అని వినిపించిన అత్తగారి ఎత్తిపొడుపుతో ఉలిక్కిపడి, లోపల నీళ్లు ఉన్నంత సేపూ సత్తుగిన్నె పొయ్యిమీద పెట్టినా పాడవదు అని అనుభవ పూర్వకంగా తెలుసుకుంది ఆ అమ్మాయి.

యద్దనపూడి సులోచనారాణి





సెక్రటరీ

అందమైన రాజశేఖరం. మరీ అందమైన అతని సెక్రటరీ జయంతిల ప్రేమకథ ఎన్నిసార్లు చదివినా, తిరిగి చదవాలని పించే రసమయ కావ్యం.

విజేత

ఆహుతి

జీవనతరంగాలు

మీనా

ఆశలశిఖరాలు

బందీ

ప్రముఖ చిత్రకారుడు బాపు ప్రత్యేకంగా వేసిన ముఖచిత్రాలతో యం. శేషాచలం & కో వారి

సరికొత్త ప్రచురణలు

14 జనవరి 1979 లోపు కొనే ప్రతి పుస్తకంలోనూ ఒక గిఫ్ట్ కూపన్ వుంటుంది

లక్కీ డ్రాలో...

మొదటి బహుమతి :	రూ 500
రెండవ బహుమతి :	రూ. 300
మూడవ బహుమతి :	రూ 200

ఇవికాక — మరో 20 అదనపు బహుమతులు రూ. 50 ల చొప్పున!

కొనండి!

'అదృష్టపు పోటీలో పాల్గొని బహుమతులు పొందండి!

ఆఖరు తేదీ : 17-2-'79

బంగారుకలలు

ఈతరం కథ

నేను రాయుడిని కాను

బహుమతి

జ్యోతి

సంయుక్త

అభిశాపం

ఆరాధన

ఆత్మీయులు

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

రాష్ట్రపతిరోడ్ * సికింద్రాబాద్-500 003

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ఆర్. వి. — సునాబేడ.

ఏమండీ, ఆడది అలిగితే అందం అంటారు. మగవాడు అలిగితే ఏమంటారు?

★ మంకుతనం అంటారు. ముక్కోపి అంటారు. మొండి అంటారు.

ప్రసాద్. — సూళ్ళూరుపేట.

నేను ఎంతగానో అభిమానించిన స్నేహితుడు నన్ను అపార్థం చేసుకున్నాడు. అతన్ని మరచి పోలేక పోతున్నాను.

★ స్నేహంలో కూడా గౌరవం నిలబెట్టు కోవాలి. లేకపోతే యిలాగే వుంటుంది.

పి. వి. ఎల్. ఆర్. — బ్రిశాంపూరు.

భార్యా భర్తల మధ్య కలతలు రేపేవారిని ఏమనాలి?

★ భార్యా భర్తల మధ్యకి పైవారిని రానిచ్చే వారిని ఏమనాలి ఎవరేనా తలదూర్చినా "ఇది మా ఇద్దరి సమస్య—కాస్త అవతలకి నడు" అని చెప్పకల్గాలి.

ఎస్. ఆర్. కె. — ధర్మవరం.

పురుషులతో పాటు స్త్రీకి సమాన హక్కుల కోసం పోటీ ఎందుకు?

★ సరదాకి! హక్కులు సంపాదించి కాస్త పోపులో వేస్తే యింకా వంటరుచిగావుంటుందని! లేకపోతే ఏమిటా ప్రశ్న? మీకున్న హక్కులు మాకు వుంటే ఏం పోయింది?

ఎస్. ఆర్. బి. — బరంపురం

మీరు ఎక్కువగా కారం తింటారుట. మీ జవాబులు ఘాటుగా వుంటాయి, అందుకే నంటాడు నా స్నేహితుడు నిజమేనా?

★ కాస్త పరగవాయ్ రమేష్ బాబూ, తినే తిండికీ ఎక్కే లావుకి సంబంధం లేనట్టే, తినే కారానికి మనిషి తత్వానికీ సంబంధం లేదని చెప్పు నీ ఫ్రెండ్‌కి.

ఎస్. వి. కె. — యాకమూరు

వంట చేతకాని భార్యను కట్టుకున్నప్పుడు భర్త ఏం చేస్తాడు?

★ వాళ్ళ పాట్లు వాళ్ళు పడతారు. మధ్య మన కెందుకు... తింటారో లేదో నన్న బెంగ?

బి.ఎస్.ఆర్., కె. హెచ్.ఆర్., జి.జి.ఆర్. దివ్యకాఖులపాడు.

పెన్నారు బోర్డు సభ్యుల కుండవలసిన అర్హత లేమిటండీ?

★ ఏమీ తెలియక పోవడమే గొప్ప అర్హత అనుకునేదాన్ని. కాని చాలా తెలియాలి, యిప్పుడను కుంటున్నా రాష్ట్రాల కూడా చదువుకుని వుంటే బాగుండేది అని. అంచేత అందాకా సరదాగా పుస్తకాలు తెప్పించి అర్థం చేసుకుందుకు చదవడం ప్రారంభించాను.

బి. ఎస్. ఆర్. — శ్రీహరికోట

భార్యా భర్తలు సరదాగా సైకిలుమీద వెడితే జనం వింతగా చూస్తారు. అదే స్కూటరు పై వెడితే గౌరవంగా చూస్తారు. ఈ దృక్పథం మారాలంటే మార్గం ఏది?

★ అదే టిపికల్ మిడిల్ క్లాస్ మెంటాలిటీ. వీళ్లు మారరు. మనం పట్టించుకోకపోవడమే దారి.

ప్రవీణ్ కుమార్. — మంచిర్యాల

మీకు కేంద్ర ప్రభుత్వం మంచి అవకాశం యిచ్చింది. సిగ్గు ఎగ్గులు లేకుండా సిగ్నంగా వెయ్యడానికి కూడా సిద్ధపడే మీ ఆడవారికి బుద్ధి చెప్ప కూడదా?

★ ఎలా? నాకేం గుత్తాధిపత్యం యిచ్చిందా పెన్నారు బోర్డు మెంబర్ని చేసి! ఇదీ ప్రజా స్వామ్యంలో జాయింట్ రెస్పాన్సిబిలిటీ లాంటిదే. మంచికీ చెడుకీ అందరూ బాధ్యులే ఏ ఒక్కరూ కాదు!

కె. ఎస్. — కోనూరు

పిల్లల్ని ఎక్కువకంటే కుచేలుడు, కనకపోతే గొడ్డుమోతు... అంటారు.

★ అవును మరి! అందుకే కదా పరిమిత సంతతి అనడం.

వి. ఆర్. కె. — యేరాడకేర

అగ్ర వర్ణాలలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు వున్నారు. ప్రభుత్వం కులాల దృష్టితో కాక ఆర్థిక దృష్టితో చూస్తే ప్రతి కులంలోనూ తిండికి లేక జీవితం గడిపే వారున్నారు.

★ ఏదినిర్మూలించాలని గట్టిగా అనుకుంటారో దాన్ని పెంపొందించే పనులు తలపెట్టడం ప్రభుత్వ లక్ష్యం అనడం కంటే— మనం ఎన్నుకున్న ప్రతి నిధుల లక్ష్యం అనాలి. కులాలూ, మురికిపేటలూ, నిర్మూలించేస్తే వచ్చే ఎన్నికలలో ఓట్లు ఎలాగ?

పి. ఎస్. — విశాఖపట్నం

హిస్టీరియా రోగముతో పూనకము పూని ప్రజలను మోసం చేస్తున్నాడు—నాకు బాగాతెలిసిన వ్యక్తి.

బాబ్బాబు! యిలాంటి 'శాస్త్రీయ' విషయాలు రియాక్షనరీ— సారీ రేషనల్ పీపుల్ని అడగండి! శాస్త్రీయ సమాధానం చెప్తారు.

వి. బి. ఆర్. విశాఖ

స్త్రీజన పక్షపత్రికలు, వనితామాసపత్రికలు ఇంకా మా ఉమెన్ లిబ్ సాధించవలసినది ఏము న్నాయి?

కొంపతీసి ఇవి ఉమెన్సలిబ్‌కి ఉపయోగించిన పత్రికలు అనుకుంటున్నారా మీరు?... సారీ, పొర పడుతున్నారు. శ్రీ మాటంలో లనాలంటే పెట్టుబడికి కట్టుపడి పుట్టిన వినపత్రికలే— యీ పత్రికలు. అందుకే ఆడదాన్ని వంటింటికి పడకటింటికి పరిమితం చేసే రచనా వ్యాసంగం పెంపొందిస్తున్నారు.

కె. ఆర్. ఆర్. — హైదరాబాదు

ఎవరిపైనా ఆధారపడకుండా ప్రత్యక్తిగతో— నిస్సలేకుండా వుండొచ్చు అంటారుమీరు. సినిమా వాళ్లేమో మాతృత్వమే! స్త్రీ జన్మకి సార్థకత అంటారు. నాకేం పాలుపోవడంలేదు.

సినిమావాళ్ల కబుర్లకేం లెండి? దేనికి డబ్బు వస్తే— అదే అంటారు!

వజీర్. — మంగళగిరి

అక్కా ప్రేమించడం గొప్పా? ప్రేమించబడడం గొప్పా?

ప్రేమంటూ వుంటే ఏదైనా గొప్పదే—

ఎస్. ఆర్. — కర్నూలు


బలే చమత్కారంగా పొగిడేస్తున్నారు స్త్రీ జాతిని. . . .

పొగడ్తకి చమత్కారం దండగ. నిజాన్ని నమ్మించడానికే ఈ రోజుల్లో మాట నేర్పు కావాలి.

పి. సి హెచ్. ఆర్. — పాములపాడు

మిశ్రా భర్తగారు రచించిన పలుగ్రాంధ సాహిత్యంలో పద్మనాయిక యుగం కావాలి.

పార్టీ రెండవ ముద్రణ కోసం ఆగాలి!





టి జి ఎల్ వారి "పోషక్" వనస్పతి, శుద్ధి చేయబడిన "సంజీవ్" [illegible] మీ ఆహారమునకు [illegible] [illegible]. మీ వస్త్రాలను [illegible] ప్రకాశవంతం చేసేందుకు టి జి ఎల్ వాషింగ్ [illegible] 'వికాస్' మరియు '[illegible]' వున్నాయి.


[illegible] టి జి ఎల్ [illegible]

నిజమే, టి జి ఎల్ [illegible] ఉపయోగకరము, [illegible] అందిస్తూ [illegible] సేవ చేస్తున్నది [illegible] గడిచిన 70 యేండ్లుగా [illegible] టి జి ఎల్ [illegible]

టి. జి. లక్ష్మయ్య సెట్టి & సన్సు
టి. జి. ఎల్. రోడ్, ఆదోని 518 301

maa H TGL 37

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ళ వుతుకే
Supreme
det
detergent washing cake
det